: fb.com/vaartha
WWW.VAARTHA.COM
epaper.vaartha.com

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం
11-2-2025 మంగళవారం
సంపుటి: 31 సంచిక: 10
పేజీలు: 10+4 వెల: 6.50


సోమవారం ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణీసంగమంవద్ద పుణ్యస్నానం ఆచరించి సూర్యునికి అర్ఘ్యమిస్తున్న రాష్ట్రపతి ముర్ము - '2'లో

# గంగకు జన..సాగరం!

## ప్రయాగ్‌రాజ్‌వైపు 300 కి.మీ మేర అతి పొడవైన ట్రాఫిక్ జాం

## మహాకుంభ్‌లో 50 కి.మీ దూరానికి 12 గంటల సమయం


సోమవారం ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లేదారిలో స్తంభించిన ట్రాఫిక్ దృశ్యం

**మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 10:** ప్రపంచ స్థాయిలో అత్యంత భారీ ఎత్తున సాగుతున్న మహాకుంభ్‌మేళాకు వచ్చే వివిధ రాష్ట్రాల యాత్రికుల రాకపెరుగుతుండటంతోట్రాఫిక్ రద్దీ పెరిగిపోయింది. వేలాదిమంది భక్తులు మహాకుంభ్‌కు రావాలని ప్రత్యేక వాహనాల్లో వస్తున్నవారు హైవేలపైనే నిలిచిపోతున్నారు. భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. వందల కిలోమీటర్లమేర వాహనాలు బారులుతీరి నిలిచిపోయాయి. సుమారు 300 కిలోమీటర్లవరకూ వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిందని తెలుస్తోంది. బసంతపంచమి అమృత్‌స్నాన్ తర్వాత రద్దీ తగ్గుతుందని అందరూ భావించారు. కానీ మహాకుంభ్ >>2




# 24 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

## నోటిఫికేషన్ జారీ

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 24 తేదీ ఉదయం 10 గంటలకు ఉభయ సభలు సమావేశం కానున్నాయి. ఈ మేరకు గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. 24వ తేదీ ఉదయం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. ఈ నెల 28న 2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. 15 రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. మొదటి రోజు బీఏసీ తర్వాత సభ ఎన్ని రోజులు జరపాలి అనే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. అసెంబ్లీ సమావేశాలకు మంత్రులు పూర్తి స్థాయి సబ్జెక్టుతో హాజరు కావాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

### 20వ తేదీన మంత్రివర్గం సమావేశం

సచివాలయం లో ఈ నెల 20వ తేదీ ఉదయం 11 గంటలకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ కానుంది. మంత్రి వర్గంలో చర్చించాల్సిన ప్రతిపాదనలను ఈనెల 18వ తేదీ సాయంత్రం లోగా పంపాలని సీఎస్ కార్యాలయం అన్ని మంత్రిత్వ శాఖలకు ఆదేశాలు జారీ చేసింది.

# ప్రకృతి సేద్యంలో భాగంకండి

## బ్యాంకర్లను కోరిన సిఎం చంద్రబాబు

## అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ వస్తోంది

## పిఎం సూర్యఘర్ కింద యేడాదిలో 20 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం

## గత ప్రభుత్వ అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు సహకరించండి: సిఎం


సోమవారం బ్యాంకర్ల సమావేశంలో సిఎం చంద్రబాబుకు మొక్కను జ్ఞాపికగా అందిస్తున్న యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సీఈవో మణిమేఖలై

**విజయవాడ.,ఫిబ్రవరి 10 ,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీని భవిష్యత్తులో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలిపేందుకు స్థిరమైన ముందు చూపుతో అడుగులు వేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.ఈ లక్ష్యసాధనలో అడ్డంకులన్నింటిని అధిగమిస్తామన్నారు,స్వర్ణాంధ్ర విజన్2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి బ్యాంకర్‌లను కోరారు. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నామని సిఎం అన్నారు. 15 శాతం వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా పెట్టుకున్నామని వీటిలో కీలకమైన ప్రాథమిక రంగానికి బ్యాంకుల సహకారం ఎంతో అవసరమని సీఎం అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఎక్కువ వృద్ధి సాధించే అవకాశం ఉందన్నారు..దీనికి బ్యాంకుల నుంచి తగిన మద్దతు కావాలని సిఎం కోరారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయన్నారు.దీనికి అనుగుణంగా పంటల సాగు కూడా మారుతోందని అన్నారు. అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ సాగు వస్తుందని...దీన్ని దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు హార్టికల్చర్ రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే ఆర్థికంగా బలోపేతానికి తోడ్పడే వాణిజ్య పంటల్ని సాగుచేసే రైతులకు బ్యాంకులు సాయపడాలన్నారు. అన్ని అర్హతలు ఉన్న రైతులు రుణం కోసం బ్యాంకుకు వచ్చిన 15 నిముషాల్లోనే రుణం ఇచ్చే పరిస్థితి రావాలని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రతి కుటుంబంలో రెండు మూడు పశువులు లేదా కొన్ని జీవాలు ఉంటే మంచి ఆదాయం వస్తుందని, డెయిరీ రంగాన్ని ప్రోత్సహించడం తమ విధానమని సీఎం అన్నారు. కొన్ని సందర్భాల్లో సరైన మార్కెట్ సదుపాయాలు, మద్దతు ధర రాక పంటలు పారబోసేపరిస్థితి వస్తోందన్నారు. దీన్ని నివారించేందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రొడక్ట్ ఫర్ ఫెక్షన్ పైనా తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు.పంటలు, ఉత్పత్తులకు విలువ పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు.బ్యాంకులు అంటే రుణాలు మాత్రమే కాదన్నారు.సాగులో కొత్త విధానాలను ప్రోత్సహించేలా పనిచేయాలని సీఎం అన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రంలో విపరీతంగా పురుగుమందుల వాడకం వల్ల >>2



## ఫ్రాన్స్ పర్యటనకు ప్రధాని మోడీ

### అటునుంచి అమెరికా..

### అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** ప్రధాని మోడీ రెండు దేశాలపర్యటనకు బయలుదేరి వెళ్లారు. మంగళ, బుధవారాల్లో ఫ్రాన్స్‌లో మోడీ పర్యటించనున్నారు. ఇక 12,13 తేదీల్లో అమెరికాలో పర్యటిస్తారు. ఫ్రాన్స్‌లోజరిగే కృత్రిమ మేధ సదస్సుకు ప్రధానిమోడీ అధ్యక్షత వహిస్తారు. ఫ్రాన్స్ ఆహ్వానంమేరకు ఎఐ సదస్సుకు మోడీ అధ్యక్షత వహిస్తుండటం విశేషం. ఇక 12వ తేదీ ఫ్రాన్స్ ప్రభుత్వం, ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌లు ఇచ్చే వివిఐపి విందులో ప్రధానిమోడీ పాల్గొంటారు. ఈసందర్భంగానే మేక్రాన్‌తో కూడా భేటీ అయి రెండు దేశాల సంబంధాలపై సమీక్షచేస్తారు. పర్యటనలోభాగంగా థర్మో న్యూక్లియర్ రియాక్టర్‌ను కూడా మోడీ సందర్శిస్తారు. ఆ తర్వాత ఫ్రాన్స్ నుంచి ప్రధాని నేరుగా అమెరికా >>2

# ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం పునర్విచారణ

## క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు పర్యటించి సమాచారం సేకరణ

## 15 కల్లా ప్రభుత్వానికి నివేదిక

**విజమవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ ప్రభుత్వ హయాంలో "నవరత్నాలుపేదలందరికీ ఇళ్ల పథకం" లో భాగంగా పేదలకు మంజూరు చేసిన ఇళ్ల పట్టాలు, హౌసింగ్ నిర్మాణాలకు అనుమతులు పొందిన లబ్ధిదారుల్లో అర్హులు, అనర్హులు విషయంలో లెక్కలు తేల్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. పునర్విచారణ కోసం ఈ నెల 10 నుంచి రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారుల జాబితాలో అనర్హులుంటే వారిని గుర్తించాల్సి ఉంటుంది. సమాచారాన్ని నమోదు చేసేందుకు రెవెన్యూశాఖ ప్రత్యేక మొబైల్ యాప్‌ను సిద్ధం చేసింది. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. పునర్విచారణ ప్రక్రియను ఆయా మండలాల్లో స్థానిక తహశీల్దార్ నేతృత్వంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సర్వేయరు, విఆర్ఒ సభ్యులుగా నిర్వహించనున్నారు. క్షేత్రస్థాయిలో విచారణ చేసి ఈ నెల 15వ తేదీలోగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని 26 జిల్లాల కలెక్టర్లను సిసిఎల్ఎ జయలక్ష్మి ఆదేశించారు. అలాగే ప్రధాన మంత్రి ఆవాస్ యోజనగ్రామీణ (పిఎంఎవైజి), ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పిఎంజన్‌మన్) పథకాలను ప్రస్తుత యూనిట్ విలువతో కొనసాగించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి చేసిన ప్రతిపాదనలకు ఇటీవల జరిగిన మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పిఎంఎవై అర్బన్ 1.0 పథకం కొనసాగింపుతో 3 ఆప్షన్ల కింద నిర్మాణంలో ఉన్న ఇళ్లకు మెటీరి >>2

## 'తల్లికి వందనం' అమలుకు అంతా సిద్ధం

2లో



# ఆ అక్రమ సంస్థలపై ఆరా

## అమెరికా నుంచి భారత్ వస్తున్న అక్రమ వలసదారుల వివరాలు సేకరిస్తున్న ఇడి

## ట్రంప్ చర్యలపై నివ్వెరపోతున్న ప్రపంచ దేశాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తమ దేశంలో అక్రమంగా వున్న వారిని వారి స్వదేశాలకు సంకెళ్లు వేసి మరీ పంపిస్తుండడం ప్రపంచ దేశాలను షాక్‌కు గురిచేస్తుండగా ఈ అంశం భారత్‌లోనూ కలకలం రేపుతోంది. భారత్ నుంచి లక్షలాది మంది అమెరికాలో అక్రమంగా వుంటున్నట్లు నిర్ధారణ అయిన నేపథ్యంలో వీరిని విడతల వారిగా వెనక్కు పంపేందుకు అగ్రరాజ్యం సన్నాహాలు చేబట్టగా ఇందులో 200 మంది వరకు ఇప్పటికే ఇండియాకు చేరుకున్నారు. రాబోయే రోజుల్లో వేల సంఖ్యలో భారతీయులు వెనక్కు రావడం ఖాయంగా మారిన నేపథ్యంలో దీనిపై పూర్తి వివరాలు సేకరించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) రంగంలో దిగింది. అమెరికా నుంచి భారత్‌కు వెనక్కు వస్తున్న వారి వివరాలు సేకరిస్తున్న ఇడి అధికారులు వీరిని అమెరికాకు పంపిన సంస్థల గురించి ఆరా తీస్తున్నారు. అమెరికాకు అక్రమంగా వెళ్లిన భారతీయుల నుంచి కొన్ని సంస్థలు వేల కోట్ల రూపాయలను దండుకున్న వైనంపై ఇడికి ఇప్పటికే సమాచారం అందగా దీని ఆధారంగా సదరు సంస్థల భరతం పట్టేందుకు ఈ విభాగం అధికారులు రంగం సిద్ధం చేశారు.

అగ్ర రాజ్యం అమెరికాలో సెటిల్ అయ్యేందుకు అడ్డదారుల్లో ఆ దేశానికి వెళ్లిన భారతీయులకు ఆ దేశంలో కష్టాలు మొదవడం తెలిసిందే. అక్రమంగా వున్న వారిని గుర్తించేందుకు అమెరికా చర్యలు చేబ ట్టడం విదితమే. ఇందులో భాగంగా పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తున్న వారిని ఎక్కడికక్కడ నిర్బంధిస్తుం డగా చదువుల పేరిట వెళ్లి ఉద్యోగాలు చేస్తున్న వారిని కూడా అదుపులోకి తీసుకుంటున్నారు. దీనివల్ల ప్రైవేటు సంస్థలనునమ్మి లక్షలాది రూపా యలుధారపోసి అమెరికాకు వెళ్లిన భారతీయులకు కష్టాలు మొదలయ్యాయి. వీరిని భారత్‌కు పంపేందుకు అమెరికా చర్యలు తీసుకుంటుండగా ఇక ఇండియాకు వస్తున్న వారి వివరాలను ఇడి అధికారులు ఎక్కడికక్కడ తీసుకుంటున్నారు. అమెరికాకు ఎవరి సహకారంతో వెళ్లారు...? ఏ సంస్థ ఇందుకు సహకరించింది...? ఇందుకోసం ఎన్ని లక్షల రూపాయలు చెల్లించారు...? ఏ ఏ దేశాల గుండా ప్రయాణం సాగించారు...? అమెరికాలోకి ఏ దేశం నుంచి అక్రమంగా వెళ్లారు...? అనే ప్రశ్నావళిని రూపొందించి దీని ఆధారంగా భారత్‌కు వస్తున్న వారి నుంచి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. ఈ వివరాల ఆధారంగా అమెరికాకు అక్రమంగా వెళ్లిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకునే అవకాశాలు లేవని తెలుస్తోంది. అయితే వీరిని అమెరికాకు పంపిన సంస్థల వివరాలను తీసుకుని అవి ఒకవేళ భారత్‌లో వుంటే వాటిపై నిషేధం విధించి, వాటి వెనుక వున్న వ్యక్తులను అరెస్టు చేసేందుకు ఇడి సన్నద్ధమవుతోంది. ఇదే సమయంలో ఈ సంస్థలకు ఏమైనా ఆస్తులు, బ్యాంకుల్లో డబ్బులు వుంటే వాటిని జప్తు చేయాలని ఇడి యోచిస్తోంది. ఒకవేళ విదేశాల్లో వున్న సంస్థలు భారతీయులను అక్రమంగా అమెరికాకు పంపి వుంటే ఆ సంస్థలపైనా చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. విదేశీ సంస్థలకు స్వదేశంలో సహకరించిన సంస్థలను నిషేధించి వాటి ఆస్తులను జప్తు చేయాలని ఇడి భావిస్తోంది. ఈ విషయంలో దేశ వ్యాప్తంగా విదేశాలకు భారతీయులను >>2

# కదులుతున్న 'కల్తీ నెయ్యి' డొంక

## కేసులో ఇంకెందరో దోషులు

## సిబిఐ చెరలో పదిమంది పాత్రధారులు

## నలుగురు ప్రధాన నిందితులకు రిమాండ్





**తిరుమల,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:**కొంత ఆలస్యమైనా దేవునికే పంగనామంపెట్టి చెడుచేసిన నిందితుల పాపం పండింది. తిరుమల లడ్డూ తయారీలో కీలకమైన ఆవునెయ్యి సరఫరాలో జంతువుల కొవ్వునూనె కలిపి, నాసిరకం నెయ్యి టిటిడికి అందించిన కేసులో ప్రధాన ముద్దాయిలు తమిళనాడు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరాదారులు ఉత్తరప్ర దేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పూనంబాక)సిఇఒ అపూర్వవినయ్ కాంత్ చావ్డాలను సిబిఐ అధికారులు ఆదివారం అరెస్టుచేశారు. వారిని తిరుపతి కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా రిమాండ్ విధించారు. తిరుమలకు కల్తీనెయ్యి సరఫరా చేశారనే ఆరోపణలపై తిరుపతిలో 470/24 పోలీసు కేసు నమోదైంది. కీలకంగా మారిన సిబిఐ సిట్ అధికారుల దర్యాప్తులో తగిన సాక్ష్యాధారాలు సేకరించి మొదటగా నలుగురిని ముద్దాయిలుగా తేల్చింది. టిటిడికి నెయ్యి సరఫరాపేరుతో అడుగడుగునా గత మూడేళ్ళలో ఎ నిబంధనలు ఉల్లంఘించారనేది సిబిఐ అధికారుల వివరణ, ఏఆర్ డైరీ పేరుతో టెండర్లు దక్కిం చుకున్న వైష్ణవీ డైరీ ప్రతినిధులు నకిలీ డాక్యుమెంట్లు, నకిలీ వేబిల్లులతో కల్తీనెయ్యి సరఫరా చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన పొరబాట్లుపై అపచారంపై ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. సిబిఐ అధికారుల అదుపులో ఈ మూడు డైరీలకు సంబంధించి ప్రధానపాత్రదారులు 10మంది వరకు ఉన్నారనేది సమాచారం. వీరిని తిరుపతిలోని భూదేవికాంప్లెక్స్‌లోని >>2

### వాట్సప్ గవర్నెన్స్‌లోకి

## మరిన్ని సేవలు?

**విజయవాడ. ఫిబ్రవరి 10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ శాఖల మధ్య డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..అన్ని శాఖల మధ్య ఉన్న డేటాను ఆర్టీజీఎస్‌తో అనుసంధానం చేసే పనుల్లో మరింత వేగం పెరగాలని సూచించారు. డేటా మొత్తం ఒక చోటుకు చేర్చి డేటాలేక్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, మెరుగ్గా అందించేందుకు వీలుంటుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డీప్ టెక్నాలజీ లాంటి సాంకేతికతలను ఉపయోగించుకుని డేటాను >>2

# ప్రకృతి సేద్యంలో భాగంకండి


సోమవారం విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం

>> క్యాన్సర్ బాధితులు పెరిగి వైద్యం కోసం ఢిల్లీ బాటపడుతున్నారని అన్నారు. ప్రకృతి సాగుతోనే వీటికి పరిష్కారం చూపగలం హార్టికల్చర్ సాగుతో పాటు ప్రకృతి వ్యవసాయానికి బ్యాంకులు మద్దతుగా నిలవాలి. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్య మాటే వినిపించకూడదని అన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు అవసరమైన మార్గాన్ని అన్వేషిస్తున్నామని తెలిపారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారం కంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏం చేయాలనేదానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇకపోతే ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని సీఎం అన్నారు. ఎంఎస్ఎంఈ లకు తగినప్రోత్సాహం ఇవ్వాలని, ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో యంతో మేం పనిచేస్తున్నామని అన్నారు. అది సాకారం కావాలంటూ చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం కావాలి అని సిఎం అన్నారు. .గత ప్రభుత్వ విధ్వంస పాలనలో అన్ని విభాగాలు, రంగాలు దెబ్బతిన్నాయని, వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని..దీనికి బ్యాంకుల సహకారం ఎంతో కీలకం అని సిఎం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆయా శాఖల్లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విచారణ చేస్తోందన్నారు..ఈ విచారణకు బ్యాంకు నుంచి కొంత సమాచారం కూడా అవసరం అవుతుందన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణలో బ్యాంకులు దర్యాప్తు సంస్థలకు సమాచారం ఇచ్చి సహకరించాలని సిఎం సూచించారు. కేంద్ర పథకాలను అందిపుచ్చుకుని ప్రజలకు మేలు చేయాలనే సంకల్పానికి బ్యాంకులు మద్దతుగా ఉండాలని సిఎం అన్నారు. పిఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20 లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందిచాలని లక్ష్యం విధించుకున్నామన్నారు. 2 కిలో వాట్ల వరకు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ పరికరాలు అందిస్తాం. ఈ కార్యక్రమం అమలు ద్వారా అనూహ్య ఫలితాలు వస్తాయి. ప్రజలకు ఉపయోగపడే ఈ పథకం అమల్లో బ్యాంకులు కూడా భాగస్వామ్యం అవ్వాలన్నారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ. ఒక కుటుంబం ఒక ఆంత్రప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకులు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాన. ఎంఎస్ఎంఇ రంగంలో రుణాల కల్పనకు నూతన విధానాన్ని బ్యాంకులు అనుసరించాలి. ఔత్సాహికులకు తగిన తోడ్పాటును అందించాలని కోరుతున్నా. స్వయం సహాక బృందాలకు పీఎంఈజీపీ కింద తగిన రుణాలు అందించాల్ని అని కోరారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ వ్యవసాయ రుణాల మంజూరులో ప్రగతి మెరుగ్గా ఉందని, ఎంఎస్ఎంఇ, స్వయం సహాయక రంగాలకు మరింత పెద్దఎత్తున రుణాలు అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగాల్లో బ్యాంకులు మరింత సహకారాన్ని అందించాలని, ముఖ్యంగా పియం సూర్యఘర్ పథకానికి తగిన తోడ్పాటునిందించాలని కోరారు. రాష్ట్రంలో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల(దీటీశి)ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, వీటి ఏర్పాటులో స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోయూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సీఈఓ, ఎండి ఎ.మణిమేఖలై స్వాగతోపన్యాసం చేస్తూఏపీలో వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు ఐటి, పారిశ్రామిక రంగాల్లో తగిన అభివృద్ధి కనబడుతోందని, ఇటీవల ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ కూడా ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలకు బ్యాంకింగ్ వ్యవస్థ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో 202425 బ్యాంకుల వార్షిక రుణ ప్రణాళిక అమలుకు సంబంధించి గత డిశంబరు నెలాఖరు నాటికి రూ.5.40 లక్షల కోట్ల రుణాలందించాలని లక్ష్యంమన్నారు. రూ.5.34 లక్షల కోట్ల రుణాలిచ్చి 99 శాతం గమ్యాన్ని సాధించినట్టు తెలిపారు. వ్యవసాయ రంగంలో రూ2.64 లక్షల కోట్ల రుణాలు లక్ష్యమన్నారు. రూ.2.37 లక్షల కోట్లు, ప్రాధాన్య రంగంలో రూ.3.37 లక్షల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.3.26 లక్షల కోట్లు ఇచ్చినట్లు తెలిపారు.

ఎంఎస్ఎంఇ రంగంలో రూ.87 వేల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.79, 905 కోట్లు, ప్రాధాన్యేతర రంగంలో రూ.1.65 లక్షల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.2.08వేల కోట్లు విడదుల చేసినట్లు తెలిపారు.జాతీయ ఎస్సి కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్‌బాబు మాట్లాడుతూ. బలహీన వర్గాలకు రుణాలు అందించేందుకు మరింత తోడ్పాటును అందించాలని, ముఖ్యంగా ఎంఎస్ ఎంఇ, విద్యా రుణాల్లో తోడ్పాటును మెరుగుపర్చాలని కోరారు. ముద్రా, స్టాండ్ అఫ్ ఇండియా వంటి వాటిలో టార్గెట్స్ కు అనుగుణంగా రుణాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆర్బీఐ ఆర్డీఎఓ బషీర్ మట్లాడుతూ.డిజిటల్ పేమెంట్స్, సైబర్ సెక్యూరిటీపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సి ఉందన్నారు.

నాబార్డు సిజియం ఎంఆర్ గోపాల్, బ్యాకుల రాష్ట్ర స్థాయి కోఆర్డి నేటర్లు,వివిధ శాఖల అధికారులు, వర్చు వల్గా ఎల్డీఎంలు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.


సోమవారం ప్రయాగ్‌రాజ్‌లో అక్షయవత్‌వృక్షంవద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## కదులుతున్న 'కల్తీ నెయ్యి' డొంక

>> కార్యాలయంలో మరింత లోతుగా విచారణ చేస్తున్న సిబిఐ సిట్ అధికారులు కీలక సమాచారం సేకరి స్తున్నారు. **కల్తీనెయ్యి ఆధారాలతో నివేదికలు:** తిరుమల వెంకన్న లడ్డూల తయారీకి గత ఐదేళ్ళలో వైసిపి ప్రభుత్వంలోని టిటిడి గత పాలకమండళ్ళు ఛైర్మన్లు ఏకంగా నెయ్యి సరఫరాను ఇతర రాష్ట్రాలకు చెందిన డైరీలకు టెండర్లు కేటాయించడం, ఆ టెండర్లు మళ్ళీ రెండవవ్యక్తి చేతులు మారడంతో కల్తీనెయ్యి సరఫరా జరిగింది. గత ఏడాది జూన్‌లో కల్తీనెయ్యి బాగోతం వెలుగుచూసింది. తిరుమలలో లడ్డూల తయారీకి రోజుకు 15వేల కిలోల ఆవునెయ్యి వినియోగిస్తారు. గత ఐదేళ్లలో కల్తీనెయ్యి ఘటనపై తిరుపతి,తిరుమలలో టిటిడికి సంబంధించి నెయ్యి కొనుగోళ్లకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న పాలడైరీ యజమానులు, కాంట్రాక్టర్లు, పాలడైరీల సామర్థ్యం, నెయ్యిట్యాంకర్లు సరఫరా, టిటిడి మార్కెటింగ్ గిడ్డంగులు తనిఖీ తదితర అంశాలపై దృష్టి సారించి సిబిఐ సిట్ అధికారులు కీలకంగా పూర్తివివరాలు సేకరించారు. గతంలో కల్తీనెయ్యి కారణంగానే లడ్డూల నాణ్యత లేదని, రుచి తగ్గిందనే భక్తులు ఆరోపణలు,ఫిర్యాదులు.

**కీలక వ్యక్తులకు నోటీసులు జారీదిశగా!:** తిరుమలకు లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా పాపంలో దోషులెవరనేది తేల్చే పనిలో ఢిల్లీనుండి, విశాఖపట్నం నుండి వచ్చిన నలుగురు సిబిఐ డిఎస్పీ స్థాయి అధికారులు ,తిరుపతిలో జిల్లా అదనపు ఎస్పీతో కలసి సిట్ బృందం నిమగ్నమై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించారు. ఆ ఆధారాల మేరకు నలుగురు కీలకలకును అరెస్టుచేసి, మరో పదిమందిని విచారణ చేస్తున్నారు. వారినుండి రాబట్టిన సమాచారం మేరకు గత టిటిడి పాలకమండళ్ళలో నెయ్యి సరఫరాకు టెండర్లు పిలవడం, నిబంధనల ప్రకారం ఎవరికి కేటాయించారు. అనేది ఆయా డైరీల ప్రతినిధులను పట్టుకున్నారు.లడ్డూల తయారీలో వినియోగిస్తున్న ఆవునెయ్యిలో పందికొవ్వు, గొడుకొవ్వు నూనెలతోబాటు శాఖాహారపదార్థాలతో తయారుచేసిన నూనెలు కల్తీచేసి పంపిన కాంట్రాక్టర్లను కూడా అరెస్టుచేయనున్నారు. ఇంకా కీలకంగా గత రెండు పాలకమండళ్ళ కొనుగోలు కమిటీలో సభ్యులను, అధికారులను కూడా సిబిఐ విచారణ చేసి తదుపరి అరెస్టులకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. వారందరికీ నోటీసులు జారీచేయనున్నారు. మరీ రానున్న రోజుల్లో ఇంకా ఎవరివైపు ఈ దర్యాప్తు సాగనుంది,కల్తీ పాపంలో ఎందరు కటకటాల్లోకి పోనున్నారనేది కూడా ఉత్కంఠగా మారింది.

# 'తల్లికి వందనం' అమలుకు అంతా సిద్ధం

### 2024-25 విద్యా సంవత్సరానికి నిధులు జమ

### అంతకు ముందు సంవత్సరానికి కోత

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** తల్లికి వందనం పథకం అమలు దిశలో తెలుగుదేశం పార్టీ,కూటమి ప్రభుత్వం పూర్వరంగం సిద్ధం చేస్తోంది.ఈ క్రమంలో తల్లికి వందనంలో ఒక ఏడాదికి కోత విధించనున్నట్లు కీలక సమాచారం. నడుస్తున్న విద్యాసంవత్సరం 2024-25 సంవత్సరం నుంచే ఈ పథకాన్ని అమలు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.ఇప్పటికే సీఎం చంద్రబాబు "తల్లికి వందనం" కార్యక్రమానికి సంబంధించిన నిధులు రాబోయే విద్యాసంవత్సరం నాటికి చెల్లిస్తామని ఇప్పటికి ప్రకటించారు. రానున్న విద్యాసంవత్సరం ప్రారంభంలో అమలు చేస్తామని ప్రభుత్వం ఇటీవల వెల్లడించారు.. పెండింగ్‌లో ఉన్న 2023- 24 విద్యాసంవత్సరానికి అమలు చేయ కుండా 2024-25 విద్యాసంవ్సరానికే అమలు చేయనుంది. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐదేళ్లకు గాను కేవలం నాలుగేళ్లకు మాత్రమే లబ్ధిదారులకు అమ్మఒడి పథకాన్ని అమలు చేసింది. రూ.15వేలు అందిస్తామని చెప్పి రూ.2వేలు చొప్పున కోత పెట్టి రూ.13వేలే అందించింది. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలలలోపే 2020 జనవరి 9వ తేదిన చిత్తూరులో ఈ పథకాన్ని ప్రారంభించింది. 75శాతం హాజరు నిబంధన తీసుకొచ్చి జనవరి నుంచి జూన్‌కు మార్చింది. దీంతో ఐదేళ్ల పాటు అమలు కావాల్సి పథకాన్ని నాలుగేళ్ల 2019-20, 2020-21, 2021-22, 2022-23 విద్యాసంవత్సరాలకే అమలు చేసింది. తరువాత ప్రభుత్వం మారడంతో 202324 విద్యాసం వత్సరం నిధులు లబ్ధిదారులకు అందలేదు. ఐదేళ్లు అమలు చేయాల్సిన అమ్మఒడి పథకాన్ని నాలుగేళ్లు మాత్రమే అమలు చేశారని టిడిపి నేతలు పదేపదే విమర్శలు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 2023- 24 విద్యాసంవత్సరాన్ని పట్టించుకోవడంలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరాన్ని పరిగణనలోకి తీసుకుంటుంది. జూన్‌లో పథకం ప్రారంభించడం వల్ల కూటమి ప్రభుత్వం కూడా తాను అధికారంలో ఉండే ఐదేళ్లకు బదులు నాలుగేళ్లే లబ్ధిదారులకు ఇవ్వాల్సి ఉంటుంది. అర్హులు 63.19లక్షలు. ఈ లెక్క ప్రకారం 2024-25 విద్యాసం వత్సరంలో రాష్ట్రంలో దాదాపు 81 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే ఇందులో ప్రాథమికంగా 69.16లక్షల మంది అర్హులుగా విద్యాశాఖ తేల్చినట్లు సమాచారం. విద్యాశాఖ, ఆర్థిక శాఖ అధికారులు ఇందుకు సుమారు రూ.10,300కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినట్లు తెలిసింది. విద్యార్థుల హాజరు శాతం 75 ఉండాలనే నిబంధనను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నిబంధన తీసుకొస్తే లబ్ధిదారులు 69.16 లక్షలే ఉంటారా? తగ్గుతారా? అనేది చూడాల్సి ఉంటుంది. వైసిపి హయాంలో ప్రతి ఏటా ఎంతమందికి అందించారనే సమాచారాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. 2025-26 బడ్జెట్‌లో ఈ పథకానికి నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం పునర్విచారణ

>>యల్ సరఫరా, కొత్త ఇసుక విధానాన్ని అనుసరించడం, డ్రోన్‌ల ద్వారా పెద్ద లే అవుట్లలో నాణ్యత పరీక్ష నిర్వహించడం, పంచాయతీరాజ్, మున్సిపల్‌శాఖల సమన్వయంతో హౌసింగ్ కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటికీ ఆచరణలో ఈ ప్రక్రియ నత్తనడకన సాగుతున్నట్లు సమాచారం.

**మౌలిక వసతులు లేకుండా నివాసాలు ఎలా..?:** జగనన్న కాలనీల కింద తమకు మంజూరు చేసిన స్థలాలు పట్టణాలకు దూరంగా ఉండటంతోపాటు నివాస యోగ్యమైన ప్రాంతం కాదనే అభిప్రాయాన్ని పలువురు లబ్ధిదారులు వ్యక్తం చేస్తున్నారు. వీటితోపాటు ఆయా కాలనీలకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేకపోవడం, సురక్షితమైన తాగునీరు, విద్యుత్, డ్రెయినేజీ సౌకర్యంతో పాటు మౌలిక వసతుల కల్పన లేకపోవడంతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు లబ్ధిదారులు భయపడుతున్నారు.

**భూమి కోసం కసరత్తు:** వైసిపి హయాంలో పేదలకు పంపిణీ చేసిన సెంటు ఇంటి స్థలం స్థానంలో నూతనంగా ఎంపిక చేసే లబ్ధిదారులకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు స్థలం ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఇందుకు సంబంధించి భూసేకరణ కోసం భూములను గుర్తించాలని రెవెన్యూశాఖను ఆదేశించింది. ఇదే సందర్భంలో వైసిపి హయాంలో ఇంటి స్థలాలు పొంది నేటికీ పట్టాలు తీసుకోనివారు, పట్టాలు తీసుకుని ఇంటి నిర్మాణాలు మార్చిలోగా చేపట్టని వారి పట్టాలు రద్దు చేసి అర్హులకు అదే భూమిని పంపిణీ చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇందులో భాగంగానే వైసిపి హయాంలోని లబ్ధిదారుల జాబితా పునర్విచారణ అని చర్చకు తెరలేపింది.

## ఎపి ఎంఎల్‌ఎల పునశ్చరణ తరగతులను ప్రారంభించనున్న లోక్‌సభాపతి ఓం బిర్లా

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపీ శాసనసభ్యులకు సామాజిక,రాజకీయ, రాజ్యాంగ,చట్టసభల గురించి అవగాహన కల్పించేందుకు నిర్దేశించిన ప్రజాప్రతినిధుల పునశ్చరణ తరగతులను లోక్‌సభాపతి ప్రారంభిస్తారని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు తెలిపారు.వారిద్దరు సోమవారం ఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఈ సందర్భంగా, ఈ నెల 22వ తేదీ నుంచి రెం డు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ శాసనసభ హాలులో ఎమ్మెల్యేల కోసం నిర్వహించనున్న ఓరియంటేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించవలసిందిగా ఆయనను కోరారు. ఓరియెంటేషన్ కార్యక్రమం మొదటి రోజు ప్రారంభోత్సవానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరవుతారు. రెండో రోజు ముగింపు కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు విచ్చేస్తారు. అసెంబ్లీకి రాకుండా ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడితే ప్రభుత్వం, మంత్రులు అసెంబ్లీలో సమాధానం చెప్పాలని వైఎస్సార్సీపీ నేతలు అనడం వింతగా ఉందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. దేశంలో ఎక్కడైనా ఇలాంటిది ఉందా అని ప్రశ్నించారు. ఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసిన అనంతరం డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ పై పలు వ్యాఖ్యలు చేశారు.జగన్ చట్టాలపై అవగాహన ఉండే మాట్లాడుతున్నారా అని స్పీకర్ అయ్యన్న ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు ఇచ్చినంత సమయమే తనకూ కావాలని జగన్ అడుగుతున్నారని, ఏ రూల్ ప్రకారం జగన్‌కు ఆ అవకాశం ఇవ్వాలి, అసలు ఎందుకు ఇవ్వాలని నిలదీశారు. జగన్ ప్రతిపక్ష నేత కాదని, అంతే కాకుండా ఆ హోదాకు తగిన సంఖ్యా బలం వైఎస్సార్సీపీకి లేదనేది జగమెరిగిన సత్యమని అన్నారు. కానీ ఇదంతా జగన్‌కు తెలియకపోవడమే బాధాకరమని అన్నారు. చట్టాలు, రూల్స్ జగన్ తెలుసుకోవాలని హితవు పలికారు. చట్టాలు, నిబంధనలు మార్చి జగన్‌కు సమయం ఇవ్వలేం కదా అని అయ్యన్న చురకలంటించారు. అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకోవచ్చని స్పీకర్ అయ్యన్న తెలిపారు. ఫలానా కారణం వల్ల సభకు రాలేకపోతున్నానని స్పీకర్‌కు లేఖ ఇవ్వాల్సి ఉంటుందని, సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారని వివరించారు. సభకురాని సభ్యులు వ్యక్తిగతంగా లేఖలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. వైఎస్సార్సీపీలో మిగతా ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం జగన్ ఇవ్వాలని, వారి వారి నియోజకవర్గాల సమస్య లను చెప్పుకునే అవకాశం కల్పించాలన్నారు. సభకు వచ్చి సమస్యలపైమాట్లాడాలని జగన్, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలను కోరారు. అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదని స్పీకర్ పాత్రుడు స్పష్టం చేశారు.


సోమవారం న్యూఢిల్లీలో లోక్‌సభాపతి ఓం బిర్లాకు ఆహ్వానం అందిస్తున్న ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకరు రఘురామకృష్ణరాజు

## వాట్సప్ గవర్నెన్స్‌లోకి మరిన్ని సేవలు?

>> విశ్లేషించుకుని ఆయా శాఖల పనితీరు మెరు గుపరచడానికి దోహదపడేలా ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారం అందించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సులభంగా సేవలు అందించగలమని, ప్రస్తుతం అందిస్తున్న సేవలతో పాటు అదనంగా ఏం అందించగలమో పరిశీలించాలని ఆదేశించారు

**శాంతిభద్రతల పరిరక్షణకు విస్తృతంగా సీసీ కెమెరాలు:** రాష్ట్రంలో ఇప్పటివరకు 14,770 సీసీ కెమెరాలను వినియోగంలో ఉన్నాయని, శాంతి భద్రతల పర్యవేక్షణ, నేరస్థులను పట్టుకోవడంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తదితర సాంకేతికను ఉపయోగించుకోవాలన్నారు. నేరం జరిగిన వెంటనే సమీప పోలీసు స్టేషన్ ఉన్నతాధికారికి అలర్ట్ మెసేజ్ వెళ్లి, నేరస్థులు పారిపోకుండా పట్టుకునేందుకు సీసీ కెమెరాలు సహాయపడేలా రూపకల్పన చేయాలన్నారు. ఆరీజీఎస్ సీఈఓ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ ఆర్టీజీఎస్ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఆర్టిఫి షియల్ ఇంటిలిజెన్స్‌ను విస్తృతంగా వినియోగిం చుకోవడానికి గూగుల్ సంస్థ సహకారం అందిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 11-02-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి సా.6.56
పుష్యమి సా.6.33
వర్జ్యం : ఉ.7.54-9.34
దు.ఉ.9.03-9.49, 2) రా.10.51-11.37
శుభసమయం : ఉ.5.30-6.30,
సా.6.30-7.40
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** అనుకోని ఖర్చులు ఎదురైన అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం :** పనులలో తొందరపాటు వద్దు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**మిథునం:** రుణవత్తిడుల నుండి గట్టెక్కుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. వాహనయోగం. వస్తులాభం.

**సింహం:**కుటుంబ సమస్యలు ఎదురైన పట్టుదలతో అధిగమిస్తారు. ఖర్చులు అధికం.

**కన్య :** సోదరుల నుండి వత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు.

**తుల :** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. అనుకోని ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ధన, వస్తులాభాలు.

**ధనుస్సు:** కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు. బంధువుల కలయిక.

**మకరం:**వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురైన పట్టుదలతో ముందుకు సాగుతారు.

**కుంభం:** నిలకడగా ఉండవు. చోరభయం వుంటుంది. చాలా జాగ్రత్తగా వుండాలి.

**మీనం :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గంగకు జన..సాగరం!

>> ముగింపునకు రోజులు దగ్గరవుతున్న కొద్దీ యాత్రీకులు భారీ సంఖ్యలో చేరుకుంటున్నారు. నేవిగేషన్ మ్యాప్‌ల సాయంతో బైకర్లు చేరుకుంటున్నారు. ప్రయాగరాజ్‌కు వెళ్లడం అంటే రెండుమూడురోజులు పట్టేట్లు ఉందని యాత్రీకులు చెపుతున్నారు. నేవిగేషన్‌మ్యాప్‌ల సాయంతో బైకులపై ప్రయాగరాజ్‌నుంచి లక్నోకు ఐదు గంటల్లోనే చేరుకోగలుగుతున్నట్లు చెపుతున్నారు. చిన్నకార్లు, పెద్ద వాహనాల్లో ప్రయాగరాజ్‌కువెళ్లడం ఈ రెండుమూడురోజుల్లో వీలుకాదని సందర్శకులే చెపుతున్నారు. 200 నుంచి 300 కిలోమీటర్లమేర ట్రాఫిక్ నిలిచిపోయిందని అధికారులుసైతం చెపుతున్నారు. వారాంతపు రద్దీవల్లనే ఈ ట్రాఫిక్‌జామ్‌లు వస్తున్నాయని రేవాజోన్ ఐజి సాకేత్‌ప్రకాష్ పాండే చెపుతున్నారు. ప్రయాగరాజ్ యంత్రాంగంతో సమన్వయం .చేసుకుంటూ ట్రాఫిక్‌ను సడలించాల్సి వస్తున్నదని అన్నారు. రెండురోజులుగా వాహనాలునిలిచిపోయాయి. 50 కిలోమీటర్లు దూరం వెళ్లాలంటే 10నుంచి 12 గంటలుపడుతున్నట్లు పోలీసులు చెపుతున్నారు వారణాసి, లక్నో, కాన్పూర్‌లనుంచి ప్రయాగరాజ్‌కు వెళ్లాలంటే 25 కిలోమీటర్లమేర ట్రాఫిక్ జామ్ ఉంది. ఒక్క ప్రయాగరాజ్ నగరంలోనే ఏడుకిలోమీటర్లమేర ట్రాఫిక్‌జామ్ అయిందని పోలీస్ అధికారులు క్లియర్‌చేసేందుకు శతవిధాల కృషిచేస్తున్నారు. ప్రయాగరాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను ఈపరిస్థితుల్లో కొనసాగించవద్దని మూసివేయాలని ఆదేశించడంతో స్టేషన్‌ను మూసివేసారు. స్టేషన్ బయట భారీ గుంపులు చేరుకోవడంతో ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా స్టేషన్‌ను మూసివేసినటుల రైల్వే అధికారి కుల్దీప్ తివారిచెప్పారు. అదనపు డిప్యూటి కమిషనర్ కుల్దీప్‌సింగ్ మాట్లాడుతూ భారీ సంఖ్యలో వాహనాలు మేళా ప్రాంతానికి వస్తుండటం వల్లనే ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోందని వాహనాలతోనే కుంభమేళాకు అనుమతించడంలేదని ఆయన అన్నారు. సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్‌యాదవ్ యుపి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.ట్రాఫిక్ రద్దీని నియంత్రించి క్రమబద్ధీకరించడంలో యుపిసర్కారు విఫలం అయిందని నగరంలో నిత్యావసర వస్తువులకు తీవ్ర కొరత ఏర్పడిందని విమర్శించారు. ఇప్పటివకూ అందిన అంచనాలను చూస్తే ఒక్క సోమవారం రోజునే 46 లక్షలమంది భక్తులు పవిత్రస్నానంచేసారు. సుమారు 44 కోట్లమంది ఇప్పటివరకూ త్రివేణి సంగమంలో స్నానమాచరించినట్లు యుపి సర్కారు ప్రకటించింది.

**ప్రయాగరాజ్‌వైపు వెళ్లకండి: మధ్యప్రదేశ్ సీఎం:** ట్రాఫిక్ జామ్‌ల రద్దీకారణంగా రాబోయే రెండురోజులపాటుప్రయాగరాజ్‌వైపు వెళ్లవద్దని మధ్యప్రదేశ్‌ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ యాత్రీకులకు సూచించారు. ట్రాఫిక్ పరిస్థితులను గూగుల్‌లో చూసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఇతరరాష్ట్రాల వాహనాలతో రివాంచల్‌తోపాటుప్రయాగరాజ్‌కు సమీపంలోని జిల్లాలపైట్రాఫిక్ ఒత్తిడిపెరుగుతోంది. మరో రెండురోజులు ప్రయాగరాజ్ రూటులో వెల్లవద్దని ఆయన విజ్ఞప్తిచేసారు. గూగుల్‌లో చెక్‌చేసుకుని రద్దీలేకుంటే ముందుకువెళ్లాలని ఆయన కోరారు. ఏమైనా ట్రాఫిక్ ఇబ్బందులుంటే అనువైన ప్రాంతంలో వేచి ఉండాలని సీఎం అన్నారు. ప్రయాగరాజ్‌రూట్‌లో మధ్యప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో ఈట్రాఫిక్‌జామ్‌ఏర్పడింది. 50 కిలోమీటర్ల దూరానికి 10 నుంచి 12 గంటలు పడుతోంది. జబల్‌పూర్, సివాని, కట్నీ, మైహార్; సాత్నా, రివాజిల్లాల్లో మరింతగా ఈ ట్రాఫిక్‌జామ్‌లు ఏర్పడుతున్నాయి.

## ఫ్రాన్స్ పర్యటనకు ప్రధాని మోడీ

>> వెళతారు. 12,13 తేదీల్లో అమెరికాలో పర్య టించే మోడీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తో సమా వేశం అవుతారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధా లపై చర్చలుజరుపుతారు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలుచేపట్టిన తర్వాత ఆయన్ను కలి సిన ప్రపంచనాయకులు అతికొద్దిమందిలో ప్రధాని మోడీ కూడా ఒకరు. అంతేకాకుండా కొన్నిరోజులకే అమెరికానుంచి ప్రధానిమోడీకి ఆహ్వానం రావడం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విదానం ప్రపంచదేశాలకు మరింత ఆకర్షణీయంగా మారింది.

# ఆ అక్రమ సంస్థలపై ఆరా

>> పంపేందుకు వున్న కన్సల్టన్సీ కంపెనీల గురించి ఆయా రాష్ట్రాల పోలీసు విభాగాల నుంచి ఈడీ వివరాలు సేకరించింది. ఇందులో నిజాయితీగా పనిచేసే సంస్థలు ఎన్ని...? గోల్ మాల్ బాపతు కంపెనీలు ఎన్ని...? అనే వివరాలను కూడా సేకరించసాగింది. విదేశాలకు భారతీయులను పంపుతున్న కన్సల్టన్సీల వివరాలు రాష్ట్రాల నుంచి పూర్తిగా అందిన తరువాత అమెరికాకు భారతీయులను అక్రమంగా పంపిన సంస్థల భరతం పట్టేందుకు ఈడీ నిర్ణయించిందని తెలుస్తోంది. వచ్చే నెల రెండు నెలల్లో ఈ కంపెనీ లపై ఈడీ చర్యలు తీసుకునే వీలుంది.

## త్రివేణి సంగమంలో రాష్ట్రపతి ముర్ము పవిత్రస్నానం

**మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 10:** ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహాకుంభ్‌మేళాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లు ఆమెకు అలహాబాద్ ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికి ప్రయాగరాజ్‌కు తోడ్కొనివెళ్లారు. కుంభ్‌మేళాలో పవిత్రస్నానంచేసే అదృష్టం లభించిందని పవిత్రమైన త్రివేణి సంగమంలో పుణ్యస్నానం చేయడం అత్యంత అరుదుగా లభించే అవకాశం అని ఈసందర్భంగా ఆమె అన్నారు. పవిత్రస్నానానికి ముందు రాష్ట్రపతి సంగంలో వలసపక్షులను వదిలిపెట్టారు. తర్వాత అక్షయవత్‌వృక్షంవద్ద ప్రత్యేక పూజలునిర్వహించారు. సనాతనధర్మాన్ని ప్రతిబింబించే అన్ని కేంద్రాలను సందర్శించి రాష్ట్రపతి మహాకుంభ్ ఏర్పాట్లపట్ల యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌ను అభినందించారు. అలాగే బడే హనుమాన్ దేవాలయంలోప్రత్యేక పూజలునిర్వహించారు. డిజిటల్‌మహాకుంభ్ ఎక్సలెన్స్ సెంటర్‌ను కూడా సందర్శించి అదునాతన టెక్నాలజీ సాయంతో మహాకుంభ్ విశేషాలను అందించడంపై ప్రశంసలు కురిపించారు. దేశీయ,అంతర్జాతీయ సందర్శకులకుకూడా వర్చువల్ అనుభవం కలిగించే విధంగా ఏర్పాట్లుచేసారు. రాష్ట్రపతి రాకసందర్భంగా మహాకుంభ్ ప్రాంతం మొత్తం భద్రతను మరింత కట్టుదిట్టం చేసారు. భారత మొదటిరాష్ట్రపతి బాబూరాజేంద్రప్రసాద్ మాత్రమే ఇప్పటివరకూ మహాకుంభ్‌లో పవిత్రస్నానంచేసిన రాష్ట్రపతిగా నిలిచారు.



## దక్షిణాది రాష్ట్రాల్లో డి.సిఎం పవన్ పర్యటన

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్రమంగా కోలుకుంటున్నారు.ఈ క్రమంలో ఆయన దక్షిణాది రాష్ట్రాల్లోని ప్రసిద్ధ దేవాలయాలను సందర్శిస్తున్నారు.ఈనెల 12వ తేదీ నుంచి కేరళ, తమిళనాడులో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పర్యటన. ప్రారంభమతుంది. మొత్తంగా 4 రోజులు పాటు వివిధ దేవాలయాలను పవన్ కళ్యాణ్ సందర్శిం చనున్నారు. ఆయన వరుసగా అనంతపద్మనాభ స్వామి, మధుర మీనాక్షి, శ్రీ పరుసరామ స్వామి, అగస్థ్యజీవసమాధి కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్తై సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకుంటారు. ప్రత్యేకంగా ఆయా ఆలయాల్లో ఆయన పూజలు చేస్తారు.

## ఎయిమ్స్ ట్రామాకేర్‌కు 10 ఎకరాలు కేటాయింపు

**విజయవాడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)లో ట్రామా కేర్ సెంటర్ నిర్మాణం కోసం జాతీయ రహదారి పక్కన ఉన్న 10 ఎకరాల భూమిని కేటాయించేందుకు అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. 183 ఎకరాల్లో నిర్మించిన ఎయిమ్స్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కాలేదు. ఈ కేంద్రం అవసరాన్ని కూటమి ప్రభుత్వం గుర్తించింది. మంత్రి నారా లోకేశ్ చొరవతో ఎయిమ్స్‌కు వెళ్లే దారిలో 16వ నంబరు జాతీయ రహదారి పక్కనే కొలనకొండ గ్రామ పరిధిలోని సర్వే నంబరు 19లోని మునుగోడు దిబ్బ సమీపంలో 10 ఎకరాల భూమిని కేటాయించేందుకు ప్రతిపాదనలు పంపారు. ట్రామా కేర్‌నుయుద్ధప్రాతిపదికపై ఏర్పాటు చేయాలని ఇటీవల ఆయన్ను కలిసిన ఎయిమ్స్ నూతన డైరెక్టర్ అహంతేమ్ శాంతాసింగ్‌కు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. 2018లో ప్రారంభమైన ఎయిమ్స్‌కు 965 పడకలు మంజూరు కాగా ప్రస్తుతం 650 ఉన్నాయి. వీటి సంఖ్యను పెంచడంత పాటు ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం అందించనుంది.

## మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ కోడ్ వల్ల వాయిదా

**విజయవాడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి:** గీత కార్మిక కులాలకు కేటాయించిన మద్యం దుకాణాలకు లైసెన్సులు జారీ కోస సోమవారం నిర్వహించాల్సిన లాటరీ ప్రక్రియ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా 15 జిల్లాల్లో వాయిదా పడింది. కోడ్ అమల్లో లేని 10 జిల్లాల్లో మాత్రం గతంలో ఖరారు చేసిన షెడ్యూల్ ప్రకారం సోమవారమే లాటరీ ద్వారా లైసెన్సుదారుల్ని ఎంపిక చేయనున్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ, ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాల పరిధిలోని శ్రీకాకుళం, విజయనదరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం , అనకాపల్లి , తూర్పుగోదావరి కాకినాడ, డా.బి అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి , ఏలూరు , కృష్ణా , ఎన్టీఆర్ గుంటూరు , బాపట్ల పల్నాడు జిల్లాల్లో లాటరీ ప్రక్రియ వాయిదా వేశారు. ఈ జిల్లాల పరిధిలో 202 దుకాణాలకు లాటరీ తీయాల్సి ఉంది. ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, చిత్తూరు తిరుపతి , అనంతపురం, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ ,అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాలోని 137 దుకాణాలకు సోమవారం లాటరీ తీసి లైసెన్సులు కేటాయించనున్నారు.

## విశాఖ-కడప తిరుమల ఎక్స్‌ప్రెస్ గుంతకల్లు వరకు పొడిగింపు!

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త** రానున్న రోజుల్లో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం విశాఖపట్నం-కడప-విశాఖపట్నంల మధ్య నడుపుతున్న తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గుంతకల్లు వరకు పొడిగించాలని కోరుతూ సంబంధిత ఉన్నతాధికారులు ప్రతిపాదనలను పై అధికారులకు పంపారు. విశాఖపట్నం నుంచి కడప వరకు వెళ్లే నెంబర్ 17488తిరుమల ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజు మద్యాహ్నం 2గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.25గంటలకు కడప చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కడప నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17487తిరుమల ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజు సాయంత్రం 5.40గంటలకు కడప నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11.30గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ మద్యకాలంలో రైలు పార్మేషన్‌ను ఖాళీగా ఉంచడం కంటే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గుంతకల్లు వరకు పొడిగించాలని అధికారులు నిర్ణయించారు. ఈద్వారా రాయలసీమ జిల్లాల ప్రజలకు రాజమండ్రి,విజయవాడ,తెనాలి,ఒంగోలు,నెల్లూరు,తిరుపతిల మధ్య రాకపోకలు సాగించేందుకు ఈ రైలు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంటూ పై అధికారులకు ప్రతిపాదనలు పంపారు. వారి నుంచి అనుమతులు రాగానే తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గుంతకల్లు వరకు పొడిగించనున్నట్లు తెలిపారు.

## తిరుపతి లడ్డూలో వినియోగించిన నెయ్యి సూత్రధారులు ఎవరో తేలాలి

### ఇరవై సూత్రాల అమలు కార్యక్రమాల చైర్మన్ లంక దినకర్

**సచివాలయం,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : మహా** ప్రసాదం తిరుపతి లడ్డూలో కల్తీనెయ్యి వినియోగించిన పాత్రదారులు అరెస్టయ్యారని సూత్రదారులను కూడా గుర్తించాల్సిన అవసరం ఉందని 20సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ తెలిపారు.భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసేందుకు కల్తినెయ్యి వాడారు,పవిత్ర లడ్డూ ప్రసాదాన్ని చెడగొట్టే విషపూరిత ఆలోచనలు చేయడం దుర్మార్గం.సిట్ సూత్రదారులను కనిపెట్టి చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాం.తిరుమల పవిత్ర తను దెబ్బ కొట్టాలనే ప్రయత్నం ఏడుకొండలను రెండుగా మార్చాలనే ఆలోచన చేసిననాడు ప్రారంభమైంది. తిరుమలను ఆధ్యాత్మిక కేంద్రంగా కాకుండా ఆదాయ వనరుగా జగన్ చూసి కుటుంబ సభ్యులను టిటిడి చైర్మన్లుగా నియమించారు.



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆహ్వాన పత్రికలు అందిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

## శివయ్య పండుగకు రండి

### ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే, ఇఒ ఆహ్వానం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 21 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి,ఇఒ డి.బాపిరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుని అభ్యర్థించారు. సోమవారం ముఖ్యమంత్రి నివాసంలో కలసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను అందించి శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలకు రావాలని కోరారు.ఈ ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలను ఘనంగా నిర్వహిం చుటకు శాసన సభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సారథ్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రసన్నవదనంతో శివయ్య ప్రసాదాలను స్వీకరించారు. ఆయనకు దేవ స్థానం వేదపండితులు ఆశీర్వచనాలు అందిం చారు.

**ఏర్పాట్లు జాగ్రత్త: దర్శనాలపై దృష్టి సారించండి:** శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలకు సంబంధించి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆహ్వాన పత్రికను అందుకున్న వెంటనే పలు సూచనలు చేసినట్లు సమాచారం. శ్రీకాళహస్తీశ్వ రాలయం బ్రహ్మోత్సవాల్లో యువకుడైన సుధీర్‌రెడ్డి శాసనసభ్యుడుగా ఇఒ టి.బాపిరెడ్డి కు మొదటి బ్రహ్మోత్సవాలు కాబట్టి జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని సూచించినట్లు సమాచారం. అంతేకాక సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సుదర్శనం ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిసింది. అంతేకాక ఇప్పటి వరకు చేపట్టిన ఏర్పాట్లును,అలాగే చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను 2017లో మీరు సూచించిన మాస్టర్ ప్లాన్ అమలుకు సంబంధించి తీసుకుంటున్న చర్యలను సిఎంకు వివరించినట్లు సమాచారం.ఈ నెల 25న ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు శ్రీకాళహస్తీ శ్వరునికి పట్టువస్త్రాలను అందిం చుటకు హాజరుకానున్న విషయం విదితమే. ముఖ్యమంత్రిని కలసి వారిలో ఇఒ డి.బాపిరెడ్డి ,డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఒ హేమామాలిని, ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, వేదపండితులు శివప్రసాద్‌శర్మ, ప్రభాకర్ శర్మ తదితరులున్నారు.



## జనసేన నేత వేణుగోపాల్ రెడ్డిచే చదల్లా ఈద్గా ప్రహరీ పనులు ప్రారంభం

**పుంగనూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త** కులమతాలకు అతీతమైన సమ సమాజం స్థాపించబడాలని మనుషులంతా ఒకే జాతిగా గుర్తించబడే రోజు ఎంతో దూరంలో లేదని జనసేన నియోజకవర్గ నాయకుడు ఎన్వీఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం మధ్యాహ్నం ఆయన మండలంలోని చదళ్ళ గ్రామంలో ఈద్గా ప్రహరీ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలందరూ కుల మతాలు వేరైనా ఎంతో ఆప్యాయంగా బంధాలతో పిలుచుకుంటారని అన్నారు. తనకు సమాజంలోని మనుషులు మాత్రమే ముఖ్యమని వారి కులాలు మతాలు అవసరం లేదన్నారు. మసీదు పెద్దలు మాట్లాడుతూ చెదలలోని మసీదుకు ఎటువంటి ఆదాయం లేని స్థితులలో వేణుగోపాల్ రెడ్డి మూడు గదులతో కూడిన వ్యాపార సముదాయాన్ని నిర్మించి ఇచ్చి, మసీదు ప్రగతికి తోడ్పడ్డారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను మసీదు పెద్దలు సత్కరించారు. జనసేన నాయకులు శివ కుమార్ రెడ్డి, విరుపాక్షి, నారాయణరెడ్డి, సురేందర్ రెడ్డి, జివి రమణ, చైతన్య రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ షేర్ల బదలీ కేసు విచారణ మార్చికి వాయిదా

**విజయవాడ.ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** షేర్ల బదిలీ విషయంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ ఎన్సీఎల్టీ విచారణ చేపట్టింది. ఈ కేసులో కౌంటర్ దాఖలుకు విజయమ్మ తరఫు న్యాయవాది సమయం కోరడంతో తదుపరి విచారణను మార్చి 6కి వాయిదా వేసింది. గతేడాది జగన్ హైదరాబాద్‌లోని నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్లో సరస్వతి కంపెనీలో షేర్ల బదిలీకి సంబంధించి పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై మరోసారి ఎన్‌సీఎల్‌టీ మరోసారి విచారణ జరిపింది. సరస్వతి పవర్ కంపెనీలో తన పేరు మీద, భార్య భారతి, క్లాసిక్ రియాలిటీ పేరున ఉన్న షేర్లను తల్లి విజయమ్మ, సోదరి షర్మిల, జనార్ధన్ రెడ్డి అక్రమంగా బదిలీ చేసుకున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వారిపై కేసు వేశారు. సరస్వతి పవర్ ఇండస్ట్రీస్‌లో తమకు మొత్తం 51.01 శాతం వాటా ఉన్నట్లు పిటిషన్ లో పేర్కొన్నారు. భవిష్యత్ లో షర్మిలకు షేర్లను బదిలీ చేసేలా 2019 ఆగస్టు 31న అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు.ఆ తర్వాత సరస్వతీ పవర్ లో జగన్‌కు చెందిన సండూర్ పవర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట ఉన్న మొత్తం షేర్లు, భారతి డైరెక్టర్ గా ఉన్న క్లాసిక్ రియాల్టీకి చెందిన వాటాలు కలిపి మొత్తం రూ.1.21 కోట్లకు పైగా షేర్లను 2021 జూన్ 2న విజయమ్మకు బదిలీ చేసినట్లు తెలిపారు. షర్మిళ తరఫున విజయమ్మ తన పేరు మీద షేర్లు బదిలీ చేయించుకున్నట్లు పేర్కొన్నారు. ఈడీ, సీబీఈ కేసులు, కోర్టు వివాదాలు తేలిన తర్వాత మిగతావి బదిలీ చేయాలకున్నట్లు వివరించారు.అనంతర పరిణామాల్లోఇరువురి మధ్య బేధాభిప్రాయాలు రావడంతో ఆస్తి తగాదాలు తలెత్తాయి. షేర్లకు సంబంధించి ఎంవోయూ, గిఫ్ట్ డీడ్ అమలు చేయకూడదని నిర్ణయించుకున్నట్లు జగన్ పిటిషన్‌లో తెలిపారు. తనకు తెలియకుండానే షేర్ల బదిలీ ఫారాలు, డాక్యుమెంట్లు, సంతకాలు కూడా లేకుండానే వాటి బదిలీ జరగిందన్నారు. ఇది కంపెనీ చట్టానికి విరుద్ధమని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన షేర్ల బదిలీని రద్దు చేసి జగన్, భారతి, క్లాసిక్ రియాల్టీ పేరిట 51.01 శాతం కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలి.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షాని కలిసిన రామచంద్ర యాదవ్

### - సావిత్రిబాయి పూలేకు భారతరత్న ఇవ్వాలి - రాష్ట్ర ప్రగతి, పాలన, రాజకీయ అంశాలపై చర్చ



**పుంగనూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త** దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రి భాయి పూలేకు ప్రతిష్టత్మాకమైన భారతరత్న అవార్డు ఇవ్వాలని బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ దేశ హోం శాఖ మంత్రి అమిత్ షాను కోరారుకోరారు. ఆదివారం రాత్రి ఆయన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను ఢిల్లీలోని ఆయన నివాసంలో కలిశారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని, గత ప్రభుత్వ అవినీతి కుంభకోణాలు, అక్రమ కేసుల వ్యవహారాన్ని వెలికి తీయాలని ఆయన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ కు విజ్ఞప్తి చేశారు.దాదాపు అరగంట పాటు జరిగిన ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ అంశాలు, గత ప్రభుత్వ నిర్వాకాలు, ప్రస్తుత సమస్యలు.. ఇలా అనేక అంశాలపై చర్చించారు.. సావిత్రీభాయి పూలేకు ఆ అవార్డు!! కేంద్ర హోం మంత్రిని కలిసిన వెంటనే ముందుగా ఢిల్లీ ఎన్నికల గెలుపుపై శుభాకాంక్షలు చెప్పి సావిత్రీభాయి పూలేకు భారతరత్న అవార్డు ఇవ్వాలని వినతి పత్రం అందించి, ఆ అవసరాన్ని, ఆవశ్యకతను వివరించారు. జనవరి 3వ తేదీన జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని, బీసీవై పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన వేడుకలు, ఆ వేదికపై ఆర్సీవై మాట్లాడిన అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈ వినతి పత్రం అందించారు.

అనంతరం రాష్ట్ర అంశాలపై మాట్లాడారు. దీంతో పాటు రాష్ట్ర పరిపాలన, ప్రగతి, ప్రధాన సమస్యలు సహా గత ప్రభుత్వం హయాంలో అనేక వర్గాలపై పెట్టిన అక్రమ కేసులను ఓ సారి విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్రం విరివిగా నిధులివ్వాలని కోరారు. బిసివై అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ రాష్ట్రంలో ఇటీవల రాజకీయంగా అత్యంత కీలకంగా అడుగులు వేస్తున్న తరుణంలో అమిత్ షాను కలవడం రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు దారి తీసింది..!

## ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు: మంత్రి టిజి భరత్



వాసవి కన్యకా పరమేశ్వరిఆలయాన్ని ప్రారంభించిన మంత్రులు టిజి భరత్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలు

**రాయచోటి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు పేర్కొన్నారు. సోమవారం పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి టిజి భరత్, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు రాయచోటి పట్టణంలోని గాంధీ బజార్ నందు వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాల యాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. గతంలో ఆర్యవైశ్యులను పట్టించుకునే వారే లేరని టిడిపి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. వీరి అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించేందుకు ప్రభుత్వంతో చర్చించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు పలు రకాలుగా ఇబ్బందులు పడి ఎంతో నష్టపోయారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుల, మత ప్రాంత భేదాలు లేకుండా అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రి టీజీ భరత్ పిలవంగానే రాయచోటి పట్టణానికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి మంచి కార్యక్రమాలు ఆయన చేతుల మీదుగా మరిన్ని ప్రారంభించాలని కోరుకుంటున్నా నన్నారు. గాంధీ బజార్లో ఎక్కువ మంది ఆర్య వైశ్యులు ఉన్నారని మీకు ఎటువంటి సమస్య లున్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించు కోవచ్చునన్నారు. రాబోయే రోజులలో రాయచోటి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని ఇలాంటి ప్రభుత్వం పది కాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని మంత్రివర్యులు ప్రారంభించారు.

## విజయవాడ పశ్చిమ బైపాస్‌కు వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలి

### - పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయ వాడ.ఫిబ్రవరి10 ,ప్రభాత వార్తప్రతినిధి:** విజయ వాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేసారు. ఇదే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి లేఖ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి రాసారు. విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని కోరారు.ఈ అంశంపై కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని వైఎస్ షర్మిలా రెడ్డి విజ్ఞప్తి సీఎం చంద్రబాబుకు రాసిన లేఖలో కోరారు. గుంటూరు జిల్లా కాజా టోల్ గేట్ నుంచి గన్నవరం దగ్గరలోని చిన్న అవుటుపల్లి వరకు., 47.8 దూరం గల విజయవాడ పశ్చిమ జాతీయ బైపాస్ రహదారి పూర్తి కావొచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ 6 వరసల రహదారి ద్వారా విజయవాడ వాసుల ట్రాఫిక్ కష్టాలు కొంతమేర గట్టెక్కుతాయని అన్నారు. ఈ బైపాస్ రహదారికి విజయవాడ తూర్పు మాజీ శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారి పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వంగవీటి మోహన రంగా గారు ప్రజలకు చేసిన సేవ అనిర్వచనీయమన్నారు. సామాజిక న్యాయంపై దృష్టి సారించి. అణగారిన వర్గాల సంక్షేమం కోసం వాదించి.. భూమి లేని వారికి భూ పంపిణీ చేయించారన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్మరణీయమైన ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగా అన్నారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి "వంగవీటి మోహన రంగా బైపాస్ జాతీయ రహదారి" గా పేరు పెట్టాలని. షర్మిల కోరారు.ఈ విషయంలో కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని కోరుతున్నాం.

## జగన్ నివాసం వద్ద పోలీసుల రక్షణ చర్యలు



రక్షణ చర్యల ఏర్పాటు దృశ్యం

**విజయవాడ, ఫిబ్రవరి10,ప్రభాత వార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయం, ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ నివాసం వద్ద పోలీసులు రక్షణ చర్యలు చేపట్టారు. జగన్ నివాసం పక్కనున్న పార్టీ కార్యాలయం ఎదుట గార్డెన్‌లో ఈ నెల 5న గడ్డి తగలబడి మంటలు చెలరేగాయి.దీనిపై వైఎ స్సార్సీపీ నేతలు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. గతంలో తమ నాయకుడి ఇంటి వద్ద కూటమి కార్యకర్తలు బీభత్సం సృష్టించారని ఆరోపించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా జగన్ ఇల్లు, కార్యాలయం వద్ద భద్రత కల్పించాలని, ఈ మంటలకు కారకులెవరో గుర్తించి దోషులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు వైఎస్సార్సీపీ వర్గాలు గుంటూరు జిల్లా తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. దర్యాప్తులో భాగంగా పార్టీ కార్యాలయం వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజీలను ఇవ్వాలని పోలీసులు ఆ కార్యాలయ సిబ్బందికి నోటీసు ఇచ్చారు. అక్కడ మంటలు ఎలా అంటుకున్నాయి? అది ఆకతాయిల పనా? ఉద్దేశపూర్వకంగా ఎవరైనా చేశారా అనేది తేల్చేందుకు సీసీటీవీ ఫుటేజీలు ఇవ్వాలని తెలిపారు. దీనికి ఆ కార్యాలయ సిబ్బంది స్పందించడం లేదు. జగన్ ఇంటి సమీపంలో జరిగిన అగ్నిప్రమాదం పలు అనుమానాలకు తావిస్తోంది. గుర్తుతెలియని వ్యక్తులు రోడ్డు పక్కన ఎండిపోయిన మొక్కలకు నిప్పు పెట్టారని అధికారులు భావిస్తున్నారు. ఘటన జరిగిన ప్రాంతాన్ని నాలుగు రోజుల క్రితం పరిశీలించిన నగరపాలక సిబ్బంది ఎండిపోయిన చెత్తకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం వల్లే మంటలు చెలరేగాయని గుర్తించారు. మంటలు వచ్చిన వెంటనే జగన్ భద్రత సిబ్బంది ఆర్పేశారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వకుండా వాళ్లే వాటిని ఆర్పడంతో అనుమానాలకు బలం చేకూరింది.

## డిఆర్‌ఎం కార్యాలయంపై మరోమారు సిబిఐ పంజా



డిఆర్‌ఎం కార్యాలయం ఇమేజ్ ఫోటో

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంపై సిబిఐ మరోమారు తన పంజా విసరబోతుంది. ఈ దఫా ఎవరనేది రానున్న రోజుల్లో తేలిపోనుంది. గత ఏడాది జూలై 4,5,6వ తేదీల్లో అవినీతి ఆరోపణలపై సిబిఐ బృందం అప్పటి డిఆర్‌ఎం సహా మరికొందరిని అరెస్టు చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ అరెస్టులలో డిఆర్‌ఎం పేషీలో పనిచేసే ఇద్దరు ఉద్యోగులు ఆ సమయంలో తృటిలో తప్పించుకున్నారు. అంతటితో వారు జాగ్రత్తగా ఉండి ఉంటే సరిపోయేది. కానీ పదోన్నతులు,బదిలీలు, క్రమశిక్షణ చర్యలను కుదించడం,ఇతరాత్ర వ్యవహారాలలో అనవసరంగా తలదూర్చి,ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులను పైరవీలు చేస్తూ,ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఒత్తిడి తెచ్చి సదరు ఉద్యోగులను లబ్ది చేకూర్చడంతో పాటు తాము సైతం లాభం పడుతుండటంపై సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నెల 7న శుక్రవారం నిర్వహించిన సిసిటిసి పదోన్నతులకు డిమాండ్ ఉండటంతో పాటు పరీక్ష ప్రశ్నాపత్రం కష్టం(టఫ్)గా రావడంతో దీనిని ఆసరాగా చేసుకొని ముందుగా నిర్ణయించిన రేటు కంటే మరో లక్ష/రెండు లక్షల రూపాయలను పెంచడంతో బాధితులు తాము అంత చెల్లించుకోలేమని ఖరాఖండిగా తెగేసి చెప్పేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ వెలువడినప్పుడే ముందుగా బెర్త్ కన్‌ఫార్మ్ చేసుకునేందుకు పలువురు అభ్యర్థులు అడ్వాన్స్ చెల్లించినట్లు సమాచారం.

## అన్నక్యాంటిన్‌కు రూ.6 లక్షల విరాళం

### సిఎంను కలిసి చెక్కు అందించిన రిటైర్డ్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్



**విజయవాడ,ఫిబ్రవరి10, ప్రభాత వార్తప్రతి నిధి:** అన్నక్యాంటీన్‌కు ది రిటైర్డ్ పవర్ ఇంజనీర్స్ అసోసియేష్ ప్రతినిధులు విరాళం ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబును సచివాలయంలో కలిసి రూ.6,66,666ల చెక్కును అందించారు. పేదవాడు పస్తులుండకూడదన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నక్యాంటీన్‌లకు విరాళాలు ఇచ్చి దాతృత్వం చాటుకున్న అసోసియేషన్ ప్రతినిధులను సీఎం అభినందించారు. చెక్కు అందించిన వారిలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం. వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ జి.పట్టాభిరామారావు, వై.కుమారస్వామి, సెక్రటరీ సాంబశివరావు, ట్రెజరర్ ఎస్ఎస్ఆర్ ఆంజనేయులు, సభ్యులు డీ.టీ నాయుడు, మల్లిఖార్జున రావు ఉన్నారు.

## ఘనంగా గుణదల మేరీ మాత తిరునాళ్ల మహోత్సవాలు



**విజయవాడ, ఫిబ్ర వరి10,ప్రభాత వార్తప్రతినిధి:** విజయవాడ గుణదల మేరీ(లూర్ధు)మాత తిరునాళ్ల మహోత్సవాలు ఉదయ కాల ప్రార్థన, సమిష్టి బలిపూజతో ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్రం నలు మూలల నుంచి మతాల కతీతంగా భక్తులు ఈ ఉత్సవాలకు హాజరయ్యారు. గుణదల పీఠాధిపతి బీషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి అనంతరం దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన రోమన్ క్యాథలిక్ వివిధ పీఠాధిపతులు గుణదల మేరీ మాత వైభవం పై ప్రసంగించారు.ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న భక్తులను ఆశీర్వదించారు. భారీగా హాజరైన భక్తులు గుణదల మేరీ మాత కొండ పైకి చేరుకొని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల కోసం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవాడ నగర పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.బేషప్ జోసఫ్ రాజారావు మాట్లాడుతూ 101 వ ఏడాది గుణదల మేరీ మాత వార్షిక మహోత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నామని దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేశామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆలయ పీఠం మ్యాన్స్ నోరు జనరల్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరగనున్న ఈ వార్షికోత్సవంలో ప్రతిరోజు దివ్య బలి పూజా కార్యక్రమంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, లక్షలాదిమంది పాల్గొని ఈ తిరునాళ్ల మహోత్సవాల్లో ప్రజలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పూజలు నిర్వహించుకునేలా ఆలయ కమిటీ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తుందని తెలిపారు.

## తాను చనిపోయినా మరొకరికి కంటిచూపు

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం కాపుగోదాయవలస గ్రామానికి చెందిన పదేళ్ల బాలుడు తాను చనిపోతూ పదుగురికి సాయపడిన సంఘటన ఇది. కాపుగోదాయవలస గ్రామానికి చెందిన వాతాడ చిరంజీవి రోజా రెండో కుమారుడైన యువంత్ బ్రెయిన్ డెడ్‌తో చనిపోయాడు.దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులు తన కొడుకు చనిపోయిన పదుగురికి సాయపడాలని ముందుచూపుతో అవయవ దానం చేసేందుకు సిద్ధమయ్యారు. కళ్లు, గుండె, లివర్‌తో పాటు అన్ని అవయవాలు దానం చేసి శభాష్ అనిపించుకున్నారు.

వార్త

ప్రపంచాన్ని జయించిన వాడికంటే తన మనస్సును జయించినవాడు వీరుడు, ధైర్యవంతుడు.

-థామస్ ఫుల్లర్

# కారుణ్య మరణమూ హక్కే!


ఎంతో కాలం జీవచ్ఛవంలా బతికే కన్నా చనిపోవడమే మేలనుకునే వారికి అనాయాస మరణానికి వీలుంది. అది కూడా జీవితం మీద విరక్తి పొందిన వారి కోసమో, సహచరుల సాంగత్యాన్ని భరించలేని వారికో కాదు. వైద్య కారణాలరీత్యా అచేతన స్థితిలో ఉన్నవారు మాత్రమే ఇలాంటి కారుణ్య మరణం కోసం ప్రభుత్వాలను అభ్యర్థించుకోవచ్చు. అయితే అది అంతతేలికైన విషయం కాదు. రోగులకు 'కారుణ్య మరణం' ప్రసాదించే విధానం తొలిసారి కర్ణాటక రాష్ట్రం ఈమధ్యలో అమల్లోకి తెచ్చింది. ప్రపంచ దేశాల్లో బెల్జియం, నెదర్లాండ్స్, కెనడా, స్విట్జర్లాండ్, లక్సెంబర్గ్, కొలంబియా దేశాల్లో చట్టపరంగా కారుణ్య మరణానికి అనుమతిస్తున్నారు. కొన్నిచోట్ల పరోక్ష మరణానికి అవకాశం ఉంది. వాటికి చాలా నిబంధనలను కూడా అమలు చేస్తున్నారు. భారత దేశంలో కూడా ఈ అంశంపై ఎన్నో వాదోపవాదనలు తర్వాత భారత్‌లో కూడా కొన్ని రాష్ట్రాలు అంగీకరించాయి. కేరళ, గోవా, మహారాష్ట్రలు ఇప్పటికే ముందడుగు వేసినా శ్రీకారం చుట్టలేదు. తాజాగా కర్ణాటక ప్రభుత్వం పటిష్టమైన న్యాయ నిబంధనలతో రంగంలోకి దిగింది. వైద్యపరంగా ఎలాంటి చికిత్సల ఉపశమనం లేదని, మరణమే శరణ్యమని భావించిన సందర్భంలో ప్రభుత్వాలు అంగీకరిస్తాయి. సుదీర్ఘకాల అనారోగ్యం తర్వాత ఎలాంటి ఊరట కలగని పక్షంలో, ఇకపై ఆ అనారోగ్యానికి ఎలాంటి చికిత్సలు లేవని నిర్ధారణ జరిపే పలు వైద్యసమీక్షలు జరగాలి. ఈ విషయంలో 2018లోనూ, 2023లోనూ సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీచేసింది. ప్రభుత్వాలు తగిన చట్టాలు చేసేవరకూ ఇవి అమల్లో వుంటాయని ప్రకటించింది. చావుపుట్టుకల సిద్ధాంతం గురించి చెప్పేవారు ఎవరు ఈ విధానాన్ని అంగీకరించడం అయినప్పటికీ సమస్య చాలా జటిలమైనది కనుక న్యాయనిర్ణయం కూడా ఆ అవసరమైంది. మంచానికే పరిమితమైపోయి రోగులు బాధపడుతూ విపరీతమైన నరకం చూస్తుంటారు. వారికి సేవలందించే ఆత్మీయులకు కూడా వారి వేదన అర్థం చేసుకోలేని పరిస్థితి. వ్యాధి నయమయ్యే అవకాశం లేనే లేదని, వైద్య ఉపకరణాల సాయంతో కోమాలో మంచంపై వెళ్లదీయటం తప్ప బతికి బట్టకట్టేందుకు మరో మార్గంలేదని నిర్ధారణ జరిగినా మరింత యాతన పడుతూ ఉంచడం సరికాదన్నా తరువాతనే కారుణ్య మరణానికి అర్హత ఏర్పడుతుంది. లైంగిక హింసకు గురై కోమాలోకి వెళ్లి చావు బతుకుల మధ్య ముంబైలోని కింగ్ ఎడ్వర్డ్ మెమోరియల్ ఆసుపత్రి బెడ్‌పై కొట్టుమిట్టాడుతూ దాదాపు 42ఏళ్లపాటు జీవచ్ఛవంలా బతికి 2015లో కన్నుమూసిన అరుణా రామచంద్ర శాన్‌భాగ్ కేసు ఉదంతంలో తొలిసారి ఈకారుణ్యమరణం అంశం చర్చనీయాంశమైంది. దశాబ్దాల తరబడి జీవచ్ఛవంలా రోజులు గడుపుతున్న ఆమె దుర్భర ఆరోగ్య పరిస్థితిని గురించి జర్నలిస్టు పింకీ విరాణి 2009లో సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆమె అనాయాస మరణానికి అవసరమైన ఆదేశాలివ్వాలని విరాణి ఉన్నతధర్మాసనాన్ని కోరినా ఆస్పత్రి నర్సులు ఆమెకు సేవలు చేసేందుకు ముందుకు రావడంలో ఆ పిటిషన్ తిరస్కరించింది. ఇలాంటి స్థితికి చేరుకున్న రోగులకారుణ్య మరణానికిచట్టబద్ధతను కల్పించాల్సిన అవసరాన్ని గుర్తించింది. అయితే ఆ తీర్పు అరుణకు పునర్జన్మనిచ్చిందంటూ సేవలుచేస్తున్న నర్సులు ఆమె ప్రశాంతంగా కన్నుమూసేవరకు సేవలు చేశారు. కారుణ్య మరణంపైనే కామన్ కాజ్ దాఖలు చేసిన మరో పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పునిస్తూ 2018లో తొలిసారి మార్గదర్శకాలు రూపొందించింది. ఆ మార్గదర్శకాలను మరింత సరళం చేస్తూ 2023లో మరో తీర్పు వచ్చింది. హుందాగా జీవించే హక్కే కాదు. హుందాగా మరణించటం కూడా రాజ్యాంగంలోని 21వ అధికరణం పరిధిలోకి వస్తుందని ధర్మాసనం తేల్చేసింది. తిరిగి కోలుకునే అవకాశం లేదని, కేవలం వైద్యసాయంతో జీవచ్ఛవాల్లా బతుకీడ్చక తప్పదని గుర్తించిన రోగులకు మాత్రమే ఇది వర్తిస్తుందని ధర్మాసనం తెలిపింది. అలాగే చికిత్స తీసుకునేముందే రోగి ఆప్రక్రియలో ఎదురుకాగల ప్రమాదాన్ని గుర్తించి, ఆ పరిస్థితి ఏర్పడిన పక్షంలో వైద్యాన్ని నిలిపేయటానికి అంగీకారం తెలిపే ముందస్తు డిక్లరేషన్ సంతకం చేయాల్సి వుంటుంది. దానిని బతికి ఉన్నప్పుడు ఇచ్చిన మరణ వాఙ్మూలంగా పరిగణించబడుతోంది. ఒకవేళ అదిరోగి ఇవ్వలేని పక్షంలో వైద్యానికి ముందుఆయన తరఫున కుటుంబంలోని వారు ఎవరైనా ధృవీకరించాలి. ప్రాథమిక స్థాయిలో వైద్యచికిత్సా మండలి బోర్డు తన అభిప్రాయం చెప్పాక, ద్వితీయ స్థాయిలో సెకండరీ బోర్డు మరోసారి పరిశీలించాలి. జిల్లా వైద్యాధికారి ఈ నిర్ణయ ప్రక్రియలో పాలుపంచుకుంటారు. దీన్ని ఫస్ట్ క్లాస్ జ్యుడీషి యల్ మేజిస్ట్రేట్ ధృవీకరించాలి. ఆమోదించిన పక్షంలో ఆ సంగతిని హై కోర్టు రిజిస్ట్రారికి తెలపాలి. ఇలాంటి అంశంలో కుటుంబ సభ్యుల మధ్య ఏకాభిప్రాయం కుదరని సందర్భంలో వారితో విడివిడిగా మాట్లాడి ఏకాభిప్రాయానకు చర్చ జరుగుతుంది. ఆపైన తుది నిర్ణయం తీసుకుంటారు. దాని ఆధారంగానే రోగికి ఆక్సిజన్ మాస్క్, వెంటిలేటర్, ఇతరేతర ప్రాణావసర ఉపకరణాలను ప్రతి ఆసుపత్రిలోనూ ముగ్గురేసి సీనియర్ డాక్టర్లతో రెండుబోర్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఇలాంటి విధానాలలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఆ ప్రక్రియలు దుర్వినియోగమయ్యే అవకాశం ఎప్పుడూ ఉండనే ఉంటాయి. రోగి పరిస్థితులపై నిర్ధారణ చాలా ముఖ్యమైన అంశం. ఆ తర్వాతనే కారుణ్య మరణం సాధ్యమవుతుంది.

స్వానుభవంతో తెలుసుకొనేంత వరకు చాలా సత్యాల అర్థం మనకు తెలిసిరాదు.



జాన్ స్టువర్ట్ మిల్

అధర్మంగా ఆర్జించిన సంపాదనతో ఆచరించిన సత్కర్మలు సత్ఫలితాలనివ్వవు.



ఆస్కార్‌వైల్డ్

# పాలకుల వైఖరిలో మార్పు అవసరం

**ప్రపంచ దేశాలు కూడా అమెరికా మాదిరిగానే పాలకులు, నీతి, నిజాయితీ, పారదర్శక పాలన, చట్టాల అమలపట్ల ,కఠినమైన నియమ నిబంధనలు, ఆశ్రిత పక్ష పాతం లేకుండా పారదర్శక పాలనచేస్తే, ప్రపంచ దేశంలోని ప్రజలు ఎవరు కూడా తమ దేశం నుంచి ఇతర దేశాలకు వలస వెళ్లరు. మేధోసంపత్తిని అంతా కూడా, తమ దేశం కొరకే ఉపయోగిస్తారు. సమస్య అంతా పాలకుల పాలనలో నే ఉన్నది. ఇది గుర్తెరిగి ఆయా దేశాల పాలకులు, తమ దేశం పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తే, ప్రపంచంలోని దేశాలు ఇతర దేశాల మీద ఆధారపడే పరిస్థితి ఉండదు పాలకులలో మార్పు రానంతవరకు, అమెరికా లాంటి దేశాలకు వలసలు ఉంటాయి. ఇది వాస్తవం.**

తరిగోపుల నారాయణస్వామి

నలభై గంటల ప్రయాణంలో పిల్లలకు తప్ప మిగిలిన అందరి చేతులకు బేడీలు, కాళ్లకు సంకెళ్లు వేశారు. కదలడానికి లేదు. టాయ్లెట్కి వెళ్తామన్నా కట్లు విప్పలేదు. పక్కవారితో మాట్లాడటానికీ ఒప్పుకోలేదు. అక్రమ వలసదారులంటూ సైనిక విమానంలో అమెరికా యంత్రాంగం వెనక్కి పంపిన భారతీయులు వెళ్లబోసుకున్న గోడుఇది. వారి దారుణ అనుభవాలకు అద్దం పట్టిన దృశ్యాలు దేశ వ్యాప్తంగా అందరినీ కలచివేస్తున్నాయి. ఆమెరికా ఇంత అమానవీయంగా, అవమానకరంగా వ్యవహరించడమేంటన్న ఆగ్రహావేశాలూ వ్యక్తమవుతున్నాయి. బుధవారం అమృత్‌సర్ నుంచి తిరిగొచ్చిన వారందరూ మెరుగైన ఉపాధికోసం అమెరికా బాటపట్టినవాళ్లే. ఆస్తులు తాకట్టు పెట్టి, అందిన చోటల్లా అప్పులు చేసి ఏజెంట్లకు డబ్బులు ధారపోసి అక్కడికి వెళ్లారు. అలా ఏ దేశంలోకైనా దొడ్డిదారిలో ప్రవేశించడం సమర్థనీయం కాదు. అలాంటి వారిని తిప్పి పంపడంలో కర్కశత్వం ప్రదర్శించడమూ సమంజసం కాదు. యుద్ధ ఖైదీల పట్ల అమానుషంగా వ్యవహరించరాదన్నది నాగరిక ప్రపంచ కట్టుబాటు. అంతమాత్రం మానవత్వం కూడా చూపించని ట్రంప్ సర్కారు పోకడలు గర్హనీయమైనవి! అక్రమ వలసదారులను ఉపేక్షించేది లేదని అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్ హోరెత్తించారు. గద్దెనెక్కిన వెంటనే ఆ మేరకు దూకుడుగా చర్యలకు ఉపక్రమించారు. ఆ క్రమంలో బ్రెజిల్ నుంచి చట్టవిరుద్ధంగా వచ్చిన వారిని బేడీలు, గొలుసులతో సైనిక విమానంలోకి ఎక్కిస్తున్న దృశ్యాలు తీవ్ర దుమారం రేపాయి. అది మానవ హక్కుల ఉల్లంఘనేనంటూ బ్రెజిల్ మండిపడింది. అమెరికా ప్రభుత్వం వివరణ ఇవ్వాలని పట్టుబట్టింది. అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపడంలో ట్రంప్ యంత్రాంగం ప్రవర్తనాతీరును మెక్సికో, కొలంబియా సైతం తప్పుపట్టాయి. అయితే, అమెరికా దురుసుతనంపై భారత ప్రభుత్వం వెంటనే పెదవి విప్పకపోవడం విమర్శలకు తావిచ్చింది. వాస్తవానికి అక్రమ వలసలను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని గత నవంబరులోనే కేంద్రం స్పష్టం చేసింది. అమెరికాలో చట్టవిరుద్ధంగా ఉంటున్న భారతీయులను తిరిగి స్వీకరించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. అలాంటప్పుడు సరైన అనుమతుల్లేకుండా తమ దేశంలో ఉన్నవారిని వెనక్కి పంపడంలో అమెరికా అనాగరిక విధానాలను అనుసరించాల్సిన అగత్యమేంటి? దురహంకార ధోరణులు అగ్రరాజ్య ప్రతిష్ఠను పాతాళానికి దిగలాగుతాయి. ఒకప్పటితో పోలిస్తే అమెరికా వీసా నిబంధనలు కఠినతరం అయ్యాయి. అయినా సరే ఎలాగైనా అక్కడికి చేరాలన్న ఆశతో చాలామంది తప్పుడు మార్గాలను ఎంచుకుంటున్నారు. ప్యూ పరిశోధనకేంద్రం నివేదిక ప్రకారం అమెరికాకు పోటెత్తుతున్న అక్రమ వలసదారుల్లో మెక్సికో, ఎల్సాల్వడోర్ వాసుల తరవాతి స్థానం భారతీయులదే! 2021 నాటికే ఏడు లక్షలకు పైగా భారతీయులు చట్టవిరుద్ధంగా అమెరికాలోకి ప్రవేశించారని అంచనా. దేశ విదేశాల్లో తిష్ఠవేసిన ఏజెంట్లు ఇలాంటి వారి నిమభ్యపెడుతూ లక్షల రూపాయలు దండుకొంటున్నారు. వాళ్లను నమ్మి అక్రమంగా అమెరికాకు పయనమవుతున్న వారెందరో మార్గమధ్యంలో నరకబాధలు అనుభవిస్తున్నారు. తీవ్రప్రతికూల వాతావరణంలో కొండలు, అడవులు, సముద్రాలను దాటే క్రమంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. మూడేళ్ల క్రితం కెనడా, అమెరికా సరిహద్దులో ఒక భారతీయ కుటుంబం అలాగే మంచు సమాధి అయ్యింది. స్థానిక చట్టాలకు వ్యతిరేకంగా డాలర్ల వేటకు బయల్దేరే



వారందరికీ ఈ మేరకు అవగాహన కల్పించాలి. తమ స్వార్థ ప్రయోజనాలకోసం అక్రమ వలసలను ప్రోత్సహిస్తున్న దళారీలను ప్రభుత్వాలు ఎంతమాత్రం ఉపేక్షించకూడదు. ఇక రెండోది గాజా భూభాగాన్ని ఖాళీచేసి అక్కడ నివాసముంటున్న పాలస్తీనీయుల్ని వేరేచోటకు తరలిస్తాడట అమెరికా అధ్యక్షుడు. అలా చేయడానికి అదేమైనా అమెరికా సొంతమా? ఒక సార్వభౌమిక దేశం. ఇజ్రాయెల్ దాడిలో నష్టపోతూ, లక్షలాది మంది అన్యాయంగా నిరాశ్రయులైన దేశం. వీలైతే యుద్ధాన్ని ఆపి, అక్కడి ప్రజలకు సాంత్వన కలిగించాలి. క్షతగాత్రులకు, అమాయక ప్రజలకు మానవతా దృక్పథంతో అందుతున్న సాయాన్ని కూడా అందనివ్వకుండా చేస్తున్న ఇజ్రాయెల్‌కు బుద్ధి చెప్పాలి. అలా చేయకుండా, అక్కడున్న స్థానిక ప్రజలందరినీ కట్టగట్టి ఎక్కడికో పంపించేస్తాననడం దురహంకారం. ఇలాంటి చర్యలవల్ల, ఆలోచనల వల్లనే తీవ్రవాదం, ఫాసిజం లాంటివి పెరిగి ప్రపంచం నష్టపోతుంది. అన్ని దేశాలూ ముక్తకంఠంతో ఖండించాల్సిన వ్యాఖ్యలివి. ఒక దేశపు అధినేత అహంకారం, ఆ దేశంతో పాటు, మిగతా దేశాల్ని కూడా ప్రమాదంలోకి నెట్టేస్తున్నప్పుడు, ఇది తప్పు అని గట్టిగా చెప్పగలగాలి. ఎన్ని దేశాలు స్పందిస్తాయో చూడాలి. నిజానికి వలసవాదం మీద ఆధారపడి అగ్రగామిగా ఏర్పడిన దేశం అమెరికా. కానీ నేటి అధ్యక్షులు ఈ వలస వాదాన్ని వ్యతిరేకించడం ఆశ్చర్యం. ఏ దేశమైనప్పటికీ కూడా, ఆ దేశ నియమ నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా ప్రవేశించడం నేరం. కాకపోతే ఈ విధంగా అవమానీయంగా ఉన్నపలంగా తరలించడం, అతి పురాతన ప్రజాస్వామ్య దేశంగా పేరొందిన అమెరికాకి మంచిది కాదు. ప్రపంచ దేశపు ప్రజలు అందరూ అమెరికాకే ఎందుకు వెళ్లదలచుకున్నారు అనేది ప్రపంచ దేశాలను పరిపాలిస్తున్న అన్ని దేశాల పాలకులు ఆలోచించాలి. భారతదేశాన్ని తీసుకుంటే అమెరికాకు వలస వెళ్లిన జనాభాలో అగ్రగామిగానే ఉన్నది. మరి చెప్పుకోదగిన స్థాయిలో మన దేశం నుంచి ఎందుకు వలస వెళ్లారు అనేది మన దేశాన్ని పాలిస్తున్న పాలకులు ఆలోచించాలి. ముఖ్యంగా అమెరికాకు వలస వెళ్లడానికి కారణాలు అక్కడ ఎక్కువ స్థాయిలో డబ్బులు సంపాదించవచ్చు. ఎంత మేధస్సు ఉంటే అంత ఎక్కువ సంపాదించవచ్చు. ఎంత శ్రమ చేస్తే అంత ఎక్కువ స్థాయిలో డబ్బులు సంపాదించవచ్చు. మెరుగైన సౌకర్యాలను పొందవచ్చు. విలాసవంతమైన జీవితాన్ని గడపవచ్చు. ఇలా రకరకాల భావనలతో భారతదేశంలోని అనేకమంది భావించి అమెరికాకు వలస వెళుతున్నారు. ఇది భారతదేశాన్ని పాలిస్తున్న పాలకులు గమనంలోకి తీసుకొని, వలసలను నివారించవలసిన అవసరం ఉన్నది. భారతదేశంలో కూడా ఉన్నతమైన మేధస్సు కలిగిన సమూహానికి మెరుగైన వేతనాలు ఇవ్వాలి. అలాగే 90శాతం వద్ద ఉండవలసిన సంపద, 10 శాతం వద్ద మాత్రమే ఉన్నది. ఇది భారతదేశాన్ని తీవ్రంగా కలచి వేస్తున్న నిజం. ఈ సంపదను వికేంద్రీకరించాలి. అమెరికా లాంటి దేశంలో అలా ఉండడానికి ఆస్కారంలేదు. అందుకే అక్కడ సంపదలో అంతరాలు పెద్దగా ఉండవు. ఇక న్యాయపరంగా ఆలోచిస్తే, అక్కడ చట్టాలు అందరికీ సమంగా వర్తిస్తాయి. భారతదేశంలో న్యాయంలో పెద్ద స్థాయిలో అంతరాలు ఉన్నాయి. పెద్ద స్థాయిలో పలుకుబడి ఉన్న వ్యక్తులు, ఎంత పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చేసినప్పటికీ వారికి శిక్షలు పడటం లేదు. ఇది ఎంతగా ఆలస్యం అవుతున్నది అంటే జీవితకాల సమయం అని చెప్పవచ్చు. అమెరికాలో అధ్యక్షుని పదవీకాలం అయిన తర్వాత, అతను సామాన్య సమూహంలో కలిసిపోయి జీవనం కొనసాగిస్తారు. భారతదేశం లాంటి దేశంలో అది ఊహకు కూడా సాధ్యం కాని పని. ప్రపంచ దేశాలలో అగ్రగామిగా అమెరికా ఉన్నది అని చెప్పడానికి అనేక కారణాలు చెప్పవచ్చు. ప్రపంచ దేశాలు కూడా అమెరికా మాదిరిగానే పాలకులు, నీతి, నిజాయితీ, పారదర్శక పాలన, చట్టాల అమలపట్ల ,కఠినమైన నియమ నిబంధనలు, ఆశ్రిత పక్ష పాతం లేకుండా పారదర్శక పాలనచేస్తే, ప్రపంచ దేశంలోని ప్రజలు ఎవరు కూడా తమ దేశం నుంచి ఇతర దేశాలకు వలస వెళ్లరు. మేధో సంపత్తిని అంతా కూడా, తమ దేశం కొరకే ఉపయోగిస్తారు. సమస్య అంతా పాలకుల పాలనలో నే ఉన్నది. ఇది గుర్తెరిగి ఆయా దేశాల పాలకులు, తమ దేశం పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తే, ప్రపంచంలోని దేశాలు ఇతర దేశాల మీద ఆధారపడే పరిస్థితి ఉండదు పాలకులలో మార్పు రానంతవరకు, అమెరికా లాంటి దేశాలకు వలసలు ఉంటాయి. ఇది వాస్తవం. ●

# పల్లెల్లో మొదలైన స్థానిక ఎన్నికల సందడి!

ఈదునూరి మహేష్

తెలంగాణ పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి నెలకొంది. స్థానిక ఎన్నికల కోసం ఇంకా నోటిఫికేషన్ విడుదల కాకపోయినా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లన్నీ రాష్ట్ర ప్రభుత్వం చకచకా చేస్తోంది. మరో పక్క రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల్లో సత్తా చాటేందుకు సమాయత్తం అవుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే బీఆర్ఎస్, బీజేపీలను స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి సత్తా చాటాలని చూస్తోంది. టీపీసీసీ చీఫ్ తన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఈ మేరకు దిశానిర్దేశం కూడా చేశారు. పీసీసీ చీఫ్ భాధ్యతల అనంతరం మొదటిసారి ఎన్నికలు కావడంతో స్థానిక ఎన్నికలను ఆయనతోపాటు సిఎం రేవంత్, తదితర మంత్రులు, ఆయా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు సవాల్‌గా స్వీకరిస్తున్న తరుణంలో ప్రతిపక్షాలు సైతం స్థానికపోరులో ఎలాగైనా అధికార పార్టీని చిత్తుచేస్తూ, గ్రామాల్లో ఆయా పార్టీల జెండాలను ఎగిరేసేందుకు తగ్గట్టుగానే పన్నాగాలు పన్నుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని నాయకత్వంపై దృష్టి సారించారు. గ్రామ స్థాయిలో ఆర్థికంగా, సామాజికంగా బలమైన నాయకుడు ఎవరనే విషయంలో సర్వే కూడా చేయిస్తున్నారు. బలమైన నాయకుడు, ప్రజాదరణతోపాటు ఆర్థికంగా బలమైన నేత ఏపార్టీలో ఉన్నా పర్వాలేదనే ఉద్దేశంతో ముందుకెళ్తున్నారు. గెలుపు గుర్రమని భావిస్తే చాలు వారిని తమవైపు లాక్కోవాలనే ఆలోచనతో పావులు కదుపుతున్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పరిస్థితి కొంత దయనీయంగా ఉన్న తమపార్టీ నుంచి ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నవారిని అడ్డుకునే ప్రయత్నంలో విఫలమవుతోంది. పార్టీ మారకుండా అడ్డుకునే స్తోమత లేక చేతులెత్తేస్తోంది. అధికారంలో లేనిపార్టీలో ఉంటే ఐదేళ్లపాటు ఏం చేయలేమని, పదేళ్లు వెనకబడిపోతామనే భావనతో సాధారణ కార్యకర్త కూడా ఆలోచిస్తున్నాడు. ఇది బీఆర్ఎస్‌ను దారుణంగా దెబ్బతీస్తోంది. రాష్ట్రంలో అధికారంలో లేని పార్టీతో ఇంకా కొనసాగితే స్థానిక ఎన్నికల అవకాశాన్ని చేజార్చుకున్నట్లే అవుతుందనే భావనతో ఆశావహులున్నారు. ఇంకా బీఆర్ఎస్‌లోనే కొనసాగితే గ్రామస్థాయిలో అధికారం దక్కకుండా పోతుందనే భావనతో పార్టీలు మారేందుకు జంప్ జిలానీలు ఆలోచిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరితే అవకాశం దక్కితే పోటీ చేయవచ్చని, అదృష్టం బాగుంటేఎన్నికల్లో గెలవొచ్చనే తరహా ఆలోచనలు చేస్తున్నారు. ఒకవేళ పోటీ చేసే అవకాశం రాకపోయినా, పోటీ చేసి గెలవక పోయినా పార్టీలో అభివృద్ధి పనుల కాంట్రాక్టులు, అధికార పార్టీని అడ్డం పెట్టుకుని దందాలు, పైరవీలు, సెటిల్మెంట్లు ఒకటేమిటి అన్నీ చేయవచ్చనే ఆలోచన చేస్తున్నారు. అందుకే చాలా మంది అధికార పార్టీవైపే అడుగులేస్తున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చేవారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే ముందు ఆచితూచి చేర్చుకోవాలని ఉమ్మడిజిల్లా నాయకత్వం అధిష్టానానికి సూచిస్తోంది. స్థానిక ఎన్నికల సమయంలో కొత్తగా చేరినవారితో అప్పటికే పార్టీలో ఉన్న పాతకేడర్‌తో పడకపోతే లాభంకన్నా నష్టమే ఎక్కువగా ఉంటుందన్న అభిప్రాయాన్ని జిల్లా నాయకత్వం అధిష్టానానికి నివేదిస్తుం ది. ఈ సమస్యలన్నీ అధిగమించి ముందుకెళ్లాలనే ఆలోచనతో కాంగ్రెస్‌పార్టీ దూకుడుగా ముందుకెళ్తోంది. స్థానిక ఎన్నికల్లో గతంలో పోటీ ద్విముఖంగా ఉండేది. కానీ, ఇప్పుడున్న పరిస్థితుల్లో మూడు పార్టీలు బలంగానే ఉన్నాయి. దీంతో పోటీ అన్ని చోట్లా త్రిముఖంగా జరిగే అవకాశాలే ఉన్నాయని రాజకీయానుభవం ఉన్న సీనియర్లు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో స్థానికంలో పోటీ చేస్తే ప్రభుత్వ వ్యవస్థలన్నీ సహకరిస్తాయనే నమ్మకం కూడా ఆశా వాహకులకు ఉంది. ఎందుకంటే బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లపాటు ఆశావహులు ప్రతి ఎన్నికల్లో ప్రత్యక్షంగా చూసిన సందర్భాలున్నాయి. ఆ అనుభవాన్ని బట్టి వ్యవస్థల సహకారంపై కూడా నమ్మకం పెట్టుకుంటున్నారు. ●

# ఢిల్లీ గెలుపుతో దక్షిణాదిపై కమలం దృష్టి!

సురేష్ కశ్యప్

దేశ రాజధానిలో కమలం వికసించడంతో ఇక యావత్ భారత దేశంలో కాషాయం అంకురించాలని ముఖ్యంగా దక్షిణ భారత దేశంలో కమలం కల్పవృక్షంగా సుస్థిరస్థానం, 2029నాటికి అధికారపీఠం అధిరోహించి తీరాలని దానికి ఈ ఢిల్లీతీర్పు స్ఫూర్తిగా ప్రతి కార్యకర్త సమాయత్తం కావాలని కమల దళపతులు ఆశిస్తున్నారు. ఈ పీఠంతో బిజెపి స్వీయ సారథ్యంలో 9రాష్ట్రాల్లో, మిత్రపక్షాల కూటమిగా 12రాష్ట్రాల్లో అధికారం చెలాయిస్తోంది. అయితే ఈశాన్య భారతం, మధ్య భారతంలో బిజెపి పతాకం రెపరెపలాడుతున్నా, దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళలో మాత్రం ఉనికి చాటుకోలేకపోతోంది. అందుకే వచ్చే 2029నాటికి ఈ నాలుగు రాష్ట్రాల్లో ఎక్కడో ఒక్క చోటైనా గట్టిగా పట్టుపట్టాలని పీఠం కైవసం చేసుకోవాలని తీవ్రంగా పకడ్బందీగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతోంది. బిజెపికి జాతీయ స్థాయిలో గాట్టిగా పోటీ ఇచ్చే కాంగ్రెస్ అంతర్గత అసమానతల వల్ల బాగా బలహీన పడిపోయిందని ఈ ఢిల్లీ ఎన్నికలు నిరూపించాయి. ఇక స్థానిక పార్టీలలో నెలకొన్న లోపాలు, కొన్ని పాపాలు బిజెపికి బలాన్ని పెంచుతున్నాయి. భాజపాలో చక్రం తిప్పే పెద్దలంతా బలంగాఉన్నారు. ఐనా అక్కడక్కడా ఉన్న అంతరంగిక విభేదాలను బేరసారాలతో బుజ్జగించితమ బరిలోనే గిరిగీసి కూర్చోపెట్టుకున్నారు. అందుకే ఉత్తర భారతానికి ఊతం ఇచ్చే దక్షిణ భారతాన్ని ప్రణాళికా బద్ధంగా పావులు కదుపుతున్నారు. తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులను, ముగ్గురు గవర్నర్లను, 9 మంది ఎం.ఎల్.ఏలను 4 ఎంపిలను వేలాది మంది కార్యకర్తలను సంపాదించుకుంది. ఇక్కడ ఉన్న అధికార పక్షం కాంగ్రెస్‌తో పెద్ద ఇబ్బంది లేదు. కారణం వాళ్ళల్లో వాళ్లకే అనేక లుకలుకలు. ఇక తెలంగాణ సాధించి చరిత్ర సృష్టించిన పదేండ్ల పాటు చక్రం తిప్పిన బిఆర్ఎస్ స్వీయ నిరంకుశత్వం పొరపాట్లతో అధికారానికి దూరమైన కేంద్ర ప్రభుత్వ వలయంలో చిక్కుకుంది. అయినా ప్రజల్లో తిరిగి విశ్వాసాన్ని పొందుతోంది. వచ్చే ఎన్నికల్లో తిరిగి పట్టు సాధించాలంటే భాజపా అండదండ ఉండాలని భావిస్తోంది. అదే నిజమైతే ఇక్కడ బిజెపి మరింత పెరుగుతుంది. అధికారంలో అర్థభా గాన్ని అయినా అందుకుంటుంది. ఇక ఆంధ్రాలో బిజెపి పెద్దగా విస్తరించకపోయినా పొత్తులతో తమ విత్తుమొలకెత్తు కుంది. గతంలో పాలించిన వైఎస్ఆర్‌సిపికి కేంద్రంతో సత్సంబంధాలు ఎంతో జాగ్రత్తగా కొనసాగించినా ఆపార్టీ అధికా రంలోకి వచ్చిన మొదటిరోజు నుండే టిడిపిపై అనుసరించిన తీరు వార్ని గట్టిగా దెబ్బకొట్టింది. ఎన్ని ప్రజాసంక్షేమ పథకాలను తీసుకొచ్చినా అధికారానికి బహుదూరం చేసింది. దానికి తోడు తోడ పుట్టిన సోదరి పోరు, జగన్ అండ్ టీమ్‌ను టెర్మినేటర్ చేసింది. ఈ అవకాశాన్ని మూడు పార్టీలు ముఖ్యంగా టిడిపిఅధినేత రాజకీయాల్లో అపర చాణిక్యుడు చంద్రబాబునాయుడు ఎంతో చతురతతో జనసేనను పక్కనే పెట్టుకుని చాలాచక్కగా చక్రంతిప్పి బిజెపితో బంధాన్ని బలీయం చేసి అఖండ విజయంతో తిరిగి అధికారాన్ని సాధించారు బాబు. పవన్ కళ్యాణ్‌కు ఉప ముఖ్యమంత్రి స్థానం మరి కొంతమందికి మంత్రివర్గంలో స్థానం, భాజపా సభ్యులకు మంత్రివర్గంలో స్థానంకల్పించి తన పీఠానికి గట్టి పట్టు ఉండేలా జట్టుచుట్టుకున్నారు. ఆవిధంగా ఆంధ్రాలో బిజెపి, టిడిపితో, జనసేనతో కలిసిఅధికారంలో భాగమైంది. అయితే అందరూ పైపైకి నవ్వులపువ్వులువిరబూయిస్తున్నా, అంతరంగికంగా అలకలు చురకత్తుల్లా పదునుతో అదను కోసం ఎదురు చూస్తున్నాయి. ఈ ప్రస్థానంలో జనసేనాని అపర ప్రేక్షకాదరణ ఉన్న నటుడు పవన్‌కళ్యాణ్ ప్రధాని మోడీ మనస్సు దోచుకున్నాడు. ప్రధానికి అత్యంతఇష్టులలో పవన్ రెండోమూడో స్థానంలో ఉన్నాడు అనడంలో ఏమాత్రం అతిశయోక్తిలేదు. ఈ బంధాన్ని మరింత బలీయం చేయడంకోసం పవన్ కళ్యాణ్ కుటుంబాన్ని దగ్గరపెట్టుకుంటున్నారు బిజెపిపెద్దలు. ఇప్పటికే ఉత్తరభారతంలో అనేక మంది తెర తారల్ని అమితాబ్, అక్షయ, కంగనా, హేమమాలిని, సైఫ్, సల్మాన్, షారుక్‌ఇలా అనేకమందిని తమదారికి తెచ్చుకున్న బిజెపి దక్షిణాన తమిళనాడులో సూపర్ స్టార్ రజనీకాంత్ రాజకీయ ప్రస్థానం ఆరంభంలోనే తమ అధీనంలోకి ఆహ్వానించారు. కేరళలో సురేష్ గోపికి కేంద్రంలో మంత్రి పదవిఇచ్చారు. ఇకతెలుగు రాష్ట్రాల్లో గతంలోనే తెర తారలతీరు తెన్నులు గమనించి, మోహన్‌బాబు, జూఎన్టీఆర్, నితిన్, ఇలా ఒకళ్లు ఇద్దరితో సంప్రదింపులు జరిపినా ప్రక్కన పెట్టారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ అగ్రజుడు సినీరంగానికి పెద్ద దిక్కుఅయినమెగాస్టార్ చిరంజీవిని తమకు దగ్గర చేర్చుకోవాలని పూర్తిస్థాయిలోచక్రం తిప్పుతున్నారు. చిరంజీవికి రాజ్యసభ సభ్యుడిగా స్థానం కల్పించి కేంద్రమంత్రిగా పదవి కట్టబెట్టాలని లేదా గవర్నర్‌గా నియంచాలని ఆలోచిస్తుందని సమాచారం. అందుకే ప్రధాని మోడీపాల్గొన్న కొన్ని కార్యక్రమాల్లో చిరంజీవి పాల్గొంటున్నారు. ఏదో చేయాలని వచ్చి ప్రజారాజ్యం పెట్టి విఫలమై కాంగ్రెస్‌కు చిక్కి పదవిచేపట్టినా ఆశించిన స్థాయిలో విజయ కేతనం ఎగుర వేయలేదని ఎప్పటినుండో ఆవేదనలో ఉన్న పవన్ తన అన్నను అత్యున్నత స్థానంలో చూడాలన్న కోరిక తీరచవచ్చు. చిరంజీవి రాజకీయాల్లో తిరిగి దేశంలో మరో పెద్దస్థానంలో ఉంటే అది అందరికీ ఆమోదయోగ్యమే. దాదాపు అందరూ ఆయనను అనుసరించేవాళ్ళే. ఇప్పటికే తన మరో అన్న నాగబాబుకు వచ్చేమార్చిలో ఎంఎల్‌సిగా తీసుకొని మంత్రివర్గంలో స్థానం కల్పించడానికి కూటమి ఒప్పుకుంది. అదే జరిగితే జన సేనాని బిజెపి గీసినబరిలో ఉండక తప్ప దు. అలాగే గత మన్ కీబాత్ లో అక్కినేని నాగేశ్వరరావు సినీ రంగానికి చేసిన సేవలను కొనియాడారు మోడీ దానికి కృతజ్ఞతగా నాగార్జున అండ్ ఫ్యామిలీ ప్రధానిని కలిశారు. ఈ దిశగా సినీ రంగాన్ని బిజెపి దగ్గర చేసుకుంటోంది. ●





# ప్రజావాక్కు



## ఆచితూచి పరిశీలించాలి

ముఖ్యమంత్రి ప్రకటించిన ర్యాంకులు వారి వారి పనితీరుని బట్టి అయితే వాటి నిర్ధారణ ఫైల్స్ క్లియరెన్స్ బట్టి నిర్ణయిస్తే కొన్నిసందేహాలకు దారితీసేఅనుమానం కలుగక మానదు. ప్రధానశాఖలైన ఆర్థిక, హోమ్, ఐటి పారిశ్రామిక శాఖలకు చాలా విషయాలలో ఆచితూచి పరిశీలించి వనరుల సేకరణ డిసైషన్ తీసుకోవడం, తరువాత, ఈ శాఖలకు వేరొక శాఖలతో సంబంధం ఉండడం వల్ల ఫైళ్ల మూవ్మెంట్‌లో చాలా సమయం తీసుకొనుట జరుగుతుంది. అందువల్ల ఈ ర్యాంకుల నిర్ణయాలలో కొంత ఆయా శాఖమాత్యులకు సరైన పద్ధతులలో జరిపి ర్యాంకులు పెడితే సమంజసమేమో అనునది విద్యావేత్తలలో, రాజకీయ విశ్లేషకులలో అనుమాన బీజంవచ్చి విమర్శల వెల్లువ రావడానికి అవకాశం వుంది. ప్రభుత్వం ఆలోచించాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## వ్యాపార కేంద్రంగా తెలంగాణ

తమిళనాడు మహారాష్ట్ర లాంటి రాష్ట్రాల పోటీని తట్టుకొని తెలంగాణలో పసుపు బోర్డ్ ఫామ్ చేయడం గొప్ప విషయం. ఆ బోర్డ్ సాధించడంలో సంవత్సరాల పోరాట ఫలితం ఉంది. అంత మాత్రమే కాదు దేశంలో పండే పసుపు ఉత్పత్తిలో 30శాతం తెలంగాణనుండే వస్తున్నది. దేశవ్యాప్తంగా చూసినప్పుడు 70 శాతం పసుపు ఉత్పత్తి మన దేశమే ప్రపంచంలో చేస్తుంది. ఇకపోతే ఈ బోర్డ్ రావడంవల్ల పరిశోధన ఎగుమతులు మద్దతుధర స్థిరీకరణ సాధ్యం అవుతుంది. కొత్తవంగడాలు సృష్టి జరుగుతుంది. దానివల్ల ఉత్పత్తిఉత్పాదకత పెరుగుతుంది. ఉత్తర తెలంగాణ ఒక వ్యాపార కేంద్రంగా తయారు అవుతుంది.

- భారత అవినాష్, జనగామ

## ఆర్థిక మోసాలు

గ్రామాలలో అమాయకులైన ప్రజలను కొంతమంది ఆర్థిక మోసాలు చేస్తున్నారు. మాయమాటలతో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని వేల రూపాయలు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండ మాకు ఉంది అని పనులు చేస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు. అడిగితే దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారు. ఇట్టి సమస్యలపై పోలీస్ స్టేషన్‌లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి.

-కె.రామారావు, నల్గొండజిల్లా

## పల్లెల్లో ఊపందుకోనున్న రాజకీయం

రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించడమే తరువాయి.. ఎన్నికల రంగంలోకి దూకేందుకు స్థానిక నాయకులు సిద్ధంగా ఉన్నారు. సర్పంచ్, ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లో పోటీ చేయాలనే ఔత్సాహికులు తమవ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడిన వెంటనే పల్లెల్లో మళ్లీ రాజకీయం ఊపందుకోనుంది. ఒకవైపు ప్రజల్లో ఉంటూ, వారిసమస్యల పరిష్కారానికి నాయకులు, యువకులు చొరవ చూపుతున్నారు. పంచాయతీ, మండల, జిల్లాపరిషత్ ఎన్నికల్లో పోటీకి యువత ఉత్సహంచూపుతోంది. ముఖ్యంగా మొదట జరిగేసర్పంచ్ ఎన్నికలపై ఎక్కువమంది ఆసక్తి చూపుతున్నారు. ఆయాపార్టీల్లోని నాయకులు, కార్యకర్తలు, ఏపార్టీలో సభ్యత్వంలేని వారుకూడా ఆయాపార్టీలమద్దతు కూడగట్టి పోటీ చేయాలనే ఆసక్తితోఉన్నారు.

-సింగు లక్ష్మీనారాయణ, కాటారం, జయశంకర్ భూపాలపల్లి

## ఎన్నాళ్లీ అజ్ఞానం

నేడు సినిమాలు, టీవీ చానల్స్, యూట్యూబ్ చానల్స్, పత్రికలు, రేడియో మొదలగు ప్రసారసాధనాలన్నీ కూడా ప్రజలను చైతన్యపరచడానికి, ప్రజలలో ఉన్నఅజ్ఞానాన్ని, మూఢనమ్మకాలను తొలగించి సమాజాన్ని ఎంతో ముందుకు నడపడానికి ఉపయోగపడాలి. అయితే దీనికి భిన్నంగా ప్రసార సాధనాలు అన్నీ వ్యవహరిస్తూ జ్యోతిష్యం, రంగురాళ్లు, యంత్రాలు, తాయెత్తులు, మంత్రాలు, తంత్రాలు, పూజలు, వ్రతాలు, ప్రార్థనలు, దొంగ స్వామీజీల గురించి ప్రచారం చేస్తూ అజ్ఞానాన్ని ప్రజల మస్తిష్కాలకు ఇంజెక్షన్‌గా ఇస్తున్నాయి. సమాజాన్ని ఎంతో వెనక్కి నెట్టేస్తున్నాయి. ఇకనైనా ఈ తీరు మారాలి.

-తూలుగు రమణారావు, శ్రీకాకుళంజిల్లా

## తప్పుడు ప్రచారం

సింధూ నాగరికత 8000 సంవత్సరాలు ప్రాచీనమైనదని 2016 లో ఐఐటి ఖరగ్ పూర్‌కి చెందిన డా. అనింద్య సర్కార్ రేడియో కార్బన్ డేటింగ్ పద్ధతి ద్వారా నిరూపించారు. 900 ఏళ్ల వర్షాభావ పరిస్థితుల వలన సింధూ నాగరికత క్షీణించినది. అయితే సింధూ నాగరికత అంతరించి పోలేదు. ప్రజలు పట్టణాలనుండి గ్రామాలకు వలస వెళ్ళారు. సింధూ నాగరికత 5000 సంవత్సరాలు ప్రాచీనమైనదని పాఠ్య పుస్తకాల్లో తప్పుడు సమాచారం ఇస్తున్నారు. ప్రభుత్వం స్పందించి పాఠ్య పుస్తకాల్లో సరైన సమాచారం అందించాలి.

-పుట్లూరి రాం నర్సింహారెడ్డి, తిరుమలగిరి సాగర్, నల్లగొండ జిల్లా

మనవి: ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఒత్తిడికి విద్యార్థులు తలొగ్గకండి..

## సమయపాలనతో ముందుకు సాగాలి

### 'పరీక్షాపే చర్చా' గోష్ఠిలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేందుకు ఏటా ప్రధాన మంత్రినరేంద్రమోడీ నిర్వహించేపరీక్షాపే చర్చా కార్యక్రమం సోమవారం కూడా జరిగింది. ఈ చర్చకు సంబందించిన విడియోను ప్రధాని తన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. ఢిల్లీలోని సుందరవనంలో ఈ పరీక్షాపే చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై వివరించే మోడీ ఈసారి భిన్న రీతిలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ చర్చా గోష్టికోసం 3.15 కోట్లమంది రిజిస్టరుచేసుకోగా వారిలో 19.80 లక్షలమంది టీచర్లు, 5.20 లక్షలమంది తల్లితండ్రులున్నారు. నేరుగా మాత్రం 36 మంది మిగిలినవారంతా వర్చువల్‌గా పాల్గొన్నారు. సుందరవనంలో విద్యార్తులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనుషులమని ఒకదగ్గరే గిరిగీసుకుని ఉండకూడదని సూచించారు. ఒత్తిడిమీదకాకుండాచదువుపై దృష్టిసారించాలని స్టేడియంలో వీక్షకులు కేకలు వేస్తూ కేరితలు కొడుతూ ఎంతగా శబ్దాలుచేస్తున్నా బ్యాటర్‌దృష్టిమాత్రం బంతిపైనా ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైన మాత్రమే దృష్టిపెట్టాలని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ప్రతివిద్యార్థికి భిన్నమైన ప్రతిబ ఉంటుందని, కొంతమంది చదువులోఉందుంటారు. మరికొందరికి డ్రెస్సింగ్‌స్టైల్ ఉంటుందని, విద్యసమగ్ర అభివృద్ధికి ఉద్దేశించిందని విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదన్నారు. తమ అభిరుచులవైపు మళ్లేందుకు విద్యార్థులకు స్వేచ్ఛ అవసరమని పరీక్షలే సర్వస్వం అన్న భావనలో ఉండకూడదన్నారు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదని, వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలని, వారిలో ఉన్న విశిష్టమైన



ప్రతిభను వెలికితీయాని చిన్నారులు టీచర్లకు మోడీ సూచించారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను ప్రధాని ఉదహరిస్తూ సచిన్‌కు చదువుకంటే ఆటలమీదే ఆసక్తి ఎక్కువ ఉండేది. దాన్ని గుర్తించిన ఆతడి తల్లితండ్రులు ఆదిశగా ప్రోత్స హించారని ప్రధాని గుర్తుచేసారు. అన్నింటికంటే సమయపాలన ముఖ్యమని రేపు మీరు ఏంచేయాలనుకుం టున్నారో ఒక కాగితంపై రాసుకోవాలని ఏపనికోసం ఎంత సమయం వెచ్చించాలోకూడా నిర్ణయించుకోవాలన్నారు. ఇష్టమైన సబ్జెక్టుకు ఎక్కువ సమయం ఇష్టంలేనివాటికి తక్కువ కేటాయించకూడదని అందుకు భిన్నంగాపనిచేయాలన్నారు. కష్టమైన పాఠ్యాంశాన్ని ఒక సవాలుగా స్వీకరించాలని సలహా ఇచ్చారు. స్నేహితుల్లోమంచి లక్షణాలు గమనించాలని దానివల్లప్రతిపనిలో సానుకూలతను చూసే అలవాటు పెరుగు తుందన్నారు. ఇక స్నేహితుల కష్టాలను అర్థంచేసుకునేందుకు వారితోమాట్లాడాలన్నారు. కేరళ విద్యార్థి ఆకాంక్ష ప్రధానిమోడీని హిందీలో పలకరించారు. దాంతో ఆశ్చర్యపోయిన ఆయన ఇంత చక్కగా హిందీ ఎలా నేర్చుకున్నావని అడిగారు. నాకు హిందీ అంటే చాలా ఇష్టం నేనొక కవితనుకూడా రాసాననిచదివివినిపించింది. మీరు ప్రధానికాకపోయి ఉంటే ఏమంత్రిత్వశాఖ తీసుకుంటారని ఒక విద్యార్థి మోడీని ప్రశ్నించాడు. అందుకు మోడీ బదులిస్తూ నైపుణ్యాభివృద్ధిశాఖ అంటేనే ఆసక్తి అని బదులిచ్చారు.



# మంచినీళ్లు లేవుగానీ.. సైకిళ్ల కోసం ట్రాక్‌లా?

## మండిపడ్డ సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** సైకిళ్ల కోసం దేశంలో ప్రత్యేకంగా ట్రాక్‌లు ఏర్పాటు చేయాలంటూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ అభ్యర్థనపై కాస్త మండిపడింది. మురికివాడలోని ప్రజలకు తాగేందుకు శుద్ధజలాలు లేవని, అలాంటి సైకిళ్ల కోసం ప్రత్యేక ట్రాక్‌లు కావాలని కోరుకుంటున్నారా అంటూ వ్యాఖ్యానించింది. అనేక రాష్ట్రాల్లో రోడ్లపై సైకిళ్ల కోసం ప్రత్యేక ట్రాక్‌లు ఉన్నాయని దేశవ్యాప్తంగా ఈ సౌకర్యాన్ని కల్పించాలంటూ ఒక వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. దీనిని పరిశీలించిన న్యాయస్థానం ఒకసారి మురికివాడకు వెళ్లి చూడండి. వారి పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోండి. కనీస సౌకర్యాలు ఉన్నాయో లేవో చూడండి. ప్రజలకు ఇళ్లు సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాల వద్ద డబ్బులేదు. తాగేందుకు శుద్ధ జలాలు లేవు. అలాంటి సైకిల్ ట్రాక్‌ల గురించి పగటి కలలు కంటున్నారు అని జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం పిటిషనర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించింది. మనం ఎలాంటి అవసరాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. వాటిపై ఒకసారి పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఉద్దేశాన్ని గుర్తు చేసుకోండి. తాగేందుకు సరైన నీటి సౌకర్యంలేదు. ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి. కానీ మాకు మాత్రం సైకిల్ ట్రాక్‌లు కావాలా? అంటూ సుప్రీం కోర్టు ప్రశ్నించింది.

# శిథిల గాజా అతిపెద్ద రియల్ ఎస్టేట్ సైట్

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**టెల్‌అవీవ్, ఫిబ్రవరి 10:** గాజా అతిపెద్ద రియల్ ఎస్టేట్ సైట్ అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాం శమయ్యాయి. సూపర్ బౌల్ వీక్షించేందుకు వచ్చిన సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'గాజాలోకి ప్రజలను తిరిగి అనుమతించడం అతిపెద్ద తప్పుగా భావిస్తు న్నారు. హమాస్ తిరిగి బలోపేతం కావాలని నేను అనుకోను. గాజాను ఓ పెద్ద రియల్ ఎస్టేట్ సైట్‌గా నేను భావిస్తున్నారు. దానిని అమెరికా స్వాధీనం చేసుకొని.. ఏమాత్రం తొందరలేకుండా.. మెల్లగా అభివృద్ధి చేస్తుంది. అదే సమ యంలో పశ్చిమాసియాలో శాంతిని తీసు కొస్తుంది' అని పేర్కొన్నారు. ఆ శిథిల ప్రదేశాన్ని చదునుచేసి సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఐరాస లెక్కల ప్రకారం ఇజ్రాయెల్ హమాస్‌పై చేపట్టిన యుద్ధం దెబ్బకు దాదాపు 90 శాతం మంది గాజా వాసులు ఇళ్లను వదిలి వెళ్లిపోయారు. వారి గురించి ట్రంప్ ప్రస్తా విస్తూ పాలస్తీనా వాసులకు పశ్చిమాసియాలోని దేశాలు అందమైన ప్రదేశాల్లో ఇళ్లను నిర్మిస్తాయన్నారు.



అమెరికా గాజాను స్వాధీనం చేసుకోవాలనే ఆలో చనను గత వారం తొలిసారి ట్రంప్ బయట పెట్టారు. నాడు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తో కలిసి మాట్లాడుతూ తాము ఆ ప్రదేశాన్ని స్వాధీనం చేసుకొని సుందరతీరంతో ఉన్న ఓ వెకేషన్ ప్రదేశంగా (రివేర) అభివృద్ధి చేస్తామని వ్యాఖ్యానించారు. నాడు నెతన్యాహు కూడా దీనిని ఓ విప్లవాత్మక, సృజనాత్మక ఆలోచనగా అభివర్ణించారు. మరోవైపు హమాస్ మాత్రం ట్రంప్ ఆలోచనలను తీవ్రంగా తప్పుపట్టింది. 'కొనుగోలు చేసి అమ్మడానికి గాజా స్థిరాస్తి కాదు. అది మా పాలస్తీనాలో విడదీయలేని భాగం' అని పేర్కొంది. నాడు ట్రంప్ ప్రకటనతో వెంటనే శ్వేతసౌధం రంగంలోకి దిగి నష్టనివారణ చర్యలు చేపట్టింది. ప్రతినిధి కారోలైన్ లెవెట్టి దీనిపై స్పందిస్తూ ట్రంప్ వ్యాఖ్యల అర్థాన్ని వివరిం చారు. తాత్కాలికంగా మాత్రమే పాలస్తీనీయు లను ఇతర ప్రాంతాలకు మారుస్తామన్నారు. 'మా మిత్రదేశాలైన ఈజిప్ట్, జోర్డాన్‌లు శరణా ర్థులకు ఆశ్రయం ఇస్తాయని ఆశిస్తున్నాను. అప్పుడే వారి ఇళ్లను మేము పునర్నిర్మించగలం. వారిని తాత్కాలికంగా మాత్రమే గాజా నుంచి బయలకు తరలిస్తారు. అలాగని అమెరికా ప్రజల సొమ్మును ఇక్కడ పెట్టుబడిగా పెడతారని అర్థం కాదు. ఈ ప్రాంతంలోని మా భాగస్వాములతో ఆయన ఓ ఒప్పందం చేసుకొంటారు' అని ఆమె వెల్లడించారు. కానీ,ట్రంప్ మళ్లీ గాజాను రియల్ ఎస్టేట్ సైట్‌గా పేర్కొనడం, పాలస్తీనీయులను తిరిగి రానీయమని చెప్పడం గమనార్హం.

# జనగణన జరగకపోవడంతో 14 కోట్ల మందికి నష్టం

## వారికి ఆహార భద్రతా చట్టం ప్రయోజనాలు అందడంలేదు: సోనియాగాంధీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** కేంద్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా జనగణన చేపట్టాలని కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ డిమాండ్ చేశారు. 140 కోట్ల మందికి ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశంతో యుపిఎ హయాంలో తాము జాతీయ ఆహార భద్రతా చట్టం తీసుకొచ్చామని పేర్కొన్నారు. జనగణన జరగకపోవడంవల్ల 14 కోట్ల మంది ప్రజలు జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రయోజనాలు కోల్పోతున్నారని అన్నారు. 2011 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవడం వల్ల ఇలా జరుగుతోందని తెలిపారు. కాబట్టి బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం త్వరగా జనగణన నిర్వహించాలని కోరారు. 2013 సెప్టెంబర్‌లో తాము రూపొందించిన ఎన్ఎఫ్ ఎస్ఎ చట్టం దేశంలోని 140 కోట్లజనాభాకు పోషకాహార భద్రత కల్పించడంలో ఓ మైలు రాయిగా మారిందని అన్నారు. ముఖ్యంగా కొవిడ్ సమయంలో ఈ చట్టం లక్షలాది కుటుంబాల కడుపు నిపించిందని గుర్తుచేశారు. త్వరగా జనగణన చేపట్టడం వల్ల ఎన్ఎఫ్ఎస్ఎ కింద ఎందరో పేద ప్రజలు లబ్ధి పొందుతారని అన్నారు. ప్రజలకు ఆహార భద్రత ప్రత్యేక హక్కు కాదని, ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. రాజ్యసభ సమావేశంలో పాల్గొన్న సోనియా గాంధీ జీరో అవర్‌లో ప్రజల ఆహార భద్రత గురించి ప్రసంగించారు. స్వతంత్ర భారతంలో మొట్టమొదటిసారిగా ఎన్డీఎ పాలనలో దేశంలో జనాభా గణన నాలుగేళ్లకు పైగా ఆలస్య మయిందని సోనియా విమర్శించారు. వాస్త వానికి 2021లోనే జనగణన నాలుగేళ్లకు పైగా ఆలస్యమైందని సోనియా విమర్శించారు. వాస్త వానికి 2021లోనే జనగణన నిర్వహించాల్సి ఉండగా కేంద్ర ప్రభుత్వం దానిని విస్మరించిందని అన్నారు. తిరిగి ఎప్పుడు చేపడతారనే విషయం ఇప్పటివరకు స్పష్టత లేదని అసహనం వ్యక్తం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జాతీయ ఆహార భద్రతా చట్టం దాదాపు 81.35 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందారని సోనియా తెలిపారు. గ్రామీణ జనాభాలో 75 శాతం, పట్టణ జనాభాలో 50 శాతం ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందారన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి వ్యక్తికి నెలకు 5 కిలోల ఆహారధా న్యాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది.



# ఇన్వెస్టర్లకు రూ.6 లక్షలకోట్ల నష్టాలు

## సెన్సెక్స్, నిఫ్టీలకు డొనాల్డ్ ట్రంప్ షాక్




**ముంబయి,ఫిబ్రవరి 10:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సెన్సెక్స్,నిఫ్టీలకు భారీ నష్టాలు ఎదురయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లనుంచి ప్రతికూల సంకేతాలు రావడంతో వరుసగా నాలుగోరోజు కూడా మార్కెట్లు నష్టపోయాయి. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25శాతం సుంకాలు విధిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌చేసిన వ్యాఖ్యలుసెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 700 పాయింట్లునష్టపోయింది. అదేవిధంగా 50 షేర్ నిఫ్టీ కూడా 23,400 దిగువకు చేరింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదయిన కంపెనీల మొత్తం విలువలో సుమారు రూ.6 లక్షలకోట్లు నష్టం వాటిల్లినట్లు అంచనా. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీలతో కలిపి టర్నోవర్ 418 లక్షలకోట్లకు చేరింది. సెన్సెక్స్ ఆదినుంచి నష్టాల్లోనే ప్రారం బించారు. రోజంతా నష్టాల్లో కొనసాగింది. ఇంట్రాడేలో 77,106.89వద్ద కనిష్టంకు చేరింది. చివరికి 548.39 పాయింట్లనష్టంతో 77,311.80 పాయింట్లవద్ద ముగిసింది. నిఫ్టీ 178.35 పాయింట్ల నష్టంతో 23,381.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ ఒకపైసామేర బలపడి 87.49వద్ద ముగిసింది. సెన్సెక్స్ సూచీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, జొమాటో టైటాన్, బజాజ్ ఫైనాన్స్‌షేర్లు నష్టాల్లో ముగిసాయి.కోటక్ మహీంద్ర బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్,ఐసిఐసిఐ,టెక్‌మహీంద్ర షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు బ్యారెల్‌ధర 75.36వద్ద కొనసాగింది. మరోవైపు పసిడిమాత్రం దూసుకుపోతోంది. ఔన్స్ బంగారం 2929.50 డాలర్లవద్దట్రేడింగ్ జరి గింది. మార్కెట్లకు ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఇచ్చిన షాకులే అని తెలుస్తోంది. అమెరికా స్టీల్ అల్యూమినియం దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తామని ట్రంప్‌ప్రకటించారు. ఈ ప్రభావమే మార్కెట్లపై చూపించింది. సుంకాలు విధించేవారిపైసుంకాలు తప్పవని ఆయనచేసిన వ్యాఖ్యలు కూడా నష్టాలకు కీలకం అయ్యాయి. ఇన్వెస్టర్ల అమ్మకాలు జోరుగా కొనసాగాయి.షేర్లు నగదీకరణ కావడంతో అమెరికా డాలర్ బలపడటం, అక్కడి పదేళ్ల బాండ్ల రాబడులు 4.4.శాతంపైనా రిటర్నులు ఇస్తుండటం ఇందుకు కారణం అయింది. దేశీయంగా కూడా కార్పొరేట్‌త్రైమాసిక ఫలితాలు సైతం నిరుత్సాహకరంగా ఉండటంకూడా మార్కెట్ కరెక్షన్‌కు కారణమని విశ్లేషకులు చెపుతున్నారు.



# రూ.88వేలు దాటేసిన 10 గ్రాముల పసిడి

## మరింత పెరుగుతుందన్న బులియన్ అంచనాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** భారత బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగాపెరిగి సరికొత్త రికార్డులు నమోదుచేస్తున్నాయి. దేశరాజధాని ఢిల్లీలో పది గ్రాముల స్వచ్ఛమైన పసిడిధర ఏకంగా రూ.2430 పెరిగి రూ.88,500 వద్ద జీవితకాల గరిష్ఠస్థాయిలునమోదుచేసింది. గత వారం 99.9 స్వచ్ఛత కలిగిన పది గ్రాముల బంగారంధరలు రూ.86,070వద్ద ఉండగా ఒక్కసారిగా రెండువేలరూపాయలవరకూ పెరిగింది. అంతర్జాతీయ పరిణామాలు, డాలరుతో రూపాయి మారకం విలువల్లో క్షీణత వల్లనే ఈ హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నట్లు బులియన్ నిపుణులు చెపుతున్నారు. అంతర్జాతీయ విపణిలో కూడా స్పాట్‌గోల్డ్ ఔన్‌సన బంగారం 2900 డాలర్లు మార్కును దాటింది. అమెరికా దిగుమతిచేసుకునే అల్యూమినియం, స్టీల్‌పై 25శాతం సుంకం విధిస్తామని అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడం పసిడి డిమాండ్ ఒక్కసారిగా ఊపందుకోడానికి కారణమైంది. కమోడిటీ ఎక్స్ఛేంజిలో ఏప్రిల్‌నెల డెలివరీ పసిడి కాంట్రాక్టు రూ.940 పెరిగి రూ.85,828కి చేరింది. వెండిపరంగా కూడా మార్కెట్‌లో కిలో వెండి రూ.97,500కి చేరింది. అంటే సుమారుగా వెయ్యిరూపాయలు పెరిగింది డాలరు పటిష్టంఅయ్యేకొద్దీ ఈ ప్రభావం బులియన్ మార్కెట్‌పై పడుతుందని నిపుణులు అంచనావేస్తున్నారు.

# మహిళకే ఇవ్వాలనుకుంటే..

## ఢిల్లీ సీఎం పదవిపై బిజెపి హైకమాండ్ మల్లగుల్లాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** భారీ మెజార్టీతో అధికార పగ్గాలుచేపట్టబోతున్న బిజెపికి ఢిల్లీ సీఎం అభ్యర్థి ఎంపిక ఇపుడు సవాల్‌గా మారుతోంది. దేశ రాజధాని కావడం, కేంద్ర నాయకులు, మంత్రులు అందరూ ఉండే అత్యున్నతస్తాయి వ్యవస్థలున్న ప్రాంతం కావడంతో మంచి అవగాహన, సీనియర్ ఉండాలన్న డిమాండ్ ఒకవైపు ఉంటేసుష్మస్వరాజ్‌తరహాలోనే ఈసారి కూడా ఢిల్లీక మహిళా సీఎంనే ప్రతిపాదించాలని మరికొంత డిమాండ్ వస్తోంది. ఎమ్మెల్యేలు, హైకమాండ్ కలిసి చర్చలు జరిపిన తర్వాత హైకమాండ్ ఈ నిర్ణయాన్ని ప్రధానిమోడీ, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు నివేదిస్తుంది. అయితే ప్రస్తుతం ప్రధాని విదేశీ పర్యటనలో ఉన్నారు. 13వ తేదీ తర్వాతే ఢిల్లీకి వస్తుండటంతో ఈలోపు అభ్యర్థుల పేర్లతోజాబితాను సిద్ధంచేస్తున్నారు.

# ఊరికిచ్చిన మాట కోసం హస్తినకు కాలవ

**డి.హీరేహాళ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** డి.హీరేహాళ్ ఊరికి ఇచ్చిన మాట కోసం ప్రజలకు ఇచ్చిన హామీ కోసం ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు హస్తినాకు చేరి డిల్లీ తలుపు తట్టారు. తనకున్న పరిచయాలతో గ్రామ సమస్యకు ఓ చక్కటి పరిష్కారం మార్గం చూపడానికి ప్రయత్నిస్తున్నారు. అనంతపురం ఎంపి అంభికా లక్ష్మీనారాయణ, టిడిపి మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాగళ్లి రాజులతో కలిసి సోమవారం ఢిల్లీలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఛైర్మెన్ సంతోష్‌కుమార్‌యాదవ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆయన వెంటనే స్పందిస్తూ బెంగళూరు రీజినల్ ఆఫీస్ అధికారితో ఫోన్‌లో మాట్లాడారని ఎమ్మెల్యే కాలవ వివరించారు. ప్రజల అవసరాల దృష్ట్యా సంబంధిత ప్లై ఓవర్ నిర్మాణం డిజైనింగ్‌లో అవసరమైన మార్పులు చేస్తూ సవరణ నివవేదిక పంపాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజా సమస్యను ఆయన ఎంతో ఆసక్తిగా వినడంతో పాటు వెంటనే చర్యలకు ఆదేశించడం పట్ల ఛైర్మెన్‌కు కాలవ కృతజ్ఞతలు తెలిపారు.

**వివరాల ప్రకారం...** డి.హీరేహాళ్ మండల కేంద్రం మీదుగా వెళ్లే జాతీయ రహదారి అంశంపై గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. బళ్ళారి–బెంగళూరు ప్రధాన నగరాలను కలిపే ఈ మార్గ మధ్యలో బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడుతున్నారు. సిమెంట్ పిల్లర్స్తో ప్లై ఓవర్ లా కాకుండా మట్టితో నిర్మించడం వల్ల గ్రామం రెండు భాగాలుగా విడిపోతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఒకే గ్రామంలో స్థానికులను వేరు చేసినట్లు అవుతుందని, గ్రామానికి కూడా మంచిది కాదంటూ విచారం వ్యక్తపరుసూనత వస్తున్నారు. ఈ వివాదంపై గతంలో పలుమార్లు ప్రత్యక్ష ఆందోళనకు దిగారు. స్థానిక అధికారులు సర్దిచెపుతూ అప్పటికప్పుడు ఆందోళన విరమింప చేస్తూ వచ్చారు. అయితే శాశ్విత పరిష్కారం మాత్రం లభించలేదు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి బలపరుస్తున్న టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సమస్యను ఆ నియోజకవర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల ఎమ్మెల్యే ఆద్వర్యంలో మండల కేంద్రంలో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానికులు మక్కుమ్మడిగా మట్టి బ్రిడ్జి నిర్మాణాన్ని వ్యతిరేకించారు. సిమెంట్ పిల్లర్లతో ప్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యకు తమ స్థాయిలో నిర్ణయం తీసుకోలేమని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు తెలియజేశారు. ఢిల్లీలో అత్యున్నతస్థాయి అధికారులు సవరణ ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. ఈ సమస్యను ఢిల్లీ పెద్దత దృష్టికి తీసుకెళతామని సభకు ఆనాడు కాలవ హామీ ఇచ్చారు. కేంద్రంలో ఎన్డీఏ కూటమి బలపరుస్తున్న పార్టీనే అధికారంలో ఉన్నందున గ్రామస్థులు కల నెరవేరవచ్చని ఆశాభావం వ్యక్తపరించారు. గ్రామస్థుల కోరిక మేరకు ఎమ్మెల్యే నేడు ఢిల్లీ వెళ్లడంతో పాటు సానుకూలం నిర్ణయంతో త్వరలో తమ ఆశయం ఫలించవచ్చని స్థానికులు విశ్వాసం వ్యక్త పరుస్తున్నారు.



ఎన్‌హెచ్ఏ ఛైర్మెన్ సంతోష్‌కుమార్ యాదవ్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కాలవ, ఎంపి అంభిక

**కృతజ్ఞతలు తెలిపిన నాయకులు.** ఎమ్మెల్యే, ఎంపి ఎన్‌హెచ్ఏ 150ఏ ప్లై ఓవర్ అండర్‌పాస్‌ను ప్రజల కోరిక మేరకు మంజూరు చేయించినందుకు డి.హీరేహాళ్ గ్రామ ప్రజలు, కర్ణాటకలోని 20 గ్రామాలకు చెందిన ప్రజల తరుపున ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్, తెదేపా మండల కన్వీనర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ఢిల్లీలో ఎన్‌హెచ్ఏ ఛైర్మెన్‌ను కలిసి తిరిగి అండర్‌పాస్‌కు రీ ఎస్టిమేషన్‌తో పనులు పూర్తి చేయాలని కోరడంతో ఆయన స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ఆయనకు కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు.

# డొనాల్డ్ ట్రంప్ బాటలోనే యునైటెడ్ కింగ్‌డమ్

## అక్రమంగా పనిచేస్తున్న 600 మంది అరెస్టు



**లండన్, ఫిబ్రవరి 10:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చీరాగానే అక్రమ వలస దారులపై ఉక్కుపాదం మోపారు. చట్టవ్యతిరేకంగా అగ్రరాజ్యంలోకి ప్రవేశించిన వారిని నిర్బంధించడమే కాక.. కొంతమందిని సైనిక విమానాలు ఏర్పాటు చేసి మరీ స్వదేశాలకు తిప్పి పంపారు. తాజాగా యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె) కూడా ట్రంప్ బాటలోనే నడుస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమంగా తమ దేశంలోకి ప్రవేశించి ఉపాధి పొందుతున్న 600 మందికిపైగా వలసదారులను అరెస్టు చేసింది. దీనిపై తాజాగా దేశ ప్రధాని కీర్ స్టార్మర్ కూడా స్పందించారు. అక్రమ వలసలకు ముగింపు పలుకుతామన్నారు. 'యుకెలో అక్రమ వలసలు పెరిగాయి. చాలా మంది అక్రమంగా ఇక్కడ పని చేస్తున్నారు. ఈ చట్టవ్యతిరేక వలసలను ముగిస్తాం' అని ప్రధాని స్టార్మర్ తన 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేశారు. వాస్తవానికి గతేడాది జూలైలో బ్రిటన్ లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచే కీర్ స్టార్మర్ ప్రభుత్వం సరిహద్దు భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలోనే ఈ యేడాది జనవరిలో ఇమ్మిగ్రేషన్ విభాగం అధికారులు వందల మంది అక్రమ వర్కర్లను అరెస్టు చేశారు. వీరంతా చట్టవ్యతిరేకంగా యుకెలోకి అడుగుపెట్టి బార్‌లు, రెస్టారెంట్లు, కార్ వాషింగ్ కేంద్రాలు,ఇతర స్టోర్లలో పని చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దాదాపు828ప్రాంగణాల్లో తనిఖీలు చేపట్టి 609 మందిని అరెస్టు చేశారు. గతేడాది జూలై నుంచి ఇప్పటి వరకు దాదాపు 4 వేల మంది అక్రమ వర్కర్లను అరెస్టు చేసినట్లు యుకె హోంశాఖ గణాంకాలు పేర్కొన్నాయి. ఉద్యోగాల ఆశ జూపి వీరిని కొన్ని క్రిమినల్ గ్యాంగ్‌లు ప్రమాదకర మార్గాల్లో యుకెకు తీసుకొచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. కొందరైతే ఇంగ్లీష్ ఛానల్‌కు ఈదుకుంటూ దేశంలోకి వచ్చినట్లు తనిఖీల్లో బయటపడిందన్నారు. వీరిని స్వదేశాలకు తిప్పి పంపే విషయమై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కాగా అక్రమ వలసదారుల అడ్డగింత, సరిహద్దు రక్షణ, శరణార్థులకు సంబంధించిన బిల్లుపై యుకె పార్లమెంట్‌లో చర్చ జరగనుంది.

# బంగ్లాదేశ్‌లో ఇంకా 'డెవిల్ హంట్': 1,300 మంది అరెస్టు



**ఢాకా, ఫిబ్రవరి 10:** బంగ్లాదేశ్‌లో యూనస్ సర్కారు ఆపరేషన్ డెవిల్ హంట్ పేరిట దాడులు చేపడుతోంది. మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన అవామీలీగ్ పార్టీ గుర్తులు, ఆస్తులను లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు జరుగుతున్నాయి. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు కావొస్తున్న నేపథ్యంలో దేశంలో అస్థిరతను సృష్టించేవారిని ఏరివేస్తామని బంగ్లాలోని తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలోనే ఆర్మీ, పోలీసులు, ప్రత్యేక భద్రతా యూనిట్లు కలిసి ఈ ఆపరేషన్‌లో పాల్గొం టున్నాయి. ఇప్పటివరకు 1,300 మందిని అరెస్టు చేశాయి. ఇటీవల షేక్ హసీనా కుటుంబ భవనాలపై కొందరు దాడులుచేసి ధ్వంసం చేశారు. బంగబంధు షేక్ ముజిబుర్ రహ్మాన్ స్మారక భవనంపై దాడికి పాల్పడ్డారు. దాంతో భవనం పూర్తిగా దెబ్బతిని మ్యూజియం కూడా ధ్వంసమైంది. ఈ నేపథ్యంలో ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహమ్మద్ యూనస్ కూడా విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఓ మంత్రిపై దాడికి ఈ గ్యాంగ్‌లే కారణమని సమాచారం. ఆపరేషన్ డెవిల్ హంట్‌ను గాజీపుర్‌లో మొదలుపెట్టి దేశం మొత్తం అమలుచేస్తామని హోం మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రజల భద్రతలో భాగంగానే దీనిని అమలు చేస్తున్నట్లు వెల్లడించింది.

బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటు చేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా.. భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదయ్యాయి.

# తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి
## ఆఖరి రోజు 29 అభ్యర్థులు 48 నామినేషన్ పత్రాలు దాఖలు

- మొత్తంగా 49 అభ్యర్థులు 72 నామినేషన్ పత్రాలు దాఖలు
- సోమవారంతో ముగిసిన నామినేషన్ల గడువు, 11న పరిశీలన, 13న ఉపసంహరణ
- అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



**ప్రభాతవార్త ఏలూరు :** తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఆఖరి రోజు 29 మంది అభ్యర్థులకు చెందిన 48 నామినేషన్లు దాఖలయ్యాయి. సంబంధిత అభ్యర్థులు సోమవారం కలెక్టరేట్లో రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ క్రమంలో అభ్యర్థుల చేత రిటర్నింగ్ అధికారి ప్రమాణం చేయించారు. ఫిబ్రవరి 03వ తేదీన నోటిఫికేషన్ వెలువడగా, 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది. సోమవారం తాజాగా 29 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఆఖరి రోజు దాఖలైన 48 నామినేషన్లతో కలిపి ఇప్పటి వరకు 49 మంది అభ్యర్థులకు చెందిన 72 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ 11న, ఉప సంహరణ 13న ఉంటుంది. పరిశీలన, ఉపసంహరణ పూర్తయిన తర్వాత బరిలో ఎంత మంది నిలుస్తారన్నది తేలుతుంది. దాని తర్వాత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు గుర్తుల కేటాయింపు, ఇతర ప్రక్రియలు కొనసాగుతాయి. ఎమ్మెల్సీ నోటిఫికేషన్ వెలువడిన రోజు నుంచి నామినేషన్ల గడువు ముగిసే వరకు మొత్తం ప్రక్రియను ఆర్వో ఆదేశాల మేరకు ఏఆర్వో, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు పర్యవేక్షించారు. ఎన్నికల సెల్ అధికారులు ఇతర సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేశారు. అభ్యర్థులకు పూర్తి సహాయ, సహకారాలు అందజేశారు. టిడిపి తరపున వీరభక్తులు రాజశేఖర్ తమ నామినేషన్ దాఖలు చేశారు. వీరితోపాటు కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ,రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# కూటమి కళకళ





రాజశేఖర్ నామినేషన్ కి తరలివచ్చిన నేతలు
ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూటమి బలపరిచిన పేరాబత్తుల రాజశేఖర్ నామినేషన్ కు కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు నాదెండ్ల మనోహర్ రాష్ట్ర అధ్యక్షులు పళ్ళ శ్రీనివాస్ మంత్రులు వాసంశెట్టి శ్రీనివాస్ కందుల దుర్గేష్ జిల్లా నాయకులు ఎమ్మెల్యేలు భారీగా తరలివచ్చారు.
బ్యూరో రిపోర్ట్ ప్రభాతవార్త





# అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్ట్



**ఏలూరు క్రైమ్, ఫిబ్రవరి 10,ప్రభాత వార్త :** ఖరుదు కట్టిన అంతర్ రాష్ట్ర ఇద్దరు దొంగల అరెస్ట్ వారి వద్ద నుండి 13 కి .లో వెండి, బంగారం 251 ట 1/4 కె.జి ఊ గ్రాములు మరియు ఒక మోటర్ సైకిల్ వాటి యొక్క విలువ రూ. 23 లక్షల ఆస్తి స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు మరియు పరిసర ప్రాంతాలలో ఇటీవల జరిగిన దొంగతనాల కేసుల్లో నిందితులను గుర్తించి, వారి వద్ద నుండి 251 గ్రాముల బంగారు ఆభరణాలు, 13 కిలోల వెండి వస్తువులు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. ఎస్ పి డి ఓ డి . శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో, సీఐ లు వి . కోటేశ్వరరావు, పి . కృష్ణ, సి హెచ్ . రాజశేఖర్, ఎస్ ఐ కె . ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మరియు నేరాలు జరిగిన ఆధారాలును బట్టి సిసిఎస్ సిఐ సిహెచ్ రాజశేకర్ మరియు కైకలూరు టౌన్ సిఐ కృష్ణ నిందితులను గుర్తించి, హనుమాన్ నగర్ బ్రిడ్జి వద్ద అదుపులోకి తీసుకున్నారు. ముద్దాయి ల విచారణలో కొత్తూరు ఇందిరమ్మ కాలనీలో మరొక ముగ్గురిని అరెస్ట్ చేసి, వారి వద్ద దొంగిలించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయి ల వివరాలు : వెంపల చంటి (33) భీమవరం, పశ్చిమ గోదావరి 105 కేసులు (ఆంధ్ర), 6 కేసులు (తెలంగాణ) కోసూరి శ్రీనివాసరావు (58) హైదరాబాదు 20 కేసులు (ఆంధ్ర, తెలంగాణ) రిసీవర్లు యొక్క వివరములు సాకా మార్రాజు ఏ ప్రకాష్ (43) భీమవరం పోతుల అమ్మిరాజు (32) భీమవరం 5.గోగులమండ సాల్మన్ రాజు (41) భీమవరం

**ముద్దాయిలు నేరం చేస్తే విధానం**

వెంపల చంటి, కోసూరి శ్రీనివాసరావు కలిసి బైక్పై వెళ్లి రాత్రి తాళం వేసిన ఇళ్లు గుర్తించి, ఇనుప రాడ్తో తాళాలు పగలగొట్టి దొంగతనం చేసేవారు. చోరీ చేసిన ఆభరణాలను



ఇతర ముగ్గురికి ఇచ్చి అమ్మడం, తాకట్టు పెట్టడం ద్వారా డబ్బును పంచుకునేవారు. దొంగిలించబడిన ఆస్తి బంగారం 182 గ్రాములు (69.5 గ్రాములు DRU గోల్డ్ , ముత్తూట్ ఫైనాన్స్లో తాకట్టు) వెండి 13.1 కిలోలు మోటార్ సైకిల్ 1 గతంలో పోలీస్ ఉన్నతాధికారులు ఇళ్ళళ్ళలో కూడా నేరాలు చేసిన చరిత్ర ఉందని తెలియజేశారు.ఈ ముద్దాయి లపై ఏలూరు, కాకినాడ, గుంటూరు, భీమవరం, హైదరాబాదు, ఖమ్మం సహా వివిధ పోలీస్ స్టేషన్లలో సుమారు 16 కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు ఏలూరు సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఎస్సైలు వెంకట్ కుమార్ శ్రీనివాస్ ప్రసాద్ ఏఎస్ఐ పూర్ణచంద్రరావు, రాజ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ ఓం ప్రకాష్ మరియు సిబ్బంది పాల్గున్నారు.

## గత ఐదేళ్లలో ఏపీలో రూ. 3707.43 కోట్లు సిఎస్ఆర్ నిధులు ఖర్చు



ఏలూరు టౌన్ , ఫిబ్రవరి 10, ప్రభాత వార్త :ఏపీలో ప్రత్యేకించి ఏలూరు జిల్లాలో గత ఐదేళ్లలో రిజిస్టర్ చేసుకుని ప్రస్తుతం పని చేస్తున్న కంపెనీలు ఖర్చు చేసిన సిఎస్ఆర్ నిధుల వివరాలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంట్ లో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఏలూరు జిల్లాతో సహా ఏపీలో మొత్తం 15,635 కంపెనీలు పనిచేస్తున్నాయని, 2018-19 నుండి 2022- 23 ఆర్థిక సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్లో రూ.3707.43 కోట్లు సిఎస్ఆర్ నిధులు ఖర్చు చేసినట్లు కేంద్రమంత్రి బదులిచ్చారు. మొత్తం 25 విభాగాలకు ఈ నిధులు కేటాయించగా, వాటిలో విద్యారంగానికి రూ.734.68 కోట్లు, ఆరోగ్య రంగానికి రూ.1050.49 కోట్లు, జీవనోపాధి మెరుగుదలకు రూ. 237.43 కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.706.47 కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్రమంత్రి తెలిపారు.

## కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్



**జంగారెడ్డిగూడెం,ప్రభాత వార్త :** పార్టీ పిలుపును అందుకొని ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖరం నామినేషన్ పర్వానికి తరలివచ్చిన చింతలపూడి నియోజకవర్గంలోని నాలుగు మండలాల కూటమి నాయకులకు కార్యకర్తలకు చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ కృతజ్ఞతలు తెలియ చేశారు. కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయాన్ని కాంక్షిస్తూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున కార్లలో తరలివచ్చిన నాలుగు మండలాల నుండి అశేషంగా కూటమి నాయకులు, కార్యకర్తల వంగూరు అడ్డరోడ్డు వద్ద భారీ ర్యాలీగా చేరుకుని మద్దతు తెలిపిన కూటమి సభ్యులందరికి సొంగ రోషన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# నూజివీడు డివిజన్ లో జోరుగా జూదాలు
## - 3 ముక్కలు 6 కోడిపుంజులు గా కొనసాగుతున్న పేకాట కోడిపందాలు

**నూజివీడు, ఫిబ్రవరి10 ప్రభాతవార్త:** నూజివీడు డివిజన్లో జోరుగా కోడిపందాలు, పేకాట కొనసాగుతున్నాయి. గత సంక్రాంతి నుంచి ఇవి కొనసాగుతూనే ఉన్నాయి. ముసునూరు, నూజివీడు, ఆగిరిపల్లి, చాట్రాయి, లింగపాలెం, చింతలపూడి, దెందులూరు, ఏలూరు రూరల్, పెదవేగి మండలాలలో జూదాలు జోరుగా జరుగుతున్నాయి. లక్షలాది రూపాయలు జూదాలలో చేతులు మారుతున్నాయి. పామాయిల్, మామిడి, జామాయిల్ తోటలలో నిర్వహిస్తున్నారు. కొన్ని గ్రామాలలో జూదరులకు సమాచారం ఇచ్చేందుకు ప్రత్యేక మనుషులను ఏర్పాటు చేసుకున్నారు. కొంతమంది నాటు కోళ్ల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా పందెం పుంజులను పెంచుతున్నారు. వారి కోడి పుంజులు అమ్ముడు పోయేందుకు వారే కోడిపందాలు కూడా ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కొక్క కోడిపుంజు ధర. రూ. 5 వేల నుంచి రూ. లక్షల్లో విక్రయిస్తున్నారు. కొంతమంది జిల్లా సరిహద్దు ప్రాంతాలలో జూధాలు నిర్వహించడం వలన పోలీస్ అధికారులను పక్కదావ పట్టిస్తున్నారు. ముసునూరు మండలం రమణక్కపేట గ్రామ పరిధిలో ను, ఎన్టీఆర్ జిల్లా కొండ పర్వ గ్రామాల మధ్యలో భారీగా జూధాలు నిర్వహిస్తున్నారు. ఆగిరిపల్లి మండలం తోటపల్లి, ఈదర, అడవినెక్కలం విజయవాడ పట్టణానికి సమీపంలో ఉండటం వలన ఆ వైపు నుంచి కూడా జూదరులు వస్తున్నారు. ఇటీవల ముసునూరు మండలం లోపూడి గ్రామంలో చింతలపూడి, చాట్రాయి, లింగపాలెం, పరిసర ప్రాంతాల నుంచి వచ్చి భారీగా కోడిపందాలు నిర్వహించారు. పోలీసులకు సమాచారం రాగా సంఘటన ప్రదేశానికి వెళ్లి దాడులు నిర్వహించారు. రూ. 42 వేలు నగదు, 12 కోడి పుంజులు, 40 బైక్ ల ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇదే విధంగా పలు గ్రామాల్లో పేకాట, కోడిపందాలు జోరుగా జరుగుతున్నప్పటికీ పోలీసులు మాత్రం దాడులు చేస్తున్నారని ప్రచారం జరుగుతుంది. కొంతమంది జూదాలను వృత్తిగా చేసుకుని మొబైల్ కోడిపందాలు, పేకాటలు నిర్వహిస్తున్నారు. ఈ విధానంలో బేరా సారాలన్నీ ఫోనులోనే జరిగిపోతాయి. ప్రదేశం ఎక్కడ అనేది ఒక గంట ముందు మాత్రమే తెలియపరచుకుని జూదాలు నిర్వహించుకుంటున్నారు. కొంతమంది పోలీసు సిబ్బందికి జూదరులు బహుమతులు రూపంలో నజరాణాలు సమర్పిస్తున్నట్లు తెలుస్తుంది. జూదాలలో నష్టపోయిన వ్యక్తులు ఇంటికి వచ్చిన తర్వాత కుటుంబ సభ్యులను హింసించడం, మరికొన్ని సందర్భాలలో అధికంగా మద్యం సేవించి మరల జూదానికి వెళ్లడానికి డబ్బులు దొరకకపోవడంతో అధిక వడ్డీలకు సైతం అప్పులు చేస్తున్నారు. అవి కూడా దొరకకపోతే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ విధంగా సమాజంలో ఎన్నో కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి. పందెం పుంజులు కూడా పెంచకుండా ప్రభుత్వం చట్టప్రకారం కొన్ని ఆంక్షలు విధించాలనీ పలువురు కోరుతున్నారు.

## బాధిత ప్రజల సమస్యలు సత్వర పరిష్కారంకు ఎస్.పి. నయీామ్ అస్మి దృష్టి



భీమవరం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :వివిధ రకాల సమస్యలతో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయమునకు వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ అద్నాన్ నయీం అస్మి స్వీకరించి సమస్యలను విని, స్పందించి, సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి తగిన పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్టు

## -రూ. 13.93 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం
## -వివరాలు వెల్లడించిన తాడేపల్లిగూడెం డీఎస్పీ విశ్వన్యాద్

**తణుకు, ఫిబ్రవరి 10(ప్రభాతవార్త):** జిల్లాలలోని పలు పోలీసు స్టేషన్ల పరిధిలోని చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు తాడేపల్లిగూడెం డీఎస్పీ డి.విశ్వన్యాద్ తెలిపారు. నిందితుల వద్ద రూ. 13.93 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు సోమవారం తణుకు రూరల్ పోలీసు స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ విశ్వన్యాద్ వివరాలు వెల్లడించారు. తణుకు మండలం వీరభద్రపురం గ్రామానికి చెందిన మల్లిపూడి సుధీర్ అనే నాని, పల్లేటి రాజేష్లు చోరీలకు పాల్పడుతున్నట్లు వచ్చిన సమాచారంతో నిఘా పెట్టారు. వ్యసనాలకు బానిసలైన వీరు మోటారు సైకిళ్లు చోరీకు పాల్పడుతుండటంతోపాటు చైన్ స్నాచింగ్లకు పాల్పడుతున్నట్లు చెప్పారు. వీరిని సోమవారం అదుపులోకి తీసుకుని మొత్త 10 కేసుల్లో నిందితుల వద్ద 144 గ్రాముల బంగారు ఆభరణాలతోపాటు మూడు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ రూ. 13.93 లక్షలు ఉంటుందని వివరించారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో ప్రతిభ కనబరచిన సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.



## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖరం నామినేషన్ పర్వానికి తరలివచ్చిన జనసంద్రం

చింతలపూడి ప్రభాత వార్త: కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ పర్వానికి చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ నేతృత్వంలో 200 పైగా వాహనాలలో వేలాదిమంది కూటమిపార్టీల నేతలు, కార్యకర్తలు మద్దతుగా తరలివచ్చారు సోమవారం ఏలూరులో నామినేషన్ వేయబోతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం విజయాన్ని కాంక్షిస్తూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున కార్లలో తరలివచ్చిన నేతలతో చింతలపూడి-ఏలూరు రోడ్డు కిక్కిరిసిపోయింది. కిలోమీటర్ల కొద్ది సాగిన కార్ల కాన్వాయ్ ఆకర్షణీయంగా నిలిచింది నాలుగు మండలాల నుండి అశేషంగా తరలివచ్చిన కూటమి నాయకులు, కార్యకర్తలు వంగూరు అడ్డరోడ్డు వద్ద నుండి భారీ ర్యాలీగా బయలుదేరి జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు అక్కడనుండి ప్రదర్శనగా వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులతో ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు.పార్టీ



ఆదేశాల మేరకు సమాచారాన్ని అందుకొని పెద్ద ఎత్తున తరలి వచ్చిన కేడర్ ను ఎమ్మెల్యే రోషన్ కుమార్ అభినందించారు

# రోగనిరోధకశక్తి పెరగాలంటే నులిపురుగు నివారణ మాత్రలు వేసుకోవాలి
## జె.సి. రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకుని రక్తహీనతకు దూరము కావాలని,తద్వారా రోగ నిరోధక శక్తి మెరుగు పడుతుందని,పోషకాహార వినియోగాన్ని పెంచుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిఅన్నారు.జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక బాలికొన్నత పాఠశాలలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కార్యక్రమమును ప్రారంభించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థుతో బెంచి పై కలిసి కూర్చుని ఆప్యాయంగా పలకరించారు. విద్యార్థులు అందరితో ఒకేసారి నులి పురుగుల నివారణ మాత్రలను వేసుకునేలా ఉత్తేజపరిచి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు బయట అమ్మే పానీ పూరీలు, నూడిల్స్, వివిధ రకాల తినుబండారాలను అస్సలు తిన కూడదు సూచించారు. వీలైనంత ఎక్కువగా ఇంటి వద్ద అమ్మ చేసిన వంటకాలనీ తినాలని అన్నారు. నులిపురుగులు ప్రమాదకరమైనవని అన్నారు. వీటివల్ల రక్తహీనతతో పాటు అనేక రకముల ఆనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. 19 సంవత్సరములు వయసులోపు కలిగిన పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రను వేసుకుని ఆరోగ్యంగా ఉండాలి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సంవత్సరంలో రెండుసార్లు ఫిబ్రవరి, ఆగస్టు నెలలో ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పారు. ఎక్కువగా ఆడపిల్లలు రక్తహీనతతో బాధపడుతూ ఉంటారని అన్నారు.



రక్తహీనత వలన చదువుపై ఏకాగ్రత చూపలేరని, ఆటలలో కూడా చురుకుగా ఉండలేరని అన్నారు.

## డాక్టర్ టీ నరసింహారాజుకు బంగారు నంది అవార్డు పురస్కారం

మొగల్తూరు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త. రిపోర్టర్. ఈనెల 9వ తేదీన హైదరాబాదు చిక్కడపల్లి సభ వేదిక లో జరిగిన జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవ సంస్థ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణం చెందిన టి ఎన్ ఆర్ ఫిజియోథెరపీ వైద్యుడు పి నరసింహారాజుకు జాతీయ బంగారు నంది అవార్డు ఫిజియోథెరపీ. ఆక్యుపంచర్. వైద్య సేవలు సేవా కార్యక్రమాలు ప్రతిభను గుర్తించి తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవ సంస్థ ద్వారా బంగారు నంది అవార్డు పరిష్కారం దక్కించుకున్నారు. ఈ సంస్థ సీఈఓ యువ రత్నం. కన్వీనర్ ధన సి ఉషారాణి హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ జగదీశ్వరరావు. వైద్యరత్న డాక్టర్ డి శ్రీనివాసరావు డాక్టర్ ఎం సామేలు డాక్టర్ రాజబాబు



చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు జాతి అవార్డు నియమితులైన ఆయనకు బంధువులు స్నేహితులు శ్రేయోభిలాషులు సేవా సంస్థ ప్రతినిధులు అభినందనలు తెలిపారు

# ఎమ్మెల్సీ నామినేషన్లో తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ

**తణుకు, ఫిబ్రవరి 10(ప్రభాతవార్త):** ఉమ్మడి తూర్పు , పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధికం మెజార్టీతో గెలిపించాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం ఏలూరులో జరిగిన ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ కార్యక్రమానికి తణుకు నియోజకవర్గం నుండి రాధాకృష్ణ పిలుపు మేరకు పెద్ద ఎత్తున టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ర్యాలిగా బయలుదేరి వెళ్లారు. ఈ సంధర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఓటర్లుగా నమోద్కైన యువత నూటికి నూరు శాతం కూటమి అభ్యర్థికి ఓటు వేసే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. గడిచిన ఏడు నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని, రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగించాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అభివృద్ధి అనేది డబుల్ ఇంజిన్ సర్కార్ అంటారనీ అయితే ఏపీలో అభివృద్ధి మాత్రం ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం తొలి సంతకం మెగా డీఎస్సీపైనే చేశామన్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అనంతరం మెగా డీఎస్సీ అమలు చేయబోతున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి



పవన్కళ్యాణ్ పనిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం డీఎస్సీ ఇవ్వకుండా నిరుద్యోగులను దగా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి రామానాయుడు దృష్టికి జిన్నూరు సమస్యలు

**పోడూరు, ఫిబ్రవరి 10,ప్రభాత వార్త :** పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులు సోమవారం రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఆయనకు వినతి పత్రాలను అందజేశారు. నరసాపురం - నిడదవోలు కాలవపై జిన్నూరు వద్ద గత 12 ఏళ్ల క్రితం చేపట్టిన వంతెన నిర్మాణం పనులు మధ్యలోనే నిలిచిపోయాయని దీంతో శిథిలావస్థలో ఉన్న పురాతనమైన పాత ఇరుకుగా ఉన్న వంతెనంపైనే భయభ్రాంతులు చెందుతూ ప్రయాణిస్తున్నామని మంత్రికి అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. పాలకొల్లుకు సమీపంలో రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న జిన్నూరు నుంచి పాలకొల్లుకు నిత్యం వందల కొద్ది వాహనాలు, స్కూల్ బస్సులు వెళ్తాయని, అలాగే వంతెనంపై నుంచి స్కూలు విద్యార్థులు, గ్రామ ప్రజలు ప్రయాణిస్తూ నిత్యం రద్దీగా ఉంటుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. శిథిలావస్థలో ఉన్న వంతెన స్థానంలో దాని పక్కనే కొత్త వంతెనం నిర్మాణ పనులు చేపట్టారని పనులు పూర్తి చేయకుండా మధ్యలోనే నిలిపివేశారని దీంతో జిన్నూరు గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కొత్త వంతెన పనులు పూర్తి



చేసి ప్రారంభించాలని మంత్రి నిమ్మల రామానాయుడు కు అందించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే గ్రామంలో ప్రజలకు తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నామని మరో వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రధాన కాలువ నుంచి చెరువులోకి వచ్చే పైపులైన్ గొట్టాలు బురద మలినాలతో నిండిపోయి మంచినీళ్లు దుర్వాసన వస్తున్నాయని, చెరువు గట్టుపై చెత్తాచెదారం పేరుకుపోయి దుర్భరంగా ఉందని దీంతో మంచినీళ్లకు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ప్రస్తుతం బోరు నీరు తాగుతున్నామనీ వినతిపత్రంలో పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖరం నామినేషన్ పర్వానికి తరలివచ్చిన జనసంద్రం



జంగారెడ్డి గూడెం (ప్రభాత వార్త): కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ పర్వానికి చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ నేతృత్వంలో 200 పైగా వాహనాలలో వేలాదిమంది కూటమిపార్టీల నేతలు, కార్యకర్తలు మద్దతుగా తరలివచ్చారు.సోమవారం ఏలూరులో నామినేషన్ వేయబోతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం విజయాన్ని కాంక్షిస్తూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున కార్లలో తరలివచ్చిన నేతలతో చింతలపూడి-ఏలూరు రోడ్డు కిక్కిరిసిపోయింది. కిలోమీటర్ల కొద్ది సాగిన కార్ల కాన్వాయ్ ఆకర్షణీయంగా నిలిచింది. నాలుగు మండలాల నుండి అశేషంగా తరలివచ్చిన కూటమి నాయకులు, కార్యకర్తలు వంగూరు అడ్డరోడ్డు వద్ద నుండి భారీ ర్యాలీగా బయలుదేరి జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు అక్కడనుండి ప్రదర్శనగా వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులతో ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ దాఖలు చేశారు.పార్టీ ఆదేశాల మేరకు సమాచారాన్ని అందుకొని పెద్ద ఎత్తున తరలి వచ్చిన కేడర్ ను ఎమ్మెల్యే రోషన్ కుమార్ అభినందించారు.

## పట్టిన పాలెం బ్రిడ్జి ఇప్పటికైనా పూర్తి చేయండి మహాప్రభో



జంగారెడ్డిగూడెం, (ప్రభాత వార్త): మండలంలో పట్టెన్నపాలెం బ్రిడ్జి గత 20 సంవత్సరాలుగా ప్రారంభమై ఇప్పటికీ పూర్తి కాకపోవడం చాలా బాధా కరమని ఈ కాలువలో పడి దాదాపు 24 మంది చనిపోవడం జరిగిందని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రాబోయే బడ్జెట్లో పెట్టి పూర్తిచేయాలని కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ ఫ్రాన్సిస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బోడిక సూర్య చంద్రం సత్యనారాయణ సంకురు తదితరులు పాల్గొన్నారు చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ బ్రిడ్జిపై శ్రద్ధ తీసుకొని ఈ ప్రాంత ప్రజలను కాపాడాలని బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించాలని ప్రజలు,దళిత గిరిజన సంఘాలు రైతు సంఘాలు కోరుకుంటున్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నామినేషన్ కి తరలి వెళ్లిన కూటమి నాయకులు



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం పట్టణం నుంచి సోమవారం ఏలూరు ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ నామినేషన్ సందర్భంగా నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్ళిన కూటమి నాయకులు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు రావూరి కృష్ణ, పట్టణ బిజెపి అధ్యక్షులు కొప్పాక శ్రీనివాసరావు,టిడిపి సీనియర్ నాయకులు పరిమి సత్తిపండు,పట్టణ టిడిపి కార్యదర్శి తూటికుంటు రాము, అల్లూరి రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు సాయిల సత్యనారాయణ, నంబూరి రామచంద్రరాజు,మారిశెట్టి బాల చిట్టెమ్మ తదితరులున్నారు.

## తాళ్లూరి సాంబశివరెడ్డి చేసిన సేవలు మరువలేనివి



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ తాళ్లూరి సాంబశివరెడ్డి 11వ వర్ధంతి జరిగినది. ముఖ్యఅతిథిగా చింతలపూడి ఎమ్మెల్యే సోంగా రోషన్ కుమార్ విచ్చేశారు. స్వర్గీయ సాంబశివరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి సతీమణి మాజీ జడ్పిటిసి తాళ్లూరి రాధారాణి ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు, పెద్దలు అందరూ కలిసి సాంబశివరెడ్డికి నివాళులర్పించారు. అన్న సంతర్పణ జరిగినది.

## ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు పిజిఆర్ఎస్ నిలుపుదల

లింగపాలెం జనవరి 10 ప్రభాతవార్త.....ఏలూరు,ఫిబ్రవరి,1:జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)ను తాత్కాలికంగా రద్దు చేయడమైనదని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఏలూరు కలెక్టరేట్ కార్యాలయం, జిల్లాలోని అన్ని డివిజన్, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో జరుగు పిజిఆర్ఎస్(మీకోసం) కార్యక్రమం తాత్కాలికంగా రద్దుచేయడమైనదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 27వ తేదీన ఎన్నికల నిర్వహించడం జరుగుతుంది. ఓట్ల లెక్కింపు కార్యక్రమం మార్చి 3వ తేదీన జరుగుతుంది. ఎన్నికల ప్రక్రియ మార్చి 8వ తేదీన ముగుస్తుంది. ఎంపీడీవో వాణి తెలిపారు

## పాఠశాలలలో నులిపురుగుల మందు పంపిణీ



చాట్రాయి, ఫిబ్రవరి10, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నులి పురుగుల మందు బిళ్ళలను సోమవారం పంపిణీ చేశారు. మండలంలో అన్ని పాఠశాలలో విద్యార్థులకు అందజేసినట్లు మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మచారి, వైద్యాధికారి శ్రీనివాసరెడ్డి చెప్పారు.విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ మందులు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా మండలంలోని పాఠశాలల విద్యార్థులకు అందజేసి మందులు ఎలా వాడాలో తెలియ చెప్పడం జరిగిందని చెప్పారు. ఇందులో భాగంగా తుమ్మగూడెం ఉర్దూ పాఠశాలలో మందులు పంపిణీ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పిల్లలకు అందజేసి వాడకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జి వెంకట్రావు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సమస్యలపై గళం విప్పిన ఏకైక ఎమ్మెల్యే చిర్రి,



జీలుగుమిల్లి, ఫిబ్రవరి-10, ప్రభాతవార్త: గిరిజన సమస్యల పరిష్కారానికి గళం విప్పిన ఏకైక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అని గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన అభివృద్ధికి ఆయన చేస్తున్న నిరంతర కృషి ప్రశంసనీయమని అంటున్నారు. ఏజెన్సీలో గతంలో రద్దు కాబడిన జీవో నెంబర్ 3 ని మరల పునరుద్ధరించాలని శాసనసభలో గళం విప్పిన ఘనత ఎమ్మెల్యే చిర్రి కే దక్కుతుందని, జాతీయ ప్రాజెక్టు పోలవరం కు సర్వస్వం త్యాగం చేసిన గిరిజన నిర్వాసితుల గోడు ను అసెంబ్లీలో వినిపించి వారికి రావలసిన అవార్డును ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే చిర్రిదేనని నిర్వాసితుల సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్సీ తీసి గిరిజనులకు న్యాయం చేయాలని, గిరిజన చట్టాల అమలకు చిర్రి పనితీరు బేష్ గిరిజన ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కూటమి అభ్యర్థి నామినేషన్ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు.



అత్తిలి - ఫిబ్రవరి 10: ( ప్రభాత వార్త ):ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి సభ్యుని ఎన్నిక కు కూటమితరపున పోటీచేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ కార్యక్రమం లో అత్తిలి మండల నాయకులు పాల్గొన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు , బోడపాటి సూర్యచంద్రరావు , దాసం బాబ్జి , కొరిపల్లి హరి ముత్యాల నాగేశ్వరరావు , పూతి నీ డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .

## ముత్యాలపల్ల హైస్కూల్లో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు



మొగల్తూరు. ఫిబ్రవరి 10. ప్రభాతవార్త. రిపోర్టర్. సోమవారం మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామం శ్రీ బండి ముత్యాలమ్మ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల నందు సోమవారం మొగల్తూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఓ దినేష్ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం మొగల్తూరు ఎంపీడీవో త్రిశూలపాని ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ అంగన్వాడి మరియు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో భోజనం అనంతరం మాత్రలను నామిలి మింగాలని అన్నారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామరాజు ఐ సి డి సూపర్వైజర్ విజయ కుమారి శ్రీదేవి ఎంపీహెచ్వో ఏ ఎస్ ఎస్ ఎన్ మూర్తి ఎం పి హెచ్ బి శ్రీనివాస్ ఆశ వర్కర్లు ఏఎన్ఎంలుపాల్గొన్నారు

## నులిపురుగు నివారణతో నే ఆరోగ్యం

నూజివీడు, ఫిబ్రవరి10 ప్రభాతవార్త: అన్నే రామ కృష్ణయ్య జడ్పీ ఉన్నత పాఠశాల గొల్లపల్లిలో సోమవారం జాతీయ నులి పురుగలనివారణ దినోత్సవ ము జరపటమైనది. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి పి. హెచ్ .సి డా. శ్రీనివాస గౌతమ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 10 న దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగునని తెలిపారు. నులి పురుగులతో పిల్లలు భాద పడ కుండా ఉండటానికి వారికి నివారణ మందులుఇస్తారు. దీని ద్వారా పిల్లలకు సంబంధించి ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. రక్త హీనత,పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయి. పిల్లలు ఆరోగ్యం ఉండాలంటే ఆరోగ్య కరమైన జీర్ణ వ్యవస్థఉండాలి. పిల్లలకు నులి పురుగుల నివారణ మందులు ఇవ్వటం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు అని తెలిపారు.



## నులిపురుగులు నివారణా కార్యక్రమం



అత్తిలి - ఫిబ్రవరి 10 ( ప్రభాత వార్త ): అత్తిలి లో నులిపురుగులు నివారణా కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ఎన్ రమేష్, ఎంవి ఎల్ కే.ప్రసాద్ బాలుర యూపీ పాఠశాలలో ప్రారంభించారు. విద్యార్థులు ఆల్బెన్డజోల్ మాత్రలు తీసుకోవటం ద్వారా నులిపురుగులు నివారించటంతో రక్త హీనత తగ్గుతుందని చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించటం ద్వారా నులిపురుగులను నివారించవచ్చన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. ఏ. విజయకుమార్ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. .

### టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లాను కలిసిన నాలి



జీలుగుమిల్లి, ఫిబ్రవరి-10, ప్రభాతవార్త: మండలంలోని పి అంకంపాలెం ఎంపిటీసీ నాలి శ్రీనివాసరావు ఏలూరులో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పేరాబత్తుల రాజశేఖర్ నామినేషన్ కార్యక్రమానికి నాలి వెళ్లారు. ఈ సందర్భంగా పల్లాను మర్యాదపూర్వం కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## డి ఆర్ కె రాజు అస్తమయం, క్రీడాభివృద్ధికి తీరని లోటు



పెనుమంట్ర, ఫిబ్రవరి-10, ప్రభాతవార్త: బాస్కెట్ బాల్ క్రీడాభిమాని, సహృదయుడు, బాస్కెట్ బాల్ టోర్నమెంట్స్ నిర్వహించుటకు పునాది పునాది వేసిన డి ఆర్ కె రాజు అస్తమయం క్రీడాభివృద్ధికి తీరని లోటని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మార్టేరుకు చెందిన డి ఆర్ కే రాజు ఎంతోమంది క్రీడాకారులు తయారవ్వడానికి ఆయన అందించిన తోడ్పాటు, కృషి అభినందనీయం అన్నారు. మార్టేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ నందు బాస్కెట్బాల్ కోర్ట్ వెయ్యడానికి తన సహకారాన్ని అందించారని అన్నారు. అంతేకాకుండా దీర్ఘ కాలంగా స్థానిక కనకదుర్గమ్మ గుడికి చైర్మన్ గా వ్యవహరించి అమ్మవారి గుడి అభివృద్ధికి తోడ్పడ్డారు. ఈయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. వీరు మార్టేరు వాస్తవ్యులైన గాని వైజాగ్ రియల్ ఎస్టేట్ రంగంలో స్థిరపడ్డారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్, యూత్ బాస్కెట్ బాల్ అసోసియేషన్, పడాల ప్రహల్లాద రెడ్డి మెమోరియల్ ట్రస్ట్, కనకదుర్గమ్మ అమ్మవారి కమిటీ, మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ మరియు రోటరీ క్లబ్ సభ్యులు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు, మద్యం స్వాధీనం



ఆచంట, ఫిబ్రవరి-10, ప్రభాతవార్త: ఆచంట మండలం కొడమంచిలి లో ఎస్.వెంకట నారాయణ అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 06 మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందనీ పాలకొల్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్ఐ లు జి.రఘు, పి. మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### పిల్లలతో బిక్షాటన చేయిస్తే చర్యలు: సీఐ కొండయ్య



తణుకు, ఫిబ్రవరి 10(ప్రభాతవార్త): చిన్నారులతో బిక్షాటన చేయిస్తే చర్యలు తప్పవని తణుకు పట్టణ సీఐ ఎన్.కొండయ్య హెచ్చరించారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం, మహిళా శిశు సంక్షేమ అధికారుల ఆదేశాలు మేరకు తణుకు పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద బిక్షాటన చేస్తున్న ఆరుగురు చిన్నారులను పోలీసు స్టేషన్‌కు తరలించారు. వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. పిల్లల బాధ్యతలను మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు అప్పగించారు. ఎక్కడైనా చిన్నపిల్లలతో బిక్షాటన చేయిస్తున్నట్లు తెలిస్తే వివరాలను తమ దృష్టికి తీసుకురావాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది బేతపూడి నెహెమ్యా, పి.జేమ్స్, చిట్టూరి సత్యనారాయణపాల్గొన్నారు.

### ఘనంగా కాట్రు బాలు జన్మదిన వేడుకలు



లింగపాలెం జనవరి 10... ప్రభాతవార్త....ఏలూరు జిల్లా యాదవ యువ సమితి అధ్యక్షులులి కాట్రు బాలు యాదవ్‌లి గారి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమానికి టిడిపి సాధికార సమితి జిల్లా కన్వీనర్ కొప్పేర్ల నాగరాజు గారు, నియోజకవర్గ లో కేష్ యువజన ఫౌండేషన్ కార్యదర్శి చక్రపు.మారేశ్వరరావు, ప్రగడవరం టిడిపి నాయకులు మానికల శ్రీను, పాల వెంకటరామిరెడ్డి, ఆమంచి నాగేశ్వరరావు గోపి యాదవ్, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు

## భేటీ బచావో బేటి పడావో పై విద్యార్థులు సైకిల్ ర్యాలీ

పోడూరు, ఫిబ్రవరి-10, ప్రభాతవార్త:మండలంలోని కవిటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు భేటీ బచావో బేటి పడావో పై ఐసిడిఎస్ సిడిపిఓ ఇందిర ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఇందిరా మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన వయస్సు ప్రకారం వివాహాలు జరగాలని సూచించారు. బాల బాలికలు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఇందుకోసం విద్యార్థినుల తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగనబడి సూపర్వైజర్ హేమ తులసి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

**గుమ్ములూరులో: -**
మండలంలోని గుమ్ములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలలో భాగంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ ఫర్ గర్ల్స్ చిల్డ్రన్ ఇన్ స్కూల్ యాక్టివిటీలో భాగంగా స్కూల్ డ్రాప్ అవుట్ అయిన ఇద్దరు బాలికలు మరియు ఇద్దరు బాలురు, వారి తల్లిదండ్రులకు పాలకొల్లు ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు సి.డి.పి.ఓ సి. హెచ్ ఇందిర సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. వీరిని తిరిగి పాఠశాలలో చేర్పించి, తదుపరి స్కూలు బాలికలతో బేటి బచావో బేటి పడావో నినాదాలతో సైకిల్ ర్యాలీ చేపట్టడం జరిగింది.



## ఘనంగా జాతీయ నులిపురుగుల దినోత్సవం

పోడూరు, ఫిబ్రవరి-10, ప్రభాతవార్త: మండలంలోని అన్ని పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 0-02 సం.నుండి 19 సం. వయస్సు పిల్లలు అందరికీ మాత్రలు పంపిణీ చేయటం జరిగిందనీ పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా. సుప్రజ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలలో నులిపురుగుల వలన పోషకాహార లోపం ఏర్పడుతుందని అన్నారు. దాని వలన వారిలో చురుకుదనం తగ్గి చదువులో వెనకబడి పోతారని చెప్పారు. అంతే కాకుండా భోజనానికి ముందు, మల మూత్ర విసర్జన తరువాత తప్పని సరిగా సబ్బుతో చేతులను శుభ్రంగా చేసుకోవాలని తెలిపారు.



పోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రారంభం అయిన ఈ కార్యక్రమములో వైద్యాధికారి వారితో పాటు మండల విద్యాశాఖ అధికారి గాదె సూర్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు, ఏ ఎన్.ఎం వి. విమలమ్మ, ఆశా కార్యకర్తలు, పర్యవేక్షక సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి ఆలపాటి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

### పిలుపునిచ్చిన ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

కైకలూరు ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త) కూటమి బలపరిచిన ఉమ్మడి కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం కైకలూరు పట్టణంలోని సిఎన్ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం పట్టబద్రులు మరియు కూటమి నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్,నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ లు మాట్లాడుతూ కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను భారీ మెజారిటీతో గెలిపించే విధంగా నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని కోరారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వీరంకి గురుమూర్తిలు మాట్లాడుతూ గ్రాడ్యుయేట్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మీ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అని అలాంటి వ్యక్తిని



గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు మాట్లాడుతూ పెద్దల సభను ప్రక్షాళన చేయాలంటే కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన జరిగే పట్టబద్రుల ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును 1వ నెంబర్ పై వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, కొల్లి బాబి, పూల రాజీ, తాడినాడ బాబు, వేంపాటి విష్ణు, బూరుబోయిన శ్రీనివాసరావు, తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో పేదలకు వైద్యం దూరం

ప్రభాతవార్త పాలకొల్లు: జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధిని రద్దుచేసి పేదలకు వైద్యాన్ని దూరం చేయగా నేడు చంద్రబాబు మానవత్వంతో మళ్లీ పునరుద్ధరించి ఆదుకుంటున్నారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు లోని కార్యాలయంలో నియోజకవర్గంలోని పదిమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ 12 లక్షలు మంజూరు చెక్కులను కూటమి నాయకులు చేతుల మీదగా అందజేశారు. ప్రభుత్వం నుంచి సాయం పొందిన వారికి మంత్రి రామానాయుడు అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం కోసం దరఖాస్తులు ఇస్తే కాలవలు, మురుగుబోదుల వెంబడి కనిపించేవని నేడు దరఖాస్తు ఇస్తే చాలు పిలిచి కూటమి ప్రభుత్వం సాయం అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రజలకు నాటి జగన్కు, వైసిపి నాయకులకు సేవ చేయాలనే తపన లేదన్నారు. ఒక్కసారి ఛాన్స్ ఇస్తేనే రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ను రాజకీయాల నుంచి పూర్తిగా తరిమికొట్టాలన్నారు.



## తాళ్లూరి సాంబశివరెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా 2000 మందికి అన్నదానం

చింతలపూడి ప్రభాత వార్త : చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి గ్రామం లో కీర్తిశేషులు గౌరవనీయులు మాజీ సర్పంచ్ శ్రీ తాళ్లూరి సాంబశివరెడ్డి 11 వ వర్ధంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా చింతలపూడి శాసనసభ్యులు గౌరవనీయులు సొంగా.రోషన్ కుమార్ మాజీ ఏఎంసీ శ్రీ జగ్గవరపు ముత్తారెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు సాంబశివ రెడ్డి విగ్రహం వద్ద వారి సతీమణి మాజీ జడ్పిటిసి శ్రీమతి తాళ్లూరి రాధా రాణి వారి ఆధ్వర్యంలో గోలి శాంతా రెడ్డి వైవి సత్యనారాయణ రామాంజనేయ చారి వడ్లమాని వెంకటేశ్వర రెడ్డి, విజయభాస్కర్ రవి శ్రీను ఎస్.కె బాజీ పైడిమర్ల.రవి చంద్రారెడ్డి అంజయ్య



జగదీశ్వర్ రెడ్డి గారపాటి సత్యనారాయణ కుప్పాల సోమయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు పెద్దలు నాయకులు అందరూ కలిసి సాంబశివ రెడ్డి నివాళులర్పించడం అన్నసంతర్పణ కూడా జరిగినది

## బి ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ లో జాతీయ నులిపురుగుల నివారణ

ఏలూరు రూరల్, ఫిబ్రవరి-10, ప్రభాతవార్త : ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 10వ తేదీన నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. నులిపురుగులు అంటే మనం తీసుకునే ఆహారంలో ఆహారంతో పాటు పేగులోకి ప్రవేశించి ,రక్తంలోని పోషకాలను అవి పీల్చుకోవటం వల్ల చిన్నారులు అనారోగ్యాన్ని పొందుతున్నారు. ఇవి సాధారణంగా ఏలిక పాములు, నులిపురుగులు, కొంకి పురుగులు .అయితే ఈ నులిపురుగులు మనం పరిసరాలను శుభ్రముగా ఉంచుకోకపోడం వల్ల మరియు బహిరంగ మలవిసర్జన చేయడం వల్ల వేగంగా అభివృద్ధి చెందుతాయి. నులుపురుగుల నివారణ దినోత్సవాన్ని ముందురోజు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని



పాఠశాల యందు విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. నివారణకు ఆల్బెండొజౌల్ మాత్రలను 1 లేక 2 సంవత్సరాల చిన్నారులకు అరమాత్ర ,3 నుండి 19 సంవత్సరాలు వరకు ఒక మాత్ర ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులకు మానవత హాట్ బాక్సులు సాయం



ఆచంట, ఫిబ్రవరి-10, ప్రభాతవార్త: ఆచంట మానవతా మండల శాఖ స్థానిక ఎం వి ఆర్ జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు మధ్యాహ్న భోజన నిమిత్తం రూ. 9,000/- విలువగల రెండు హాట్ బాక్స్ లు (ఒక్కొక్కటి 30 లీటర్లు) సోమవారం అందజేసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నున్న శ్రీదేవి మాట్లాడుతూ సమాజానికి మానవత చేస్తున్న సేవలను ఆమె కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కుక్కల లీలా ప్రసాదు, గౌరవ డైరెక్టర్ కొల్లేపర వెంకన్న బాబు, ఉపాధ్యక్షులు బొక్కా రామకృష్ణ, అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ నంబూరి అంజిబాబు, కో ఛైర్మన్ వేంద్ర శ్రీనివాస్, సభ్యులు సజ్జా నారాయణ, ఆత్మీయ సహకార కమిటీ సభ్యులు మయూరి శర్మ, అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గుండా బత్తుల ఆనంద్ కుమార్, సంస్థ కోశాధికారి తమ్మినీడి సత్యనారాయణమూర్తి, సహాయ కార్యదర్శి మానేపల్లి వెంకటేశ్వరరావు, సభ్యులు జగదీష్ పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలి .. తేజ



భీమవరం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :విద్యార్థులందరూ రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు క్రమశిక్షణతో ఉండాలని, ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలని అసిస్టెంట్ వెహికల్ ఇన్ స్పెక్టర్ ఏ తేజ అన్నారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో భాగంగా సోమవారం భీమవరం పిఎస్ఎం హైస్కూల్లో విద్యార్థులకు రోడ్ సేఫ్టీ మీద అవగాహన సదస్సు నిర్వహించారు. తేజ మాట్లాడుతూ విద్యార్థులు 18 ఏళ్ల వయసు నిండకుండా మోటార్ వాహనాలు నడపవద్దని, నడిపిన ఎడల వారే కాకుండా వారి తల్లిదండ్రులు కూడా శిక్షార్హులు అవుతారని అన్నారు. రవాణా శాఖ వైద్యాధికారిణి డా హనుమ లక్ష్మి, ఆర్టీవో సిబ్బంది కోటి, హైస్కూల్ హెచ్ఎం వారణాసి రాధాకృష్ణ మాట్లాడుతూ స్కూల్ బస్ డ్రైవర్లు అందరూ వాహనం నడిపేటప్పుడు సెల్ఫోన్ మాట్లాడవద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని సూచించి ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్సలపై వివరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి విద్యార్థులతో ప్రతిజ్ఞ నిర్వహించి రోడ్డు ప్రమాదాలు - భద్రత పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి 15వ తేదీన బహుమతులు అందజేస్తామని తెలిపారు.

# తొలి సారిగా 'యానిమల్ ఆరాధ్య' ఫొటో సిరీస్‌ను ఆవిష్కరించిన రాంగోపాల్ వర్మ

**ప్రముఖ స్టిల్స్ ఫొటోగ్రాఫర్** నవీన్ కళ్యాణ్ భారతీయ సినీ చరిత్రలో తొలి సారిగా ఓ విప్లవాత్మక ఫోటో సిరీస్ కి శ్రీకారం చుట్టారు. ఆరాధ్య దేవి ప్రధాన పాత్రతో రామ్ గోపాల్ వర్మ నేతృత్వంలో తెరకెక్కిన 'శార్లీ చిత్రం త్వరలో విడుదల అవుతున్న విషయం తెలిసిందే! ఆ చిత్ర హీరోయిన్ ఆరాధ్యదేవితో నవీన్ కల్యాణ్ 'యానిమల్ ఆరాధ్య టైటిల్‌తో ఫోటో సిరీస్ రూపొందించి సరికొత్త ప్రయోగం చేసాడు. హైదరాబాద్‌లోని ఓ పబ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామ్ గోపాల్ వర్మ హాజరై ఫోటో సిరీస్‌ని ఆవిష్కరించారు. ఈ ఫోటో సిరీస్‌లోని అంత్యంత ప్రత్యేకత ఏమిటంటే ఇంతవరకూ భారతీయ సినీ చరిత్రలో ఇంత వినూత్న తరహాలో ఫోటోలను తీయడం జరగలేదు. అందువల్ల ఇది సమ్ థింగ్ స్పెషల్ ఫొటో సీరిస్ అని ఫోటోగ్రాఫర్ నవీన్ కళ్యాణ్ చెబుతున్నారు. అందమైన ఆరాధ్యదేవిని ఒక వైల్డ్ యానిమల్ కంపేరిజన్‌తో సరికొత్త క్రియేటివిటీతో, ఆమెలోని అందాన్ని అడివి మృగాలతో మిక్స్ చేసిన హైఫ్యాషన్ ఫోటో సీరిస్‌గా రూపొందించారు. ఈ వైల్డ్ ఫోటోలలో ఆరాధ్యని అడివి జంతువులైన మాకావు, ఇగువానా, కొండచిలువ, నల్ల హంస, ఆస్ట్రిచ్, రేస్ గుర్రాలతో కలిసి కళ్యాణ్ ఈ అధ్భుతమైన చిత్రాలను తన కెమెరాలో భందించారు. ఈ ఫొటో షూట్‌కు ప్రణతి వర్మ కాస్టుమ్ డిజైనర్‌గా వ్యవహరించారు. చూపు మరల్చనీయకుండా చేసే ఈ ఫోటో సీరిస్ స్వేచ్ఛకు, నిర్భయానికీ ప్రతీకగా ఉన్నాయి.



ఆవిష్కరణ తరువాత దర్శక నిర్మాత రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ "అడవి మృగాలంటేనే అందరు భయపడతారు...ఎందుకంటె అవి మనల్ని ఏం చేస్తాయన్నది మనం ఊహించలేము. అలాంటిది మా హీరోయిన్ ఆరాధ్య ఎంతో ధైర్యంగా వాటిని కలుపుగోలుగా మచ్చిక చేసుకుని ఈ ఫోటో సిరీస్ చేసింది. ఇలా అడివి జంతువులతో ఒక అమ్మాయి ఫోటో షూట్ చేయడం సమ్ థింగ్ స్పెషల్ భారతీయ సినీ చరిత్రలో ఇంత వినూత్న తరహాలో చిత్రీకరించిన ఫోటోగ్రాఫర్ నవీన్ కల్యాణ్‌ను అభినందిస్తున్నాను. ఇక ఆరాధ్య దేవి గురించి చెప్పాలంటే కేరళకు చెందిన అమ్మాయి ఇంతకు ముందు శ్రీలక్ష్మి అనే పేరుతో సాగింది. ఆరాధ్యను ఓ ఇన్ స్టారీల్ లో తొలుత శారిలో చూసాను. ఆ తరువాత ఈ అమ్మాయి సైకలాజికల్ థ్రిల్లర్ కథ 'శార్లీ చిత్రం లో కథానాయకిగా సరిపోతుందని సినిమా పూర్తి చేసాం. ఈ నెల 28న విడుదలకు సన్నాహాలు జరుగుతున్నాయి. అప్పుడు ఆ శారీలో వున్న అమ్మాయి ఈ విధంగా చుడోచ్చనేది నవీన్ కల్యాణ్ మదిలో మెదిలిన ఆలోచన. ఈ క్రెడిట్ అంతా అతనిదే అన్నారు.

స్టిల్స్ ఫోటోగ్రాఫర్ నవీన్ కల్యాణ్ మాట్లాడుతూ, నేను ఆర్జివి సర్ వద్ద పదేళ్లుగా వర్క్ చేస్తున్నాను. ఫస్ట్ నుండి కూడా నన్ను సర్ బాగా సపోర్ట్ చేస్తున్నారు. అయితే ఓ రోజు నన్ను ఆఫీస్‌కి పిలిపించి శారీ చిత్రంలోని ఓ పాటను చూపించారు. పాటలు చాల బాగున్నాయి. ఆరాధ్య ఆ పాటల్లో చాలా అందంగా హుందాగా కనిపించింది. అయితే ఆరధ్యను ప్రత్యేకంగా ఓ ఫోటో షూట్ చేద్దామని అడిగాను. దానికి ఆర్జీవి సర్ ఎప్పుడూ రెగ్యులర్‌గా వుండే ఫొటోలుకాదు ఏదైనా డిఫరెంట్ చెయ్యి అన్నారు. అప్పుడు వైల్డ్ యనిమల్స్‌తో ఓ ఫొటో షూట్ చేద్దామని అనుకుంటున్నానని చెప్పా! మరి నీ ఓకేనా అంటే అవి వైల్డ్ యనిమల్స్ కదా మైంటైన్ చేయగలవా అన్నారు. సరే అనుకుని వాటితో షూటింగ్ చేసాము. నాకైతే కెమెరాతో పని కాని ఆ పాము, ఇగువాన వంటి ఒళ్ళు జలదరించే వాటితో ఆరాధ్య ఎంతో ఫ్రెండ్లీగా ఫొటో షూట్‌కి సహకరించింది అన్నారు.

ఆరాధ్యదేవి మాట్లాడుతూ ఈ ఫోటో షూట్ గురించి ఆర్జీవి సర్ చెప్పినపుడు నేను కాస్త ఆలోచించాను! కొత్తదనం కోసం పరితపించే ఆర్జీవి సర్ ఊరికే చెప్పారు. ఏ మాత్రం సంకోచించకుండా ఒప్పుకున్నాను. ఆర్జీవి సర్, నవీన్ కళ్యాణ్ గారి ఎంకరేజ్మెంట్‌తో ఈ ఫొటో షూట్ పూర్తి చేశాను. వైల్డ్ యనిమల్స్ అంటే అందరికి భయమే షూట్ జరుగుతున్నపుడు నాకు కూడా అస్ట్రిచ్‌తో ఓ సారి భయమేసింది. అన్నారు.

కాస్టుమ్ డిజైనర్ ప్రణతివర్మ నవీన్ కల్యాణ్, ఆర్జీవి సర్ ఈ కాన్సెప్ట్ చెప్పినపుడు వైల్డ్ యనిమల్స్‌తో ఫోటో షూట్ అనగానే ఇదేదో కొత్తగా వుంది అనుకున్నాను ఓ చాలెంజ్‌గా తెసుకున్నాను. యంటివి వంటి పాపులర్ మ్యూజిక్ ఛానల్‌లో ఓ సారి ఓ వీడియో ఆల్బం చూసాను. ఆ రిఫరెన్స్ తీసుకుని ఈ షూట్‌కి డిజైన్ చేయడం జరిగింది. అన్నారు. ఆ తరువాత రామ్ గోపాల్ వర్మతో ప్రశ్న జవాబుల కార్యక్రమం జరిగింది.

# 'తకిట తదిమి తందాన' ఫస్ట్ లుక్ రిలీజ్



**తక్కువ బడ్జెట్ చిత్రమా?** కొత్త నటీనటులా అనే విషయాన్ని పట్టించుకోకుండా మంచి కంటెంట్‌తో ఫీల్‌గుడ్‌గా నిలిచే చిత్రాలు మంచి విజయాలను అందుకొంటున్నాయని తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. కంటెంట్ ప్రధానంగా వచ్చే చిత్రాలే ప్రేక్షకులకు మంచి అనుభూతిని పంచుతున్నాయని ఆయన్ తెలిపారు. 'తకిట తదిమి తందాన' చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆవిష్కారం అనంతరం ఆయన చిత్రబృందాన్ని అభినందిస్తూ పైవిధంగా పేర్కొన్నారు. 'మర్డర్ మూవీలో హీరోగా నటించిన ఘన ఆదిత్య, నూతన తెలుగు అమ్మాయి ప్రియ జంటగా యువ దర్శకుడు రాజ్ లోహిత్ దర్శకత్వంలో ఎల్లో మాంగో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానరుపై చందన్ కుమార్ కొప్పుల నిర్మించిన 'తకిట తదిమి తందాన్ల చిత్ర ఫస్ట్‌లుక్‌ను మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత రామసత్యనారాయణ, సినీటేరియా మీడియా వర్క్స్ అధినేత వెంకట్ బులెమోని, చిత్ర దర్శకుడు రాజ్ లోహిత్, నిర్మాత చందన్ కుమార్ కొప్పులతోబాటు, నటీనటులు, టెక్నీషియన్లు పాల్గొన్నారు. ఈ నెల 27వ తేదీన 'తకిట తదిమి తందాన్ల చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేస్తున్నామని చిత్ర నిర్మాత చందన్ కుమార్ పేర్కొన్నారు. ఈ చిత్రం సినెటేరియా మీడియా వర్క్స్ ఆధ్వర్యంలో విడుదల కానుంది.

# 'మజాకా'నుంచి చార్ట్ బస్టర్ లవ్ సాంగ్ రిలీజ్



**పీపుల్స్ స్టార్** సందీప్ కిషన్ మోస్ట్ ఎవైటెడ్ 30వ మూవీ ..మజాకా.. హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహించిన ఈ మూవీ టీజర్ హిలేరియర్స్ ఎంటర్టైన్‌మెంట్‌ని అందించింది. ఈ చిత్రం ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్‌ల కొలాబరేషన్ లో రాజేష్ దండా నిర్మిస్తున్నారు. సహ నిర్మాత బాలాజీ గుత్తా. రీతు వర్మ హీరోయిన్‌గా నటిస్తున్న మజాకాలో రావు రమేష్ అన్షు కూడా కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతం అందించారు. మొదటి సింగిల్ బ్యాచులర్స్ ఆంథమ్ సూపర్ హిట్ అయింది. ఇప్పుడు విడుదలైన సెకండ్ సింగిల్ బేబీ మా చార్ట్ బస్టర్ లవ్ సాంగ్. ఈ పాటలో సందీప్ కిషన్ ప్రేమలో పడిన కథను బ్యూటీఫుల్ గా చూపించారు. ఈ పాట సందీప్ తండ్రి రావు రమేష్, అన్షు ప్రేమకథను కూడా ప్రెజెంట్ చేస్తోంది. ట్రాక్ సెకండ్ పార్ట్‌లో ఆమె తనను వివాహం చేసుకోవాలని ఎంచుకుంటే జీవితం ఎంత అద్భుతంగా ఉంటుందో హీరో నమ్మకంగా చెబుతాడు. వారి జీవితాలు ప్రతిరోజూ వాలెంటైన్స్ డే లాగా ఉండాలని కోరుకుంటాడు. సందీప్ కిషన్ ఎనర్జిటిక్‌గా కనిపించారు. ఎలిగెంట్ డ్యాన్స్ మూమెంట్స్‌తో ఆకట్టుకున్నారు.




# 'ఇట్స్ కాంప్లికేటెడ్'

## నా కెరీర్‌లో చాలా స్పెషల్ మూవీ - సిద్ధు జొన్నలగడ్డ

**స్టార్ బాయ్** సిద్ధ జొన్నలగడ్డ రొమాంటిక్ కామెడీ మూవీ కృష్ణ అండ్ 'హిస్ లీల్ల. 2020లో కరోనా మహమ్మారి సమయంలో ఒటిటిలో నేరుగా విడుదలైన ఈ సినిమా ఇన్సంట్ హిట్ సాధించింది. రవికాంత్ పెరెపు దర్శకత్వంలో రానా దగ్గుబాటి, సంజయ్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం లవ్ స్టోరీపై ఒక రిఫ్రెషింగ్ టేక్. ఇందులో శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి కీలక పాత్రల్లో నటించారు. రానా దగ్గుబాటి ఈ పాపులర్ చిత్రాన్ని ప్రేమికుల రోజున థియేటర్లలో విడుదల చేయనున్నారు. డిజిటల్‌లో మాత్రమే విడుదలైన ఈ చిత్రం ఫిబ్రవరి 14న కొత్త ట్విస్ట్‌తో థియేటర్లలోకి వస్తుంది. ఈ సినిమా టైటిల్‌ను 'ఇట్స్ కాంప్లికేటెడ్లగా మార్చారు. ఈ కొత్త టైటిల్ మరింత ఆసక్తిని జోడించడమే కాకుండా, సినిమా కంటెంట్ కి పర్ఫెక్ట్ గా యాప్ట్ అయ్యింది. ఇప్పటికే విడుదలైన అనౌన్స్ మెంట్ వీడియో వైరల్ అయ్యింది. తాజాగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు.



ప్రెస్ మీట్‌లో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ,'ఇట్స్ కాంప్లికేటెడ్ల సినిమా నాకు చాలా స్పెషల్. పాండమిక్ కారణంగా థియేటర్స్‌లో రిలీజ్ కాలేదు. ఈ సినిమాని థియేటర్స్‌లో చూస్తే ఎలాంటి రెస్పాన్స్ వచ్చేదో అనే ఆసక్తి వుండేది. రవితో కొలాబరేషన్ ఎప్పుడూ కొత్తగా వుంటుంది. థియేటర్లలో విడుదల చేయలేకపోయమన్న బాధ నాకు, రవికాంత్‌కు ఎప్పుడూ ఉండేది. ఈ మూవీ రీ రిలీజ్ కోరుతూ అభిమానులు కొందరు రవికాంత్‌కు సోషల్ మీడియాలో మెసేజ్ చేసేవారు. వాటిని చూశాక.. నాకూ ఈ సినిమాని థియేటర్స్‌కి తీసుకొస్తే బాగుంటుందనిపించింది. రానాకు చెబితే తక్కువ సమయంలోనే రిలీజ్ ప్లాన్ చేశారు. థియేటర్స్‌లో ఆడియన్స్ రియాక్షన్ ఎలా వుంటుందో చుడాలనే ఎక్సయిట్మెంట్ వుంది. అప్పటి కంటే ఇప్పుడు ఈ సినిమా ఇంకా రిలవెంట్ అనిపిస్తోంది. అన్నారు. హీరో రానా దగ్గుబాటి మాట్లాడుతూ, 'ఇట్స్ కాంప్లికేటెడ్ల ప్రతి మనిషి జీవితంలో ఎదో కాంప్లికేషన్ వుంటుంది. నా జీవితంలో డైరెక్టర్ రవికాంత్, తర్వాత సిద్దు కాంప్లికేటెడ్ రవికాంత్ చెప్పిన కథ మనసుకు చాలా దగ్గరగా వుంది.

ఈ సినిమాని థియేటర్స్‌లో రిలీజ్ చేయడం చాలా ఆనందంగా వుంది. ఈ సినిమా థీం చాలా ఫ్రెష్‌గా వుంటుంది. బిగ్ స్క్రీన్స్‌లో ఆడియన్స్ రియాక్షన్ చూడాలనే ఎక్సయిట్మెంట్ వుంది అన్నారు. డైరెక్టర్ రవికాంత్ పెరెపు మాట్లాడుతూ'ఇట్స్ కాంప్లికేటెడ్ల థియేటర్స్‌లోకి రావడం చాలా ఆనందంగా వుంది. సిద్దు ఈ సినిమాకి బిగ్గెస్ట్ సపోర్ట్. కేవలం రానా ఇలాంటి సినిమాలని నిర్మించగలరు అన్నారు. హీరోయిన్ శ్రద్ధాశ్రీనాథ్ మాట్లాడుతూ, ఇది మాకు బిగ్ మూమెంట్. సినిమా థియేటర్స్‌లో రిలీజ్‌కావడం చాలా ఎక్సయిటింగ్‌గా వుంది. అందరూ థియే టర్స్‌లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాన్లు అన్నారు.

# 'జాబిలమ్మ నీకు అంత కోపమా' ట్రైలర్ రిలీజ్..



**పాండి, రాయన్** వంటి బ్లాక్ బస్టర్ల తరువాత ధనుష్ 'జాబిలమ్మ నీకు అంతా కోపమా ్ల అంటూ దర్శకుడిగా మరోసారి అందరినీ మెప్పించేందుకు రెడీ అయ్యారు. ధనుష్ హోమ్ బ్యానర్ అయిన వండర్‌బార్ ఫిల్మ్స్, ఆర్‌కె ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 21న విడుదల చేయనున్నారు. తెలుగులో ఈ మూవీని ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పి విడుదలచేస్తోంది. రిలీజ్‌డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్స్‌ను పెంచేశారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన పాటలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఇక తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ట్రైలర్ ప్రారంభంలో ధనుష్ కనిపించి ఇదొక సాధారణ ప్రేమ కథ అని అసలు కథలోకి తీసుకెళ్తాడు. ఓ ప్రేమ, బ్రేకప్ నేపథ్యంలో ఈ సినిమా ఆద్యంతం వినోదభరితంగా ఉండబోతోందని అర్థం అవుతోంది. మాజీ ప్రేయసి పెళ్లి వెళ్లాల్సిన పరిస్థితి రావడం, అక్కడ ఎదురయ్యే సంఘటనలు, ఇలా అన్నీ కూడా యూత్ ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యేలా ఉన్నాయి. ప్రజెంట్ ట్రెండ్‌కు తగ్గ స్టోరీతో ధనుష్ రాబోతోన్నాడని ఈ ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది. జివి ప్రకాష్ కుమార్ అద్భుతమైన పాటలు, ఆర్ఆర్ ఈ సినిమాకు ప్లస్ అవుతాయని ట్రైలర్ చెప్పకనే చెబుతోంది. ప్రియాంక అరుల్ మోహన్ స్పెషల్ అప్పియరెన్స్, ఆ పాటకు సంబంధించిన బిట్ కూడా ట్రైలర్‌లో పొందు పర్చారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా లియోన్ బ్రిట్టో, ఎడిటర్‌గా జి.కె. ప్రసన్న పని చేశారు.

# 'సంతాన ప్రాప్తిరస్తు' నుంచి వెన్నెల కిషోర్ 'డాక్టర్ భ్రమరం' క్యారెక్టర్ పోస్టర్ రిలీజ్



**విక్రాంత్, చాందినీ చౌదరి** హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు. ఈ సినిమాను మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా 'ఏబీసీడీ సినిమా, రాజ్ తరుణ్‌తో 'అహ నా పెళ్లంట్ల అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా 'సంతాన ప్రాప్తిరస్తు సినిమా తెరకెక్కుతోంది.

ఈ రోజు "సంతాన ప్రాప్తిరస్తు సినిమా నుంచి వెన్నెల కిషోర్ నటించిన డాక్టర్ భ్రమరం క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. డాక్టర్ భ్రమరం పాత్రలో వెన్నెల కిషోర్ నవ్వులు పూయించనున్నారు. గర్భగుడి వెల్ నెస్ సెంటర్ నిర్వహించే డాక్టర్ భ్రమరం తన దగ్గరకు సంతాన లేమి సమస్యలతో వచ్చే వారిని ఆయుర్వేద వైద్యాన్ని మోడరన్ మందులతో కలిపి ఎలా ట్రీట్ చేశారు. అనేది హిలేరియస్‌గా ఉండబోతోంది. డాక్టర్ భ్రమరం పాత్రలో వెన్నెల కిషోర్ చెప్పే డైలాగ్స్, కామెడీ టైమింగ్ ప్రేక్షకుల్ని థియేటర్స్‌లో నవ్వుల్లో ముంచెత్తనుంది. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా "సంతాన ప్రాప్తిరస్తు సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

# 'దయచేసి సినిమాని చంపకండి, ప్లీజ్ సపోర్ట్ లైలా'

## - ప్రెస్ మీట్ లో హీరో విశ్వక్‌సేన్

**'మా కంట్రోల్‌లో** లేకుండా ఒక వ్యక్తి చేసిన తప్పుకి మా సినిమాని బలి చేయకండి. ఇది మా కైండ్ రిక్వెస్ట్. ఆ వ్యక్తికి నాకు ఎలాంటి సంబంధం లేదు. ఆయన కేవలం సినిమాలో నటించాడు. సారీ చెబితేనే కూల్ డౌన్ అవుతారని భావిస్తే నేను క్షమాపణలు కోరుతున్నాను. దయచేసి సినిమాని మాత్రం చంపకండి. ప్లీజ్ సపోర్ట్'లైల్లా అని విజ్ఞప్తి చేశారు విశ్వక్‌సేన్. ఆయన హీరోగా రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మించిన చిత్రం లైలా. ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నటుడు పృథ్వీరాజ్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. దానిపై విశ్వక్‌సేన్, నిర్మాత సాహు గారపాటి ప్రెస్‌మీట్ నిర్వహించి వివరణ ఇచ్చారు.

ప్రెస్ మీట్‌లో హీరో విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఇప్పటి వరకూ సినిమా ప్రమోషన్స్ చాలా పాజిటివ్‌గా జరిగింది. టీజర్, ట్రైలర్, పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. వేరే చిత్రాల షూటింగ్స్‌కు కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చి ఈ సినిమా ప్రమోషన్స్‌పైనే దృష్టి పెట్టాను. ఎందుకంటే ఇది నాకెంతో స్పెషల్. ఇందులోని లేడీ గెటప్పు కోసం మానసికంగా హార్డ్ వర్క్ చేశాను. ఫిబ్రవరి 14న ఉదయమే లైలా హెచ్‌డీ ప్రింట్ లింక్ పెడతామంటూ సోషల్ మీడియాలో బెదిరిస్తున్నారు. వీడి ఖాతాలో ఇంకొకడు బలిపాపం అంటూ కామెంట్లు పెడుతున్నారు. బాయ్‌కాట్ లైలా అంటూ 25 వేల ట్వీట్లు వేశారు. నేనెందుకు బలి కావాలి సర్? 100 మందిలో ఒకడు తప్పు చేస్తే 99 మందిని మనం ఎలిమినేట్ చేసేద్దామా?సినిమా వాళ్లం కదా ఈజీ టార్గెట్ అయిపోతామా?అని అనిపిస్తోంది. ఆ కామెంట్స్ చేసిన వ్యక్తి అనుభవమంత ఉండదు నా వయసు. ఆ వ్యక్తి మాట్లాడుతున్నప్పుడు నేను, ప్రొడ్యూసర్.. చిరంజీవిని ఆహ్వానించడానికి వెళ్లాం. ఆయన ఏం మాట్లాడాడో ఇంటికి తిరిగి వెళ్లేంత వరకూ మాకు తెలియదు. సినిమాలో మేం అలాంటి సన్నివేశం పెట్టలేదు. ఆయన మాట్లాడిన దానికి మాకు ఎలాంటి సంబంధం లేదు. ఆయన మీద కోపం మా సినిమాపై చూపించడం న్యాయమా? సినిమా కోసం చాలా కష్టపడ్డాం. సినిమా విడుదలకాక ముందే చంపేయకండి. ఈవెంట్‌లో ఎవరు ఏం మాట్లాడతారో మా కంట్రోల్‌లో వుండదు. మా ఎదురుగా ఇది జరిగుంటే అప్పుడే మైక్ తీసుకునేవాళ్ళం. నాకు సినిమా రిలీజ్ ముఖ్యం. నా సినిమా రిలీజ్ అయ్యేవరకు సపోర్ట్ చేయండని కోరుతున్నాను. మా కంట్రోల్‌లో లేకుండా ఒక వ్యక్తి చేసిన తప్పుకి మా సినిమాని బలి చేయకండి. ఇది మా కైండ్ రిక్వెస్ట్. ఇది మా సినిమా ఈవెంట్‌లో జరిగింది. ఆ వ్యక్తికి నాకు ఎలాంటి సంబంధం లేదు. ఆయన కేవలం సినిమాలో నటించాడు. సారీ చెబితేనే కూల్ డౌన్ అవుతారని భావిస్తే నేను క్షమాపణలు కోరుతున్నాను. దయచేసి సినిమాని మాత్రం చంపకండి. ప్లీజ్ సపోర్ట్ 'లైల్లా అని కోరారు. నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ, నిన్న లైలా ఈవెంట్ జరిగింది. ఈవెంట్ తర్వాత రాత్రి సోషల్ మీడియాలో 'బాయ్ కాట్ లైల్లా అనే పోస్ట్ చూసి షాక్ అయ్యాము. నిజానికి ఆ వ్యక్తి మాట్లాడినప్పుడు నేను, హీరో అక్కడ లేము. మేము చిరంజీవి కోసం బయటికి వెళ్ళాము. మా నోటీస్ లేకుండా అది జరిగింది. సినిమా అనేది ఒకరు ఇద్దరిది కాదు. వేలమంది పనిచేస్తారు. ఇది వేరేగా వెళ్లడం వల్ల ప్రతి ఒక్కరికి ఇబ్బంది కలుగుతుంది. సినిమాని సినిమాలాగా చూడాలని మేము కోరుతున్నాము. దీన్ని నెగిటివ్‌గా కాకుండా పాజిటివ్‌గా తీసుకువెళ్లాలని కోరుతున్నాను అన్నారు.



# సమకోణాసనం వేసి గిన్నిస్ రికార్డు



మహిళల సమస్యలైన అధికబరువు, థైరాయిడ్, పీసీఓడీ, పీసీఓఎస్‌కు యోగాతో పరిష్కారాన్ని చూపిస్తున్నారు. మూడున్నర గంటలపాటు సమకోణాసనం వేసి తాజాగా గిన్నిస్ రికార్డు సాధించిన వెంకటగిరికి చెందిన 38 ఏళ్ల సీహెచ్. మాది చేనేత కుటుంబం. ఉన్నత చదువులు చదవాలనేది నా కల. అయితే ఇంటర్ తర్వాత హేమధర్తో వెళ్లింది. బాబు పుట్టాక తిరిగి చదువు కొనసాగించండి. తిరుపతిలో డిగ్రీ హిందీ పండిట్ కోర్సు పూర్తిచేసిన తర్వాత హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగంలో చేరారు. ఇల్లు, ఆఫీసులతో బాధ్యత తీవ్ర ఒత్తిడికి గురయ్యేదాన్ని. దీన్ని అధిగమించేందుకు 2013లో స్వామి వివేకానంద ఇన్‌స్టిట్యూట్‌లో యోగాలో చేరారు. ఇది నా జీవితంలో పెద్ద మలుపైంది. ఇందులో ఎమ్మెస్సీ, సెంట్రల్ గవర్నమెంట్ క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్



ఇండియా(క్యూసీఐ) సర్టిఫికెట్ కోర్సు చేశాను. నిజామాబాద్‌లో గురువు రామచంద్ర వద్ద అడ్వాన్స్‌డ్ యోగాలో ఆరు నెలలు శిక్షణ తీసుకున్నా. ఆపై జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పతకాలను సాధించాను. 'వసంత యోగా అకాడమీ' ప్రారం భించి తరగతులు నిర్వహిస్తారు. అధికబరువు. పీసీఓడీ, పీసీఓఎస్, థైరాయిడ్, వెన్నునొప్పి... వంటి సమస్యలకు సంబంధించి మహిళలకు యోగా ద్వారా పరిష్కార మార్గాలు చూపుతున్నా, అంతేకాదు, రాజకీయ, వ్యాపార ప్రముఖులకూ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు శిక్షణ ఇస్తున్నా, చిత్తూరులోని అరగొండసహా 252 గ్రామాల్లో ఈ శిక్షణతోపాటు అవగాహన కార్యక్రమాలు, 100కిపైగా థెరపీ క్లాస్‌లను నిర్వహిస్తున్నారు. కంప్యూటర్ సమయంలో ఆన్లైన్ తరగతులు నిర్వహించడం మొదలు పెట్టి, ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా యోగాలో శిక్షణ ఇస్తున్నారు. 12 ఏళ్లలో వేలమంది మహిళలకు యోగాపై అవగాహన అందిస్తూ, 'యోగా వసంత' నయ్యా. సీఎం బదులిచ్చారు.... కాళ్లూ, చేతులూ సమానంగా 180 డిగ్రీలో ఉండేలా సమకోణాసనాన్ని 3గంటల 42 నిమిషాలపాటు వేసి గిన్నిస్ రికార్డులో స్థానాన్ని దక్కించుకున్నా ఈ రికార్డును చేతులమీదుగా అందుకోవాలనేది నా అభిలాష, అదే ట్వీట్ చేస్తూ ఆయనకు లేఖ రాస్తే, దానికి సీఎం స్పందించారు. నన్ను ప్రశంసిస్తూ, ఇది చాలా గర్వించదగ్గ విషయం. త్వరలో నిన్ను కలుస్తాను. అంటూ రీట్వీట్ చేయడం సంతోషాన్ని కలిగించింది. ఈ రికార్డుకు సంబంధించిన ధ్రువపత్రాన్ని తెలంగాణా గవర్నరు జిష్ణుదేవ్వర్మ చేతులమీదుగా అందుకున్నా. 28 నిమిషాల్లో 52 ఏళ్లలోపు వయసున్నవాళ్ళు 45 మందితో డిసెంబరులో 108 సూర్య నమస్కారాలు వేయించా. దీనికి 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్' 'నోబెల్ వరల్డ్ రికార్డ్', 'తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్'లు అందుకున్నా. నిరుపేద విద్యార్థులకు ఆర్థికచేయూత ఇవ్వడంతోపాటు మహిళాసాధి కారతకూ కృషి చేస్తున్నా. భవిష్యత్తులో యోగా ఆశ్రమం ప్రారంభించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి చేయాలని ఉంది. ◻

# ఆమె స్వర్ణ పతకాల విజేత



స్వర్ణ పతక విజేత ఎం.ఆర్.భూమిక... అని చెప్పగానే మైసూరు విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవం జరుగుతోన్న క్రాఫర్డ్ హాల్ కరతాళధ్వనులతో మార్మోగిపోయింది. బంగారు పతకం ఆమె లక్ష్యం మాత్రమే కాదు, ఆ కుటుంబ శ్వాస. దాని కోసం ఎనిమిదేళ్లపాటు అహర్నిశలూ కష్టపడిం దామె ఫలితం.. ఆ యూనివర్సిటీ 105వ స్నాతకోత్సవంలో... ఏకంగా 18 స్వర్ణా లను అందుకుంది. ఆ సమయంలో తన కళ్లలో చెమ్మ... కన్నీళ్లు అనాలో, ఆనందభాష్పాలు అనుకోవా లో తనకీ అర్థంకాలేదు.. ఎందుకో ఆమె మాటల్లోనే తెలుసుకుందాం....

మైసూరులోని హెబ్బాళ మాది చిన్నపాటి ఫైనాన్షియర్ అయిన నాన్న రవికుమార్ సంపాదనతో మా కుటుంబం పెద్దగా ఇబ్బందులు పడింది. అమ్మ నేత్రావతి గృహిణి. వాళ్లకు తమ్ముడు, నేను నాన్న ఫ్రెండ్ కొడుకు డిగ్రీపట్టా అందుకుంటుంటే. మైసూరు విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవానికి అమ్మానాన్నల తోపాటు వెళ్లా. మా అమ్మాయి కూడా బాగా చదువు తుంది. ఏదోరోజు ఇక్కడ ఏకంగా బంగారు పతకమే తీసుకుంటుంది అని నాన్న ఆరోజు తన స్నేహితుడితో చెప్పగా విన్న అప్పటికి బంగారు పతకం ఎందుకు ఇస్తారో కూడా తెలియదు. ఆ సంవత్సరమే పదో తరగతి పరీక్షల్లో 10 సీజీపీఏతో పాసయ్యా, ఢిల్లీ నుంచి మెరిట్ సర్టిఫికెట్, రెండు బంగారు పతకాలు అందుకున్నారు. అప్పుడు అనుభవమైంది బంగారు పతకం విలువేంటో:

అదే ఉత్సాహంతో చదువు కొనసాగించాలనుకున్నా. మైసూరులోని శేషాద్రిపురం ఇండిపెండెంట్ పీయూ కళాశాల నుంచి పీసీఎంబీలో ఇంటర్ పూర్తిచేసి, తర్వాత అక్కడే బీఎస్సీ(సీబీజెడ్)లో చేరారు. చదువుల్లో నేను రాణించడం చూసి మురిసిపోయేవారు అమ్మా నాన్న, బంగారు భవిత గురించి కలలుకంటూ డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్షలకు సిద్ధమవు తున్నారు. ఆ సమయంలో ఓ పెద్ద కుదుపు... గుండెపోటుతో నాన్న మరణించారు. అమ్మనీ, తమ్ముడినీ ఓదార్చటం నావల్ల కాలేదు. పరీక్షలు కూడా రాయకూడ దనుకున్నా. బాగా చదువు తున్నావ్ పరీక్షలు అమ్మ నచ్చుజెప్పడంతో కష్టమైనా పరీక్షలకు హాజరయ్యా. 9.5 సీజీపీఏతో కాలేజీ టాపర్‌గా నిలిచా. లైబ్రరీలోనే చదువులు నాన్న చనిపోయాక ఇల్లు గడవడమూ కష్టమైంది. నాన్న కొన్న రెండు ఇళ్లకు వచ్చే అద్దెలే ఆదాయం. మా చదువుల కోసం ఓ ఇల్లు అమ్మేయాలని అమ్మ నిర్ణయించుకుంది. అలా చేస్తే డబ్బుకి మరింత కష్టమైపోతుందేమోనని భయం మొదలైంది. చదువు ఆపేసి ఏదైనా ఉద్యోగం చేస్తానని అమ్మతో చెబితే ఒప్పుకోలేదు. నువ్వు మైసూరు విశ్వవిద్యాలయం నుంచి బంగారు పతకం తీసుకుంటానని నాన్న చెబుతుండే వారు. ఆయన కోరిక నెరవేర్చాలంటే చదువొక్కటే నీ లక్ష్యమవ్వాలి అని చెప్పింది. అదే మా కుటుంబానికి అతి పెద్ద ఉపశమనమని అర్థమైంది. డిగ్రీలో మార్కుల వెయిటేజీకితోడు యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు రావటంతో నేను కోరుకున్న ఎమ్మెస్సీ జనరల్ కెమిస్ట్రీలో సులభంగా సీటు దొరికింది. ఫీజు ఎలాగూ తప్పదు, పుస్తకాల కోసమైనా అమ్మను డబ్బు అడిగి ఇబ్బంది పెట్టకూడద నుకున్నా. క్లాసులు పూర్తయ్యాక లైబ్రరీలో దొరికే పుస్తకాలతోనే ఎక్కువ సమయం చదివేదాన్ని. మొదటి రోజునుంచీ ఒక్కటే లక్ష్యం. మంచి మార్కులు వస్తాయి నాన్న కోరిక నెరవేర్చ గలనన్న విశ్వాసం వచ్చింది. పీజీ పూర్తయ్యేసరికి మొత్తంగా 9సీజీపీఏతో 18 స్వర్ణపతకాలు, మరో నాలుగు నగదు పురస్కారాలు అందుకున్నారు. నాన్న కల నెరవేరిందన్న సంతోషం ఒకవైపు, నన్ను అక్కడ చూసేందుకు ఆయన లేరన్న బాధ మరో వైపు! ఇప్పటికే కెఎస్ఈటీ పూర్తి చేసి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి అర్హత సాధించా. తమ్ముడిని ఉన్నత చదువులు చదవాలను కుంటున్నా. నేను ఐఏఎస్ అవ్వాలంటూ కొత్త లక్ష్యం నిర్దేశించింది అమ్మ. నాన్న కల నెరవేరింది... ఇక నా లక్ష్యం అమ్మ కలని నిజం చేయడమే! తల్లిదండ్రులకు పిల్లలిచ్చే బహుమతి కంటే ఎక్కువ ఉంటుంది! ◻

గర్భందాల్చినప్పుడు

**చర్మంపై పలురకాల మార్పులు కనిపిస్తాయి. హార్మోనుల్లో మార్పులే ఇందుకు కారణం.** కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వీటిని ముందస్తుగా కొంత నివారించొచ్చు. వ్యాధిని ప్రసవనంతరం తగ్గించుకోవచ్చు. అవేంటో చూద్దాం.

# గర్భధారణలో చర్మ సంరక్షణ



**పిగ్మెంటేషన్...** కడుపు పైభాగంలో, జననేంద్రియాలవద్ద, మెడ, నుదురు, ముక్కు, గడ్డం, బాహుమూలల్లో చర్మం నల్ల బడుతుంది. ఈస్ట్రోజన్ స్థాయులు పెరగడమే ఇందుకు కారణం.

**స్ట్రెచ్ మార్క్స్:** బిడ్డ పెరుగుదల నిండి పొట్ట, ఛాతీవ చర్మం సాగి చీలుతుంది. దీనితో చర్మం మధ్యలో ఏర్పడిన చీలికల మధ్య గీతల్లా ఏర్పడతాయి. ఇవే స్ట్రెచ్ మార్క్స్, పొట్ట, ఛాతీ, తొడలవద్ద ముదురు ఊదారంగులో ఉంటే ఈ గీతాలు ప్రసవం తర్వాత లేత రంగులోకి మారతాయి. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే కొందరికి ఇవి శాశ్వత మచ్చలుగానూ ఉంటాయి.

**మొటిమలు..** స్వేద గ్రంథులు మరింత చురుగ్గా మారడంవల్ల చెమట ఎక్కువగా పడుతుంది. మూడోనెల దాటినప్పటి నుంచి తైల గ్రంథుల పనితీరు వేగంగా ఉండి నూనె ఉత్పత్తి అధికంగా ఉంటుంది. దీనివల్ల మొటిమల సమస్య మొదలవుతుంది. అయితే ప్రసవం తర్వాత క్రమేణా ఇది తగ్గుతుంది. అలాగే ప్రసవానికి ముందు ఈస్ట్రోజన్ స్థాయులు పెరగడంతో శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. బిడ్డ పుట్టిన తర్వాత జుట్టు రాలడం మొదలవుతుంది. ఈ సమస్య ప్రసవించిన ఆరునెలల తర్వాత తగ్గుముఖం పడుతుంది.? ముఖచర్మం ఎక్కువ నల్లబడకుండా ఉండటానికి ఎండ ప్రభావం పడకుండా జాగ్రత్తపడాలి. స్నానానికి రసాయనాలున్న సబ్బులు కాకుండా సహజసిద్ధమైన మాయిశ్చరైజింగ్ సబ్బు వాడటం మంచిది. బయటకెళ్లేటప్పుడు ఎస్పీఎఫ్20 మాయిశ్చరైజర్ను ముఖానికి రాయాలి. బిగుతైనవి కాకుండా, చర్మం ఉంటే మెటర్నటీ ప్యాంటీలు ధరిస్తే చీలికలు తక్కువగా ఉంటాయి. దీంతో అధికంగా స్ట్రెచ్‌మార్కులు రాకుండా నిరోధించొచ్చు. అలాగే గర్భిణిగా ఉన్నప్పుడు కొబ్బరి లేదా ఆలివ్‌నూనెతో పొట్టపై మృదువుగా మర్దన చేసుకున్నా కూడా మార్క్స్ తక్కువగా ఏర్పడతాయి. యాంటీబయాటిక్ లోషన్స్ మొటిమలను కూడా తగ్గిం చొచ్చు. ఉదర కండరాలు దృఢంగా ఉండటానికి వైద్యుల సూచనలతో తేలికైన వ్యాయామాలు చేయడం మంచిది. దీనివల్ల సుఖప్రసవం అవుతుంది. ఇలాపాటు శుభ్రత పాటించడం అత్యంత ముఖ్యం. కనీసం ఏడెనిమిది గంటల నిద్ర విశ్రాంతితోపాటు తగినంత నీటిని తీసుకోవడంవల్ల శారీరక, మానసిక ఆరోగ్యాలు మెరుగవుతాయి. ముఖచర్మం ఎక్కువ నల్లబడకుండా ఉండటానికి ఎండ ప్రభావం పడకుండా జాగ్రత్తపడాలి. స్నానానికి రసాయనాలున్న సబ్బులు కాకుండా సహజసిద్ధమైన మాయిశ్చరైజింగ్ సబ్బు వాడటం మంచిది. బయటకెళ్లేటప్పుడు ఎస్పీఎఫ్ 20 మాయిశ్చరైజర్ను ముఖానికి రాయాలి. బిగుతైనవి కాకుండా, చర్మం ఉంటే మెటర్నటీ ప్యాంటీలు ధరిస్తే చీలికలు తక్కువగా ఉంటాయి. దీంతో అధికంగా స్ట్రెచ్‌మార్కులు రాకుండా నిరోధించొచ్చు. అలాగే గర్భిణిగా ఉన్నప్పుడు కొబ్బరి లేదా ఆలివ్‌నూనెతో పొట్టపై మృదువుగా మర్దన చేసుకున్నాకూడా మార్క్స్ తక్కువగా ఏర్పడతాయి. యాంటీ బయాటిక్ లోషన్స్ మొటిమలను కూడా తగ్గించొచ్చు. ఉదరకండరాలు దృఢంగా ఉండటానికి వైద్యుల సూచనలతో తేలికైన వ్యాయామాలు చేయడం మంచిది. దీనివల్ల సుఖప్రసవం అవుతుంది. ఇలాపాటు శుభ్రత పాటించడం అత్యంత ముఖ్యం. కనీసం ఏడెనిమిది గంటల నిద్ర విశ్రాంతితో పాటు తగినంత నీటిని తీసుకోవడంవల్ల శారీరక, మానసిక ఆరోగ్యాలు మెరుగవుతాయి. ◻

# అందాన్ని తగ్గించే ఆందోళన !

ఆరోగ్యకమైన ఆహారం తీసుకుంటే బాలు, అందం మన సొంతం అనుకుంటున్నారేమో. కాచేశారు. దీనికి తోడు ప్రశాంతత కూడా ముఖ్యమంటున్నారు పరిశోధకులు. అలాకాకుండా నిత్యం ఆందోళన, ఒత్తిళ్లతోనే ఉంటున్నాం అంటే మాత్రం. చర్మసంబంధిత సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. పరిశోధన జరిపిన అధ్యయనం ఇంకా. ఏం చెబుతోందంటే... ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ సైన్స్ అండ్ రీసర్స్ లో ప్రచురించిన పరిశోధన నివేదిక ప్రకారం ఆయా వయసులనుబట్టి ఒత్తిడికి సంబంధించిన పలు సమస్యలకు గురి అవుతున్నారు. పంజాబ్, హరియాణ, హిమాచల్ ప్రదేశ్ వంటి ప్రాంతాల్లో వెయ్యి మంది కిపైగా మహిళలను ఈ అధ్యయనానికి ఎంచుకుని నాలుగు విభాగాలుగా విభజించారు. 30 ఏళ్లలోపు, 3050, 5060, 60 ఏళ్ల పైబడిన వారిగా విడదీశారు. వీరి జీవనశైలి, ఒత్తిడి, ఆందోళన స్థాయులను గుర్తించి, దీనివల్ల ప్రభావితమైన విధానాలను పరిశీలించారు. 30 ఏళ్లలోపువారిలో నెలసరి సమస్యలతోపాటు మిగిలిన మూడు విభాగాలవాళ్లతో కలిసి శిరోజులు రాండం, చర్మసంబంధిత సమస్యలు, రక్తపోటు, మధుమేహం వంటివాటితో బాధపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇక మిగిలిన మూడు విభాగాల్లో అచరంగా అర్థరైటీస్ తోనైందట. ఒత్తిడికి గురైనప్పుడు శరీరం నుంచి కార్టిసాల్ విడుదల అవుతుంది. ఇది వద్ము, జుట్టురాలే సమస్యలకు కారణమవుతుంది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి



శరీరానికి కావాల్సినంత నీటిని అందించాలి. విటమిన్లు, ఆక్సిడెంట్లతోకూడిన సమతులహారాన్ని తీసుకోవాలి. దినసరి వ్యాయామాలు, ధ్యానం, నడక ఒత్తిడిని దరికి రాని వ్వవు. రోజువారీ సవాళ్లను దాట డానికి మనసును దృఢంగా ఉం టుంది. అలాగే రోజుకి కనీసం ఏడుగంటల నిద్ర మనసును ప్రశాంతంగా ఉండేలా. చేస్తుంది. మరి వీటిని పాటించి ఒత్తిడిని దూరం చేసుకుంటే ఆరోగ్యంతోపాటు అందం కూడా మీ సొంతమవుతుంది. ◻

# వయసు పెరిగే కొద్దీ ఆరోగ్యంగా..

వయసు పెరిగే కొద్దీ వివిధ రకాల అనారోగ్యాలు చుట్టుముడుతుంటాయి. మధుమేహం, అధిక బరువు, హార్మోన్లలో మార్పులు, యాంగ్జీ, డిప్రెషన్.. వాటిలో కొన్ని. అయితే ఇవి దరిచేరకుండా ఆరోగ్యంగా ఉండాలంటే.. ఈ పదార్థాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు.



!! రక్తహీ
చేపల్లో

ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ కొవ్వులు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. అంతేకాదు మెదడు, గుండె పనితీరు మెరుగుపరుస్తుంది. సాధారణంగా మెనోపాజ్ దశలోకి ప్రవేశించిన మహిళల్లో వేడి ఆవిర్లతో పాటు రాత్రిపూట చెమట పట్టడంతో సాధారణంగా ఫీలవుతుంటారు. ఒమేగా3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే చేపలను ఆహారంలో భాగం చేసుకుంటే ఇలాంటి సమస్యల నుంచి ఉపశమనం పొందచ్చు. అన్ని సీజన్లలో అందుబాటులో ఉండే యాపిల్ను సూపర్ ఫుడ్గా పరిగణిస్తాం.

ఇందులో సి, బి,కె విటమిన్లు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. యాపిల్‌లోని పీచు పదార్థం కారణంగా అజీర్తి సమస్యలు దూరమవుతున్నాయి. జీర్ణక్రియ రేటు వేగవంతమవుతుంది.



**పెరుగు:** పెరుగులో ప్రొబయోటిక్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి శరీరంలోని శక్తిని ప్రోత్సహిస్తాయి. అలాగే ఇందులో అధిక మొత్తంలో లభించే ప్రొటీన్, విటమిన్ 'ఎ', జింక్... వంటి పోషకాలు శరీరానికి అవసరమైన శక్తినిస్తాయి. ◻

# మూఢ భక్తి ముగ్ధ భక్తి

చాలా మంది **వ్యక్తులలో** భక్తి ఉంటుంది కాని అది ఆచరించే పద్ధతి తెలియదు. పదే, పదే భగవంతుని తలచు కోవడం, అదే నోటితో దురుసుగా మాట్లాడటం, పైకి మేమే భక్తి పరులు అని చెప్పుకోవటం. మేమే దానాలు చేస్తున్నాం మాకు పుణ్యం దక్కుతుంది అను కునే వాళ్ళు కోకొల్లలు. నిజానికి అటువంటి వి భగవంతుని దరి చేరవు. మనసు నిర్మలంగా ఉంచుకునే వ్యక్తులు, మనసు లోనే భగవం తుని ద్యానించే వ్యక్తులలో, అమాయకత్వం గోచరించే వ్యక్తులలో ముగ్ధ భక్తి ఉంటుంది. కన్నప్ప ఈ కోవకు చెందిన వ్యక్తే. ముగ్ధ భక్తి అందరికీ అలవడదు. అది కొన్ని చర్యల వలన సిద్దిస్తుంది. కొందరు పదే, పదే భగవంతుని తలుస్తూ ఉంటారు. డబ్బు ఉంటుంది. కాని మనసు ప్రశాంత ఉండదు. ప్రార్ధన ఎప్పుడూ కూడ మన కోసం కాకుండ, ఇతరుల కోసం, తరువాత మన పిల్లల కోసం ప్రార్ధన చేయాలి, భగవంతుని అదే కోరాలి. మూఢ భక్తి ఉన్న వాళ్ళు వాళ్ళ సుఖమే కోరుకుంటారు. ఇతరుల కొరకు ప్రార్ధించరు. వారి ఆనందమే, మేమే బాగుండాలి అనే తత్వం ఉన్న వాళ్ళు. వీరికి కోరికలు ఎక్కువ. కుటుంబ అవస రాలు వీరికి పట్టవు. భగవంతుని పై ఎక్కువ ఆధారపడతారు. వారి సుఖమే కోరుకుంటారు. అయిన వాళ్ళకు ఏమి ఉదారత చూపరు. పైకి సజ్జనుల వలే కనపడినా, భక్తి భావం పొంగుకొచ్చిన అటువంటి వారిపై భగవంతుడు ఎప్పటికి కనికరం చూపడు. వారు చేసే దానాలు, ధర్మాలు అన్నీ నిష్ప్రయోజనమే. లేమిలో కూడ వున్నంత దానం చేస్తే చాలు. బైబిలు లో ఓ పేద రాలు వున్నంతలో దానం చేసిన సంఘటన ఉంది. ఆమెలో ఉన్నది ముగ్ధ భక్తే. దైవం కు కావాల్సింది ముగ్ధ భక్తి కాని, ఆడంబరాలు చేసే మూఢ భక్తి కాదు.

**- కనుమ ఎల్లారెడ్డి,**

# అరటిపువ్వు పచ్చడి



**అరటికాయ వేపుడూ, కూరా, పులుసుల** గురించిఅందరికీ తెలిసిందే. ఇంకా అరటిదదూటను అవపెట్టి కూడా వండుతుంటారు. ఒకసారి అరటిపువ్వుతో పచ్చడి ప్రయత్నించాను. ఇది ఇంటిల్లిపాదికీ ఎప్పుడు అప్పుడప్పుడూ చేస్తున్నాను. ఒకసారి రుచి చూస్తే మీకూ బాగా నచ్చేస్తుంది. **కావలసినవి** :

అరటిపువ్వు ఒకటి ధనియాలు, మినపప్పు, జీలకర్ర, మెంతులు, నువ్వులు టీస్పూన్ చొప్పున, ఎండుమిర్చి పది చింతపండు చిన్న నిమ్మకాయంత, తగి నంత నూనె, ఉప్పు సరి ఇంగువ కొద్దిగా పోపు కోసం ఆవాలు శనగపప్పు, మినప్పప్పు టీస్పూన్ చెప్పున, ఎండుమిర్చి రెండు, వెల్లుల్లి రెబ్బలు నాలుగు, వెల్లుల్లి రెబ్బలు నాలుగు,

**తయారీ** జరదెపువ్వును శుభ్రంగా కడిగి ముక్కలు కోసుకోవాలి. పైన చెప్పిన పదార్థాల నూనె లేదా వేయించి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో కొద్దిగా నూనె పోసి ఎండుమిర్చి.. తర్వాత అరసవప్పుడు వేయించాలి. చల్లారిన తర్వాత మెత్తగా మిచ్చి పట్టాలి. కడాయిలో నూనె పోసి పోపు కోసం సిద్ధు చేసుకున్న దినుసులను వేసి వేయించి పచ్చడిలో కలపాలి. వేడి వేడి అన్నంలో ఈ పచ్చడి. ఆపైన కాస్త నెయ్యి వేసుకుని తింటే అద్భుతం అనకుండా ఉండలేరు. ◻

# పసిపిల్లలతో ప్రయాణం చేస్తున్నారా?



**ఒక్క రోజు ఊరెళ్లన్నా మోయలేనంత లగేజీ తయారవుతుంది. అలాంటిది పసి పిల్లల్ని వెంట పెట్టుకెళ్లాలంటే బ్యాగుల కొద్దీ లగేజీ సర్దుకోవాల్సిందే!** ఈ అవసరం వారికి అవసరం ఉన్నవే కాదు.. అవసరం లేనివీ ముందు జాగ్రత్తగా బ్యాగులో పెట్టుకోవాల్సి వస్తుంది. ఇక పసిపిల్లలతో ప్రయాణించాలంటే చాలామంది తల్లులు ఉండేందుకు ఉంటారు. ఈ అవసరం అత్యవసరం కాకపోతే ప్రయాణాలు మానుకునే వారూ లేకపోలేదు. అయితే కొన్ని సింపుల్ చిట్కాలు పాటించడం వల్ల పసి పిల్లలతో పాటు ప్రయాణాలు చేయవచ్చని నిపుణులు అంటున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి...

✦ పసి పిల్లల్ని వెంట తీసుకెళ్తున్నప్పుడు ఒకటి లేదా రెండు జతల దుస్తులు అదనంగా బ్యాగులో పెట్టుకోవడం మంచిది. అలాగే అన్నీ లగేజీ బ్యాగులో సర్దేయకుండా.. ఒక జత మీకు అందుబాటులో ఉండేలా హ్యాండ్‌బ్యాగ్ ఉంచుకుంటే. వెంటనే మార్చడానికి వీలుగా ఉంటుంది.

✦ దుస్తులతో పాటు డైపర్లు, వైప్స్, చర్మ సంరక్షణ ఉత్పత్తులు.. తీసుకెళ్లడమూ మర్చిపోవద్దు. దూర ప్రయాణాలైతే క్లాత్ డైపర్లు వాడడం ఉత్తమం అంటు న్నారు నిపుణులు. ఇవి ఎక్కువ తేమను పీల్చుకొని అధిక సమయం పాటు పొడితనాన్ని అందిస్తాయి. అలాగే సౌకర్యంగానూ ఉంటాయి.

✦. కొంతమంది అవసరం ఉన్నా, లేకపోయినా.. పిల్లల ఆట వస్తువులన్నీ బ్యాగులో సర్దుతుంటారు. దానివల్ల లగేజీ బరువు తడిసి మోపెడవుతుంది. కాబట్టి ఈ బరువు తగ్గించుకోవాలంటే పిల్లలు ఎక్కువగా ఆడుకునే రెండు మూడు ఆట వస్తువులను తీసుకెళ్లడం మంచిది.

✦ లాంగ్ డ్రైవ్ వెళ్లే వారు.. మధ్యమధ్యలో వాహనాన్ని ఆపి.. బేబీకి ఆహారం తినిపించడం, నిర్ణీత వ్యవధుల్లో డైపర్లు మార్చడం.. ఉంచాలి. అలాగే పచ్చటి ప్రదేశాలున్న చోట కాసేపు సమయం గడిపితే మనసుకు ఆహ్లాదంగానూ ఉంటుంది.

✦ వాతావరణ మార్పులు పిల్లలపై త్వరగా ప్రభావం చూపుతాయి. కొంత మంది చిన్నారులకు నీళ్ల మార్పిడి వల్ల జలుబు, దగ్గు. సమస్యలు తలెత్తవచ్చు. కాబట్టి పిల్లలకు సంబంధించిన మందులు, టానిక్స్. వెంటే ఉంచుకోవాలి. అక్కడ వెళ్లిన చోట ఇబ్బంది పడాల్సిన అవసరం రాదు.

✦ కొంతమంది బేబీ స్ట్రోలర్, బేబీ క్యారియర్.. తీసుకెళ్లడం అనవసరం. కానీ ప్రయాణాల్లో రవాణా కోసం వేచి చూడాల్సి వస్తే.. పాపాయిని ఎత్తుకోవడానికి, స్ట్రోలర్‌లో ఓ పడుకోబెట్టడానికి ఇవి అనుకూలంగా ఉంటాయి. కాబట్టి బరువు తగ్గకుండా వీటిని వెంట పెట్టుకెళ్లడమే మంచిదంటున్నారు నిపుణులు.

✦ చిన్నపిల్లలతో హడావిడి ప్రయాణాలు వద్దు. అది విమానమైనా, రైలైనా, బస్సైనా సరే.. నిర్ణీత సమయానికంటే ముందే ఎయిర్‌పోర్ట్/రైల్వే స్టేషన్, బస్టాండ్‌కు చేరుకోవడం మంచిది. అలాగే దిగేటప్పుడు కూడా అలర్ట్ ఉండాలి.



✦ పిల్లలతో తాగినప్పుడు ముందు సీట్లు, అది కూడా కిటికీ ఉన్న సీట్లను చూసుకోవడం మంచిది. అక్కడ చాలా ఖాళీ ప్రదేశం ఎక్కువగా ఉంటుంది. వెంట తీసుకెళ్లిన బేబీ సీట్స్ /స్ట్రోలర్ని అక్కడ ఫిక్స్.. ఇటు మీకు, అటు వారికి చేస్తే వారికి అనుకూలంగా ఉంటుంది.

✦ పసి పిల్లలతో కలిసి వెకేషన్లకు వెళ్లాలంటే.. చిన్నారులకు ఆహ్లాదకరంగా ఉండే ప్రదేశాలను చూడటం మంచిది. ఈ బాగా వేడిగా లేదా బాగా చల్లగా ఉండే లొకేషన్స్ కాకుండా సాధారణ ఉష్ణోగ్రతలుండే ప్రదేశాలను ఎంచు కోవాలి. అలాగే కొంతమంది పిల్లలకు బీచ్ వాతావరణం కూడా పడదు. అన్ని దృష్టిలో పెట్టుకొని వెకేషన్ ప్లాన్ చేసుకోవడం మంచిది. ◻

# ఛాంపియన్స్ ట్రోఫీలో.. హై వోల్టేజి మ్యాచ్‌లు




**న్యూఢిల్లీ:** హై వోల్టేజ్ మ్యాచ్‌గా భావించే భారత్, పాకిస్తాన్ జట్లు త్వరలో తలపడనున్నాయి. ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. ఈ నెల 19 నుంచి ప్రారంభం కానుంది. మినీ వరల్డ్ కప్‌గా పిలిచే ఈ టోర్నీలో ఈసారి ప్రపంచం నుంచి 8 జట్లు పాల్గొంటున్నాయి. ఆతిథ్యపాకిస్తాన్‌తో పాటు, భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, అఫ్ఘానిస్థాన్ టీమ్‌లు పోటీ పడుతున్నాయి. టీం ఇండియా, పాకిస్తాన్ క్రికెట్ జట్లు ఈ నెల 23న దుబాయ్ స్టేడియంలో తలపడనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీలో ఈ రెండు జట్లు ఢీ కొట్టేందుకు సిద్ధమయ్యాయి. ఇరు జట్ల మధ్య గతంలో జరిగిన హోరాహోరీ పోరు, వాటికి సంబంధించిన రికార్డులను చూస్తే టి20 ప్రపంచ కప్, వన్డే ప్రపంచ కప్‌లలో టీం ఇండియా ఎల్లప్పుడూ పాకిస్తాన్‌పై ఆధిపత్యం చెలాయించింది. కానీ, ఈ ఐసిసి టోర్నమెంట్‌లో పాకిస్తాన్‌దే పైచేయిగా నిలిచింది. గత ఛాంపియన్స్ ట్రోఫీ

## వరల్డ్ కప్, వన్డేల్లో భారత్ పైచేయి

## ఛాంపియన్స్‌లో పాకిస్థాన్ ఆధిక్యం

ఫైనల్లో పాకిస్తాన్ భారత్‌ను ఓడించి గెలిచింది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీలో అన్ని జట్ల కన్నా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన జట్టు భారత్. ఇప్పటి వరకు 29 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 18 గెలిచి, 8 మ్యాచ్‌ల్లో భారత జట్టు ఓడిపోయింది. మరో 3 మ్యాచ్‌లలో ఫలితం తేలలేదు. అంటే, కొన్ని కారణాలవల్ల పాయింట్లను పంచుకోవలసి వచ్చింది. దీంతో మ్యాచ్‌ల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, ఇతర 7 జట్ల కంటే భారత్ విక్టరీ జాబితా ఎక్కువగా కనిపిస్తుంది.

ఛాపింయన్స్ ట్రోఫీలో మొత్తం అన్ని జట్లతో ఆడిన మ్యాచ్‌ల్లో పాక్ గెలిచిన మ్యాచ్‌లకంటే ఓడినవే ఎక్కువ. ఆతిథ్య పాకిస్తాన్ గురించి చెప్పాలంటే, అది ఛాంపియన్స్ ట్రోఫీలో 23 మ్యాచ్‌లు ఆడింది. అందులో 11 గెలిచింది. 12 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఈవిధంగా, ఛాంపియన్స్‌ట్రోఫీ 2025లో ఆడుతున్న 8 జట్లలో గెలిచిన దానికంటే ఎక్కువ మ్యాచ్‌లను కోల్పోయిన ఏకైక జట్టుగా నిలిచింది. ఇక కేవలం పాకిస్తాన్, భారత్ ఇరు జట్ల హెడ్ టు హెడ్ రికార్డులను చూస్తే 1998లో ప్రారంభమైన ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియా, పాకిస్తాన్ జట్లు 5 సార్లు పోటీ పడ్డాయి. అందులో పాకిస్తాన్ మూడు సార్లు, టీం ఇండియా రెండు సార్లు మ్యాచ్‌లు గెలుచుకున్నాయి.

2017 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్తాన్ జట్లు రెండు మ్యాచ్‌లు ఆడాయి. గ్రూప్ దశలో టీం ఇండియా పాకిస్థాన్‌ను ఓడించగా, ఫైనల్‌లో పాకిస్తాన్ గెలిచింది. వన్డేల్లో కూడా పాకిస్తాన్ టీం ఇండియా కంటే ముందంజలో కొనసాగుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే ఫార్మాట్‌లో జరుగుతుంది. ఇందులో కూడా పాకిస్తాన్ జట్టు భారత జట్టు కంటే ముందుంది. ఇప్పటివరకు రెండు జట్ల మధ్య 135 వన్డే మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో టీం ఇండియా 57 మ్యాచ్‌ల్లో మాత్రమే గెలిచింది. పాకిస్తాన్ 73 మ్యాచ్‌ల్లో గెలిచింది. ఐదు మ్యాచ్‌ల్లో ఫలితం తేలలేదు.





## జాతీయ క్రీడల్లో..
# ఎపికి చెందిన జ్యోతికి స్వర్ణం
## అథ్లెటిక్స్‌లో టిజికి 2 కాంస్యాలు

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ ఖాతాలో ఐదోస్వర్ణ పతకం చేరగా, తెలంగాణ జాబితాలో మరో రెండు కాంస్య పతకాలు చేరాయి. దీంతో ప్రస్తు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ 12 పతకాలతో (5 స్వర్ణాలు, 1 రజతం, 6 కాంస్యాలు) 18వ స్థానంలో ఉండగా, తెలంగాణ 9 పతకాలతో (1 స్వర్ణం, 2 రజతాలు, 6 కాంస్యాలు) 29వ స్థానంలో ఉంది. డెహ్రాడూన్ వేదికగా జరిగిన మహిళల అథ్లెటిక్స్100 మీటర్ల హార్డిల్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యర్రాజీ జ్యోతి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. జ్యోతి 100 మీటర్ల హార్డిల్స్ ఫైనల్ రేసును అందరి కంటే వేగంగా 13.10 సెకన్లలో ముగించి జాతీయ క్రీడల్లో కొత్త రికార్డును నెలకొల్పింది. జాతీయ క్రీడల్లో జ్యోతికిది వరుసగా మూడో స్వర్ణ పతకం కావడం విశేషం. ఇటీవల దక్షిణ మధ్య రైల్వేలో జూనియర్ క్లర్క్‌గా చేరిన జ్యోతి 2022 గుజరాత్, 2023 గోవా జాతీయ క్రీడల్లోనూ పసిడి పతకాలు సాధించింది.

మరోవైపు 10 క్రీడాంశాల సమాహారమైన డెకాథ్లాన్ ఈవెంట్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రోహిత్ రోమన్ (6753 పాయింట్లు) కాంస్య పతకాన్ని సాధించాడు. ఇక తెలంగాణ విషయానికి వస్తే ఈ జాతీయ క్రీడల్లో తాజాగా రెండు కాంస్య పతకాలు లభించాయి. అథ్లెటిక్స్ మహిళల 4 -100 మీటర్ల రిలేలో నిత్య, మైథిలి ఆకుమడుపుల, మాలోత్ సింధు, అగసార నందినిలతో కూడిన తెలంగాణ జట్టు (47.58 సెకన్లు) కాంస్య పతకాన్ని సాధించింది. అలాగే మహిళల నెట్‌బాల్‌లో తెలంగాణ జట్టు సెమీఫైనల్లో 43-48 పాయింట్ల తేడాతో హరియాణా చేతిలో ఓడిపోయి కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది.

## యుపి వారియర్స్
# కెప్టెన్‌గా దీప్తి




**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) టి20 క్రికెట్ టోర్నమెంట్‌లో మరో జట్టుకు కొత్త కెప్టెన్ నియామకం జరిగింది. ఈనెల 14 నుంచి జరిగే ఉమెన్ ప్రీమియర్ లీగ్ మూడో సీజన్‌లో యూపీ వారియర్స్ జట్టుకు భారత ఆల్ రౌండర్ దీప్తి శర్మ నాయకత్వం వహించనుంది. గత సీజన్లో ఆస్ట్రేలియా స్టార్ అలీసా హీలీ కెప్టెన్సీలో యూపీ వారియర్స్ జట్టు బరిలోకిదిగింది. అయితే గాయం కారణంగా అలీసా హీలీ మూడో సీజన్ డబ్ల్యూపీఎల్‌నుంచి వైదొలిగింది. దాంతో యూపీ వారియర్‌కు కొత్త కెప్టెన్‌గా దీప్తిని ఆఫ్రాంచైజీ యజమాన్యం నియమించింది. గత సీజన్లో దీప్తి ఎనిమిది ఇన్నింగ్స్ ఆడి 136.57 స్ట్రయిక్ రేట్‌తో 295 పరుగులు సాధించడంతో పాటు, 10 వికెట్లు తీసింది. గత సీజన్లో గుజరాత్ జెయింట్స్ జట్టుకు బెత్ మూనీ కెప్టెన్ వ్యవహరించగా, ఈసారి ఆస్ట్రేలియాకే చెందిన ఆష్లీ గార్డనర్ గుజరాత్ జెయింట్స్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైంది.

# ఐర్లాండ్ సంచలన విజయం




**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో ఐర్లాండ్ జట్టు సంచలన విజయం సాధించింది. బులవాయో వేదికగా సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ ఆతిథ్య జట్టు జింబాబ్వేను 63 పరుగుల తేడాతో మట్టికరిపించింది. ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 260 పరుగులకు ఆలౌటైంది. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు ఆండీ మెక్‌బ్రైన్ (90 నాటౌట్), మార్క్ అడైర్ (78) అర్ధ సెంచరీలు సాధించి ఐర్లాండ్‌కు గౌరవప్రదమైన స్కోరును అందించారు. వీరిద్దరు 7వ వికెట్‌కు 127 పరుగులు జోడించారు. మెక్‌బ్రైన్, అడైర్‌తో పాటు, ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో పాల్ స్టిర్లింగ్ (10), లోర్కాన్ టక్కర్ (33) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబానీ ఏకంగా 7 వికెట్లు పడగొట్టాడు. రిచర్డ్ నగరవ 2, ట్రెవట్రెర్ గ్వాండు ఓ వికెట్ దక్కించుకున్నారు. అనంతరం జింబాబ్వే తొలి ఇన్నింగ్స్‌లో 267 పరుగులు చేసింది. అరంగేట్రం ఆటగాడు నిక్ వెల్చ్ (90) 10 పరుగుల తేడాతో సెంచరీ చేజార్చుకున్నాడు.

## 63 రన్స్ తేడాతో జింబాబ్వే ఓటమి

10వ నంబర్ ఆటగాడిగా బరిలోకి దిగిన ముజరబానీ 47 పరుగులు చేసి జింబాబ్వే తరఫున సెకెండ్ లీడింగ్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. అతనికి 11వ నంబర్ ఆటగాడు ట్రెవర్ గ్వాండు (18 నాటౌట్) సహకరించాడు. వీరిద్దరూ ఆఖరి వికెట్‌కు 67 పరుగులు జోడించారు. వీరిద్దరి భాగస్వామ్యం మూలానా జింబాబ్వేకు 7 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. ఐర్లాండ్ బౌలర్లలో బ్యారీ మెక్‌కార్తీ 4, ఆండీ మెక్‌బ్రైన్ 3, మార్క్ అడైర్ 2, మాథ్యూ హంఫ్రేస్ ఓ వికెట్ పడగొట్టారు. అనంతరం బరిలోకి దిగిన ఐర్లాండ్ ఆండీ బల్బిర్నీ (66), లోర్కాన్ టక్కర్ (58) అర్ధసెంచరీలతో రాణించడంతో రెండో ఇన్నింగ్స్‌లో 298 పరుగులు చేసింది. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో కర్టిస్ క్యాంఫర్ (39), మూర్ (30) ఓ మోస్తరు స్కోర్లుచేశారు. జింబాబ్వే బౌలర్లలో నగరవ 4, ట్రెవర్ గ్వాండు, మధెవెరె తలో 2, ముజరబానీ, జోనాథన్ క్యాంప్‌బెల్ చెరో వికెట్ పడగొట్టారు. 292 పరుగులలక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకిదిగిన జింబాబ్వే రెండో ఇన్నింగ్స్‌లో అనూహ్యంగా కుప్పకూలింది. మాథ్యూ హంఫ్రేస్ 6 వికెట్లు తీసి జింబాబ్వే పతనాన్ని శాశించాడు. హంఫ్రేస్ 6, మెక్‌కార్తీ 2, మార్క్ అడైర్, ఆండీ మెక్‌బ్రెన్ తలో వికెట్ పడగొట్టడంతో జింబాబ్వే రెండో ఇన్నింగల్స్‌లో 228 పరుగులకు చాప చుట్టేసింది. వెస్లీ మెదెవెరె (84) జింబాబ్వేను ఓటమి బారి నుంచి గట్టెక్కించేందుకు విఫలయత్నం చేశాడు. మెదెవెరె, జోనాథన్ క్యాంప్బెల్ (33) జింబాబ్వే ఓటమిని కాసేపు అడ్డుకున్నారు. జింబాబ్వే ఇన్నింగ్స్‌లో మెదెవెరె, జోనాథన్ క్యాంప్‌బెల్‌తో పాటు, బ్రియాన్ బెన్నెట్ (45) రాణించాడు.

## తొలి టెస్టు సిరీస్‌లో.. శ్రీలంకపై
# ఆస్ట్రేలియా ఘన విజయం

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో రెండో టెస్టులో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. తద్వారా పద్నాలుగేళ్ల తర్వాత లంక గడ్డపై తొలి టెస్టు సిరీస్ గెలుపును నమోదు చేసింది. గాలె వేదికగా జరిగిన ఈ సిరీస్‌కు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ దూరం కాగా, స్టీవ్ స్మిత్ తాత్కాలికంగా సారథ్య బాధ్యతలు నిర్వర్తించాడు. స్మిత్ కెప్టెన్సీలో తొలి టెస్టులో ఇన్నింగ్స్ 242 పరుగుల తేడాతో గెలుపొందిన ఆస్ట్రేలియా, రెండో టెస్టులోనూ శ్రీలంకను చిత్తు చేసింది. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన ఆసీస్ లంకను 257 పరుగులకు ఆలౌట్ చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కంగారూ జట్టుకు 157 పరుగుల ఆధిక్యం లభించింది. కెప్టెన్ స్మిత్ (131)తో పాటు, వికెట్ కీపర్ బ్యాటర్ అలెక్స్ క్యారీ (156) శతకాలతో చెలరేగడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఏకంగా 414 పరుగులు చేసింది. ఆ తర్వాత శ్రీలంక తమ రెండో ఇన్నింగ్స్‌లో 231 పరుగులకు ఆలౌట్ కావడంతో 75 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన స్మిత్ బృందం కేవలం ఒక వికెట్ కోల్పోయి కథ ముగించింది. కాగా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూ టీసీ)లో ఆస్ట్రేలియాకు ఇది 33వ విజయం. తద్వారా డబ్ల్యూటీసీ చరిత్రలో అత్యధిక విజయాలు సాధించిన జట్టుగా ఆస్ట్రేలియా సరికొత్త చరిత్ర సృష్టించింది. 2019లో డబ్ల్యూటీసీ మొదలు కాగా, ఇప్పటి వరకు 53 మ్యాచ్‌లు ఆడిన ఆస్ట్రేలియా 33 విజయాలు సాధించి.. పదకొండు మ్యాచ్‌లలో ఓడిపోయింది. 9 మ్యాచ్‌లు డ్రా చేసుకుంది. దీంతో డబ్ల్యూటీసీ 2023-25 పట్టికలో ఆస్ట్రేలియా రెండో స్థానంలో నిలిచింది. లంకతో సిరీస్‌కు ముందే డబ్ల్యూటీసీ ఫైనల్‌కు అర్హత సాధించిన ఆసీస్ జట్టు చివరకు 67.54 విజయాల శాతంతో రెండో స్థానం దక్కించుకుంది. రెండేళ్ల వ్యవధిలో 19 టెస్టు మ్యాచ్‌లు ఆడిన ఆసీస్ 13 విజయాలు, 4 పరాజయాలు, 2 డ్రాలు నమోదు చేసుకుంది.


# పర్సనల్ లోన్‌లో రకాలెన్నో..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** వ్యక్తిగత రుణాలు ప్రధానంగా రెండు రకాలు. మొదటి రకం సెక్యూర్డ్ రుణాలు. రెండోరకం అన్ సెక్యూర్డ్ రుణాలు. వీటిలో ఏరకం రుణానికి దరఖాస్తు చేయాలో అర్థం కాక, గందరగోళానికి గురవుతున్నారా? అయితే మీరు తప్పకుండా సెక్యూర్డ్, అన్‌సెక్యూర్డ్ రుణాల మధ్యనున్న తేడాల గురించి తెలుసుకోవాలి. కొన్ని బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు పూచీకత్తు లేకుండానే వ్యక్తిగత రుణాలను మంజూరు చేస్తుంటాయి. ఇంకొన్ని మాత్రం పూచీకత్తు లేనిదే రుణం ఇవ్వడం కుదరదని తేల్చి చెబుతుంటాయి. వీటిలోదేన్ని ఎంపిక చేసుకోవాలి? అనేది మీ నిర్ణయమే.అన్‌సెక్యూర్డ్ రుణాలు అంటే?అన్ సెక్యూర్డ్ వ్యక్తిగత రుణాలను మనం పూచీకత్తు లేకుండానే పొందొచ్చు. సిబిల్ స్కోర్, ఇతరత్రా అర్హతలు, ఆర్థిక సామర్థ్యం, ఉద్యోగ స్థాయి, వయసు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ రకం రుణాన్ని మంజూరు చేస్తుంటారు. ఆస్తులను తాకట్టు పెట్టాల్సిన అవసరం లేకుండానే




ఈ రుణాన్ని పొందొచ్చు. పూచీకత్తు ఇచ్చేవారి కోసం వెతుక్కుంటూ తిరగాల్సిన పని ఉండదు. ఎలాంటి సెక్యూరిటీ లేకుండా ఇస్తున్నారు కాబట్టే దీన్ని 'అన్ సెక్యూర్డ్ లోన్' అంటారు. ఈ రకం రుణాన్ని మంజూరు చేయడం వల్ల బ్యాంకు, ఎన్‌బీఎఫ్‌సీకి రిస్క్ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఈ రుణంపై ఎక్కువ వడ్డీరేటును వసూలు చేస్తారు. దరఖాస్తుదారుడి క్రెడిట్‌స్కోరుతో పాటు అతడి బ్యాంకుఖాతాలోకి వేతనం స్థిరంగా ప్రతి నెలా అందుతుందా? లేదా? అనేది తప్పకుండా పరిశీలిస్తారు. వెరిఫికేషన్‌కోసం గత ఆరునెలల బ్యాంకు స్టేట్‌మెంట్లను సమర్పించమని బ్యాంకు అధికారులు అడుగుతారు. స్థిరాస్తులులేని వారు అత్యవసరాల్లో అన్‌సెక్యూర్డ్ లోన్ తీసుకోవచ్చు. సెక్యూర్డ్ రుణాలు కేవలం పూచీకత్తుతో లభిస్తాయి. ఆస్తులు తాకట్టుపెట్టి కూడా ఈ రకం లోన్స్ తీసుకోవచ్చు. ఇల్లు, కారు, భూమి వంటివాటిని తాకట్టుపెట్టొచ్చు. లోన్ అమోంట్ సాధ్యమైనంత ఎక్కువగా ఉండాలంటే సెక్యూర్డ్ రుణాలే ఉత్తమం. వీటిలో రుణాన్ని తిరిగి చెల్లించే వ్యవధి కూడా ఎక్కువగా లభిస్తుంది. ఇక ఇదేసమయంలో దరఖాస్తుదారుడి నెలవారీ ఆదాయాలు, క్రెడిట్ స్కోరును సైతం బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు పరిశీలిస్తాయి. సెక్యూర్డ్ రుణాలపై వడ్డీరేటు తక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఈ రకం లోన్‌లతో బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలకు రిస్క్ తక్కువ. పూచీకత్తు ఇవ్వగలిగే సామర్థ్యమున్నా, ఆస్తులున్నా సెక్యూర్డ్ లోన్ తీసుకోవడం బెస్ట్.

# హెక్సావేర్ టెక్నాలజీస్ ఐపిఒ షురూ





**ముంబై, ఫిబ్రవరి 10:** హెక్సావేర్ టెక్నాలజీస్ ఐపిఒ ప్రారంభానికి ప్రారంభమైంది. ఫిబ్రవరి 11న యాంకర్ ఇన్వెస్టర్లకు ప్రారంభమైన తర్వాత, సాధారణ పెట్టుబడిదారులు ఫిబ్రవరి 12న బిడ్ చేయవచ్చు. ఐటీ సేవలను అందించే కంపెనీ ఇష్యూలో ఫిబ్రవరి 14 వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఐపిఒ ప్రైస్ బ్యాండ్ కూడా కంపెనీ నిర్ణయించింది, ఒక్కో షేరుకు రూ. 675708. హెక్సావేర్ టెక్ ఐపిఒ ద్వారా మార్కెట్ నుండి రూ.8750 కోట్లు సేకరించాలని యోచిస్తోంది. హెక్సావేర్ ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ఇష్యూ ద్వారా షేర్లు అమ్మకానికి వస్తాయి. దీని ద్వారా రూ.1 ఫెస్ వాల్యూ కలిగిన 12,35,87,570 షేర్లను అమ్మకానికి ఉంచుతారు. పెట్టుబడిదారుల డీమ్యాట్ అకౌంట్లో షేర్ క్రెడిట్ ప్రక్రియ ఫిబ్రవరి 18న ప్రారంభమవు తుంది. దీని తరువాత, కంపెనీ షేర్లు ఫిబ్రవరి 19న బిఎస్ఇ-ఎన్ఎస్ఇలో లిస్ట్ చేయబడతాయి. రూ.14,868 పెట్టుబడి పెట్టడం ద్వారా లాభంలో భాగస్వామి అవొచ్చు. ఇప్పుడు ఈ ఐపిఒ లాట్ సైజు గురించి మాట్లాడుకుందాం.. హెక్సావేర్ టెక్ ఐపిఒ కోసం కంపెనీ 21 షేర్ల లాట్ సైజును నిర్ణయించింది. దీని ప్రకారం, ఏ పెట్టుబడిదారుడైనా కనీసం రూ.14,868 పెట్టుబడి పెట్టాలి. ఒక పెట్టుబడిదారుడు గరిష్టంగా 13 లాట్లు లేదా 273 షేర్లకు బిడ్ చేయవచ్చు. దీనికి అవసరమైన గరిష్ట పెట్టుబడి రూ.1,93,284. ప్రారంభం కాకముందే, ఈ ఐపిఒ గ్రే మార్కెట్లో రూ.46 ప్రీమియంతో ట్రేడవుతోంది. ఉద్యోగులకు రూ.67తగ్గింపు ఐటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ హెక్సావేర్ టెక్ 1992లో స్థాపించబడింది. దీని ప్రధాన కార్యాలయం నవీ ముంబైలో ఉంది. హెక్సావేర్ టెక్నాలజీస్ భారతదేశంలో (చెన్నై, పుణె, బెంగళూరు, నోయిడా, మొదలైనవి) అలాగే శ్రీలంకలో ఆఫ్‌షోర్ డెలివరీ కేంద్రాలు ఉన్నాయి. ఈ ఐపిఒ కింద, హెక్సావేర్ టెక్నాలజీస్ కంపెనీ ఉద్యోగుల కోసం రూ.90 కోట్ల విలువైన షేర్లను రిజర్వ్ చేసింది.

# స్మార్ట్ ఫోన్‌లో డేటా చోరీ చేసే కొత్త వైరస్..


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** ప్రస్తుతం స్పార్క్ క్యాట్ అనే ప్రమాదకర వైరస్ స్మార్ట్ ఫోన్లలో చేరింది. దాదాపు 28 అప్లికేషన్లలో దీన్ని కనుగొన్నారు. స్టార్ ఫోన్ యూజర్లు ఇటీవల ఏవైనా అనుమానాస్పద యాప్‌లను డౌన్ లోడ్ చేసుకుంటే వెంటనే తొలగించుకోవాలని నిపుణులు చెబుతున్నారు. స్పార్క్ క్యాట్ వైరస్ వల్ల మన వ్యక్తిగత, ఆర్థక పరమైన డేటాకు తీవ్ర ప్రమాదం కలుగుతుంది. ఈ ప్రమాదకర మాల్వేర్ వేగంగా వ్యాప్తి చెందుతూ ప్రపంచ వ్యాప్తంగా వేలాది పరికరాలకు వ్యాపిస్తోంది. సాధారణ వైరస్‌ల మాదిరిగా కాకుండా క్రిప్టో కరెన్సీ వాలెట్ రికవరీ పద బంధాలతో మన విలువైన డేటాను చోరీ చేస్తోంది. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ యాప్ స్టోర్‌లోని బహుళ యాప్‌లలో కనిపించే ఒక హానికరమైన సాఫ్ట్ వేర్ డెవలప్మెంట్ కిట్ (ఎస్డీకే)నే స్పార్క్ క్యాట్ అనవచ్చు. వినియోగదారుల పరికరాల్లో నిల్వ చేసిన చిత్రాలను స్కాన్ చేయడం ద్వారా వ్యక్తిగత డేటాను దొంగిలిస్తుంది. ఈ మాల్వేర్ ఇన్ ఫెక్ట్ చేసిన యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుంటే మీ ఆర్థిక, వ్యక్తిగత సమాచారం ప్రమాదంలో పడుతుంది.

ఇప్పటి వరకూ అనేక యాప్‌లు ఈ మాల్వేర్ బారిన పడినట్లు గుర్తించారు. వాటిలో 18 ఆండ్రాయిడ్ యాప్‌లు, 10 ఐవోఎస్ యాప్‌లు ఉన్నాయని నిర్ధారించారు. ఇటువంటి యాప్‌లలో చాట్ ఏఐ ఒకటి. దీనితో పాటు మరే ఇతర అనుమానాస్పద యాప్‌లను డౌన్ లోడ్ చేసుకుని ఉంటే, మీ డేటాను రక్షించుకోవడానికి వెంటనే అన్ ఇన్ స్టాల్ చేసి తొలగించండి. స్పార్క్ క్యాట్ వైరస్ మీ ఫోన్‌లోని డేటాను దొంగిలిస్తుంది. ముందుగా ఫోన్‌లోని ఫొటోలను స్కాన్ చేస్తుంది. క్రిప్టో కరెన్సీ వాలెట్ రికవరీ పద బంధాల కోసం వెతుకుతుంది. ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్ (ఓసీఆర్) ఉపయోగించి గూగుల్ ఎమ్ఎల్ కిట్ ద్వారా చిత్రాల నుంచి వచనాన్ని చదువుతుంది. దీని ద్వారా సున్నితమైన సమాచారాన్ని దొంగిలించడం సాధ్యమవుతుంది. ఈ మాల్వేర్ చాలా ప్రమాదమైంది. ప్రపంచంలో అనేక భాషలను సులభంగా చదువుతుంది. ఇంగ్లీష్, హిందీ, చైనీస్, జపనీస్, ఫ్రెంచ్, ఇటాలియన్ భాషల్లో కీలక పదాలను గుర్తిస్తుంది. తెలియని యాప్‌లను డౌన్ లోడ్ చేసుకోకూడదు. మంచి సమీక్షలు ఉన్న విశ్వసనీయ యాప్‌లనే ఇన్ స్టాల్ చేసుకోవాలి. ఏదైనా యాప్ మీ స్టోరేజ్ లేదా కెమెరాకు అవసరమైన యాక్సెస్ అడిగితే, వెంటనే నిరాకరించాలి. యాప్ అనుమతులను ఎప్పుడూ తనిఖీ చేసుకోవాలి. మీ సాఫ్ట్ వేర్ ను తాజాగా ఉంచుకోవాలి. రెగ్యులర్ అప్ డేట్‌లు, భద్రతా లోపాలను పరిష్కరించుకోవాలని ఎంతో సహాయ పడుతుంది. నమ్మకమైన యాంటీ వైరస్‌ను వినియోగించాలి. మాల్వేర్ బెదిరింపులను గుర్తించి నిరోధించడానికి ఈ భద్రతా యాప్‌లు ఉపయోగపడతాయి. క్రిప్టో వాలెట్ పద బంధాలను స్క్రీన్ షాట్‌లుగా ఎప్పుడు స్టోర్ చేసుకోవద్దు. వాటిని



# రెండొంతుల డిజిటల్ స్టార్లు ఉల్లంఘనే!

**ముంబై, ఫిబ్రవరి 10:** డిజిటల్ స్టార్లుగా వెలుగొందుతున్న చాలా మంది ఇన్ఫ్లుయెన్సర్లు వాస్తవానికి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అడ్వర్టైజింగ్ ప్రమాణాల మండలి ఏఎస్‌సీఐ ఆందోళన వ్యక్తం చేసింది. మూడింట రెండొంతుల మంది (69 శాతం) యథేచ్ఛగా నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని వ్యాఖ్యానించింది. ఫోర్బ్స్ ఇండియా టాప్ 100 డిజిటల్ స్టార్స్ 2024 జాబితాలో పేర్కొన్న ఇన్ఫ్లుయెన్సర్ల తీరుతెన్నులను పరిశీలించి రూపొందించిన నివేదికలో ఏఎస్సీఐ ఈ విషయాలు వెల్లడించింది. ఇందుకోసం 2024 సెప్టెంబర్-నవంబర్ మధ్యకాలంలో వారు ఇన్స్టాగ్రాం, యూట్యూబ్లో ప్రమోట్ చేసిన పోస్టులను విశ్లేషించింది. దీని ప్రకారం సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లకు నిర్దేశించిన డిస్ క్లోజర్ (కీలక వివరాలను ఫాలోయర్లకు వెల్లడించడం) మార్గదర్శకాలను పాటించడంలో 69 శాతం మంది విఫలమైనట్లు ఏఎస్‌సీఐ పేర్కొంది. పరిశీలించిన 100 పోస్టుల్లో 29 పోస్టుల్లో మాత్రమే తగినన్ని డిస్క్లోజర్స్ ఉన్నాయని, 69 కేసుల్లో ఉల్లంఘనలు రుజువయ్యాయని వివరించింది. ఫ్యాషన్ లైఫ్ స్టయిల్, టెలికం ఉత్పత్తులు, పర్సనల్ కేర్ విభాగాల్లో ఈ ధోరణి అత్యధికంగా కనిపించింది. నిర్దిష్ట మార్గదర్శకాల ప్రకారం ఇన్ఫ్లుయెన్సర్లు తాము ప్రమోట్ చేసే కంపెనీలు, ఉత్పత్తులతో తమకున్న సంబంధాన్ని స్పష్టంగా తెలియజేయాల్సి ఉంటుంది. దీనితో వారి ఫాలోయర్లు పూర్తి సమాచారం ఆధారంగా సముచిత నిర్ణయం తీసుకునే వీలుంటుంది.



ఇన్ఫ్లుయెన్సర్లతో ప్రకటనల్లో పారదర్శకత లోపించడం, నిబంధనలను యదేచ్ఛగా ఉల్లంఘిస్తుండటం ఆందోళనకరమైన విషయమని నివేదిక పేర్కొంది. నియంత్రణ సంస్థ పరమైన చర్యలకు గురికాకుండా ప్రకటనకర్తలు, ఏజెన్సీలు, ఇన్ఫ్లుయెన్సర్లు సమష్టిగా నిబంధనలకు అనుగుణంగా పని చేయడంపై దృష్టి పెట్టాలని సూచించింది.

# వాణిజ్యం

## ఈ రెండు 'ఇవి' స్కూటర్ల మధ్యే ప్రధాన పోటీ..

**ముంబై, ఫిబ్రవరి 10:** ఓలా ఎలక్ట్రిక్‌కు సంబంధించిన మూడోతరం ఎలక్ట్రిక్ స్కూటర్లను ఇటీవల లాంచ్ చేశారు. వీటిలో నాలుగు మోడళ్లు ఉన్నాయి. ఎస్1 ఎక్స్, ఎస్1 ఎక్స్ ప్లస్, ఎస్ 1 ప్రో, ఎస్ 1 ప్రోప్లస్. అయితే ఈ స్కూటర్లు టీవీఎస్ ఐక్యూబ్ ఎస్‌టీకు గట్టి పోటినిస్తాయి. టాప్ టైర్ ఎస్1 ప్రోప్లస్ 4680 భారత్ సెల్స్‌తో 5.3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ 320 కి.మీ పరిధిని క్లెయిమ్ వాస్తవ ప్రపంచ పరిధి మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ స్కూటర్ 17.4 బీహెచ్‌పీతో మంచి శక్తిని అందిస్తుంది. ఈ



స్కూటర్ 2.1 సెకన్లలో 0 నుండి 40 కిలో మీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ స్కూటర్ 141 కిలోమీటర్ల గరిష్ట వేగంతో దూసుకుపోతుంది. ఐక్యూబ్ ఎస్‌టీకు సంబంధించిన టాప్‌మోడల్ 5.1కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ 5.9 బీహెచ్‌పీ, 33 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ స్కూటర్ 4.2 సెకన్లలో 0నుంచి 40 కిలో మీటర్ల వేగాన్ని చేరుకుంటుంది. అలాగే ఈ స్కూటర్ గరిష్టంగా 82 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. టీవీఎస్ ఐక్యూబ్ ఎస్‌టీ వాస్తవ ప్రపంచ శ్రేణి 110 కిలో మీటర్లను పేర్కొంటున్నారు. అలాగే ఈ స్కూటర్ 0నుంచి 80 శాతం వరకు ఛార్జింగ్ చేయడానికి దాదాపు 4 గంటల 18 నిమిషాలు పడుతుంది. ఓలా ఎస్1 ప్రో ప్లస్‌లో డ్యూయల్ ఏబీఎస్,ముందు, వెనుక టైర్స్‌పై ట్విన్ డిస్క్ బ్రేక్‌లు, మెరుగైన స్టాపింగ్ పవర్ కోసం బ్రేక్‌బైవైర్ టెక్నాలజీ వంటీ సెగ్మెంట్ ఫస్ట్ ఫీచర్లు ఉన్నాయి. రైడర్లు హైపర్, స్పోర్ట్స్, నార్మల్,ఎకో నాలుగు రైడింగ్ మోడ్‌ల నుంచి ఎంచుకోవచ్చు. ఓలా ఎలక్ట్రిక్ ఇంకా అన్ని వివరాలను వెల్లడించనప్పటికీ, ఈ అద్భుతమైన లక్షణాలు ఎస్1 ప్రో పల్స్‌ను పని తీరు ఆధారితఎంపికగా ఉంచుతాయి. టీవీఎస్ ఐక్యూబ్‌ఎస్‌టీ కనెక్టెడ్ సౌకర్యవంతమైన రైడింగ్ అనుభవంపై దృష్టి పెడుతుంది. ఇది టర్న్‌బై టర్న్ నావిగేషన్, వాయిస్ అసిస్టెన్స్‌తో కూడిన 7అంగుళాల టీఎఫ్‌టీ టచ్‌స్క్రీన్‌ను కలిగి ఉంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.